RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
నిజం మా విజన్
18వ వసంతంలోకి

EDITOR :BOORLA VENKATESHAM KARIMNAGAR VOLUME:18 ISSUE:82 TUESDAY ,SEPTEMBER 01,2026 PAGES:12 COST: 2 /-

ఎడిటర్ : బూర్ల వెంకటేశం కరీంనగర్ సంపుటి :18 సంచిక :82 మంగళవారం, సెప్టెంబర్ 01, 2026, పేజీలు -12 వెల :2/-

CIRCULATED BY : ADILABAD, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULAMBA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOOBNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRCILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI



## ఇరాన్ అధ్యక్షుడితో మోదీ భేటీ

### యుద్ధం తర్వాత తొలిసారి ముఖాముఖి చర్చలు

- ఇరాన్ అధ్యక్షుడు పెజెష్కియాన్‌తో మోదీ భేటీ
- యుద్ధం తర్వాత తొలిసారి ముఖాముఖి సమావేశం
- హర్మూజ్ జలసంధిపై చర్చ జరిగి ఉండొచ్చని అంచనా
- ఇరాన్ యుద్ధం కోరుకోవడం లేదన్న పెజెష్కియాన్
- అర్మేనియా ప్రధాని పషిన్యాన్‌తోనూ మోదీ భేటీ

తెలంగాణ పత్రిక : కిర్గిజిస్థాన్ రాజధాని బిష్కెక్‌లో ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్‌తో ప్రధాని నరేంద్ర మోదీ భేటీ అయ్యారు. షాంఘై సహకార సంస్థ (ఎస్సీవో) సదస్సు సందర్భంగా ఇరువురు నేతలు ద్వైపాక్షిక చర్చలు జరిపారు. ఫిబ్రవరిలో ఇరాన్ యుద్ధం ప్రారంభమైన తర్వాత మోదీ, పెజెష్కియాన్ ముఖాముఖిగా సమావేశం కావడం ఇదే తొలిసారి. ఇరువురు నేతలు మిగతా2లో

## ప్రపంచ ఇంధన రవాణాకు అత్యంత కీలకం హర్మూజ్ జలసంధి సంక్షోభం...



ట్యాంకర్లపై తీవ్ర ప్రభావం పడింది

అస్థవ్యస్తంగా మారుతున్న అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థ

2

## పెట్రోల్‌లో ఇథనాల్ శాతం వెల్లడించాలని పిటిషన్.. సుప్రీంకోర్టు కీలక నిర్ణయం..




పెట్రోల్ బంకుల్లో విక్రయించే ఇంధనంలో ఎంత శాతం ఇథనాల్ ఉందో తప్పనిసరిగా వెల్లడించాలని కోరుతూ దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని సుప్రీంకోర్టు స్వీకరించలేదు.

# 6వ తేదీలోపు రాజీనామా చేయాలి

## KCRకు రేవంత్ డెడ్‌లైన్..







## కేసీఆర్‌పై రేవంత్ రెడ్డి ఫైర్

- మూసారాంబాగ్ వద్ద కొత్త బ్రిడ్జిని ప్రారంభించిన ముఖ్యమంత్రి
- కేసీఆర్ ఒక్కరే రూ.8 లక్షల కోట్ల అప్పు చేశారని తీవ్ర ఆరోపణ
- ప్రతి నెలా 1వ తేదీనే ఉద్యోగులకు జీతాలు ఇస్తున్నామని వెల్లడి

తెలంగాణ పత్రిక : గత బీఆర్ఎస్ ప్రభుత్వం, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తీరుపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. హైదరాబాద్‌లోని అంబర్‌పేట – మూసారాంబాగ్ వద్ద మూసీ నదిపై నూతనంగా నిర్మించిన వంతెనను సోమవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత పదేళ్ల పాలనలో సాధ్యం కాని పనులను తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన స్వల్ప కాలంలోనే పూర్తి చేసి చూపిందని పేర్కొన్నారు.వర్షం వస్తే మునిగిపోయే పాత వంతెన స్థానంలో నూతన వంతెనను నిర్మించాలని పదేళ్లపాటు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ఎందుకు ఆలోచించలేదని రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. అంబర్‌పేట నియోజకవర్గంలో మిగతా2లో

## పింఛన్ల కోసం దరఖాస్తు చేసుకునేవారికి గడువు మరింత పొడిగింపు



తెలంగాణ పత్రిక హైదరాబాద్: చేయూత పింఛన్లపై తెలంగాణ ప్రభుత్వం మరో అప్డేట్ ఇచ్చింది. కొత్త పింఛన్ల దరఖాస్తు గడువు ఆగస్ట్ 31వ తేదీతో ముగిసింది. దీంతో దరఖాస్తు గడువు పొడిగించాలని అర్హుల నుంచి డిమాండ్లు వచ్చాయి. దీంతో ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. దరఖాస్తు గడువును మరింత పొడిగిస్తూ నిర్ణయించింది.తెలంగాణ ప్రభుత్వం చేయూత పథకం కింద పింఛన్ల కోసం దరఖాస్తు చేసుకునేవారికి ఊరట కలిగించింది. ఈ నెల 9వ తేదీ నుంచి కొత్తగా పింఛన్లను మంజూరు చేసేందుకు దరఖాస్తులను స్వీకరిస్తుండగా.. ఆగస్ట్ 31వ తేదీతో దరఖాస్తు గడువు ముగిసింది. మిగతా2లో

## రాజన్న సిరిసిల్ల జిల్లాలో మూఢనమ్మకాలను నమ్మిస్తూ అమాయకుల ప్రాణాలతో చెలగాటమాడుతున్న నకిలీ మంత్రగాళ్ల బండారం బయటపడింది



తెలంగాణ పత్రిక సిరిసిల్ల: అనారోగ్యాన్ని నయం చేస్తామంటూ నమ్మించి కోట్లకు పడగలెత్తాలని చూసిన ఇద్దరు నిందితులను సిరిసిల్ల పోలీసులు కటకటాల వెనక్కి నెట్టారు. ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలను రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి.గీతే మీడియా సమావేశంలో వెల్లడించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... తురుపాటి శ్యాం కుమార్ (57), పత్తెం లక్ష్మీరాజం (60) అనే ఇద్దరు వ్యక్తులు కొంతకాలంగా చేతబడులు, క్షుద్ర పూజల పేరుతో ప్రజలను మోసం చేస్తున్నారు. జిల్లాలోని ఓ మహిళకు తీవ్రమైన అనారోగ్య సమస్యలు ఉండటాన్ని మిగతా2లో

## ‘పుట్టింటి నుంచే బయటకు పంపారు’

- బీఆర్ఎస్ సస్పెన్షన్‌పై భావోద్వేగానికి గురైన కవిత
- సభలో కన్నీటి పర్యంతమైన కవిత
- “కవిత సీఎం” అంటూ కార్యకర్తల నినాదాలు
- కొత్త పార్టీ పెట్టడానికి కారణాలు వివరించిన కవిత
- తీహార్ జైలుకు పంపిన వారికి ఎన్నికల్లో సమాధానమిస్తామని ప్రతిన



తెలంగాణ పత్రిక : బీఆర్ఎస్ నుంచి తనను సస్పెండ్ చేయడంపై తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కవిత భావోద్వేగానికి గురయ్యారు. పార్టీ కోసం తనను జైలుకు పంపారని పెద్ద నాయకులే చెప్పారని గుర్తు చేశారు. ఆ మిగతా2లో



2

## తెలంగాణలో చురుగ్గా రుతుపవనాలు..

- తెలంగాణలో పలు జిల్లాలకు యెల్లో అలర్ట్ జారీ
- బంగాళాఖాతం ప్రభావంతో చురుగ్గా రుతుపవనాలు
- ఉత్తర, తూర్పు జిల్లాల్లో ఉరుములతో కూడిన భారీ వర్షాలు
- గంటకు 30-40 కి.మీ వేగంతో ఈదురుగాలుల హెచ్చరిక
- హైదరాబాద్‌లో సాయంత్రం ఓ మోస్తరు వర్షం కురిసే అవకాశం

## గ్లోబల్ నాలెడ్జ్ హబ్‌గా హైదరాబాద్



ప్రముఖ యూనివర్సిటీలతో తెలంగాణ సర్కార్ చర్చలు

## రేవంత్ క్యాబినెట్‌లో మంత్రులకు స్వేచ్ఛ లేదా?




- మంత్రులకు పూర్తి స్వేచ్ఛ ఇవ్వాలన్న కూనంనేని
- స్వేచ్ఛ లేకపోతే ప్రభుత్వానికి ఇబ్బందులు తప్పవని హెచ్చరిక
- సీఎంపై వ్యక్తిగత విమర్శలు సరికాదని కొండా సుస్మితకు సూచన
- రాజకీయాల్లో విధానపరమైన విమర్శలు ఉండాలన్న కూనంనేని
- కోటి ఎకరాల భూములు నిషేధిత జాబితాలో ఉన్నాయని వెల్లడి

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు కీలక వ్యాఖ్యలు చేశారు. 2లో

## బీజేపీ ఆఫీస్‌పై దాడి

### కాంగ్రెస్‌పై బండి సంజయ్ ధ్వజం

- కాంగ్రెస్‌కు తొత్తులుగా పోలీసులు పనిచేస్తున్నారా?..
- యూత్ కాంగ్రెస్ నేతల చర్యకు మించి ప్రతి చర్యలు..
- పోలీసు ఉన్నతాధికారులకు బండి సంజయ్ ఫోన్..



తెలంగాణ పత్రిక : హైదరాబాద్‌లోని బీజేపీ ప్రధాన కార్యాలయం వద్ద యూత్ కాంగ్రెస్ నేతలు వ్యవహరించిన తీరుపై కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశా రు. బీజేపీ కార్యాలయం వద్ద ప్రధాన మంత్రి నరేంద్రమోదీ దిష్టి బొమ్మ దగ్ధం చేసి, ఆ పార్టీ కార్యాలయ గేటుకు నల్ల రంగు పూస్తుంటే పోలీసులు ఏం చేస్తున్నారు? అని ప్రశ్నించారు. రాష్ట్రంలో ఇంటెలిజెన్స్ వ్యవస్థ పనిచేస్తోందా? అని నిలదీ శారు. పట్టపగలు బీజేపీ మిగతా2లో

# 6వ తేదీలోపు రాజీనామా చేయాలి

లవర్షం వస్తే మునిగిపోయే పాత వంతెన స్థానంలో నూతన వంతెనను నిర్మించాలని పదేళ్ల పాటు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ఎందుకు ఆలోచించలేదని రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. అంబర్‌పేట నియోజ కవర్గంలో సరైన ప్రభుత్వ కార్యాలయాలు లేవని, స్థానిక ప్రజల సౌకర్యార్థం ఇక్కడ ప్రభుత్వ భవనాలను నిర్మిస్తామని ఆయన హామీ ఇచ్చారు. అదేవిధంగా, 10 ఎకరాల స్థలంలో అర్హులకు ఇందిరమ్మ ఇళ్లను నిర్మించి ఇస్తామని ప్రకటించారు. బతుకమ్మ కుంట కబ్జాకు పాల్పడుతున్న వారి వెనుక ఎవరి హస్తముందో ప్రజలు గమనించాలని ఆయన కోరారు. తాము బాధ్యతలు చేపట్టే సమయానికి రాష్ట్ర ఖజానా ఖాళీ అయిందని, కనీసం ఏడో తేదీ వచ్చినా ఉద్యోగులకు వేతనాలు చెల్లించలేని దయనీయ స్థితి నెలకొని ఉండేదని రేవంత్ రెడ్డి విమర్శించారు. ఉమ్మడి రాష్ట్రంలో పాలించిన 16 మంది ముఖ్యమంత్రులు కలిసి కేవలం రూ. 70 వేల కోట్లు అప్పు చేస్తే, కేసీఆర్ ఒక్కరే తొమ్మిదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని రూ. 8.11 లక్షల కోట్ల అప్పుల ఊబిలోకి నెట్టారని ఆరోపించారు. తమ ప్రభుత్వం చెరువులను కబ్జా చేసి విల్లాలు, ఫామ్‌హౌస్‌లు నిర్మించడం లేదని, కేవలం ఆక్రమణలను తొలగించి జలవనరులను కాపాడుతోందని స్పష్టం చేశారు. గతంలో తనను విమర్శించిన ఉద్యోగులే ఇప్పుడు తమ పాలనపై సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని, ప్రస్తుతం ప్రతి నెలా 1వ తేదీనే వేతనాలు చెల్లిస్తున్నామని గుర్తు చేశారు. గత, ప్రస్తుత ప్రభుత్వాల పనితీరును బేరీజు వేసుకోవాలని ఆయన ఉద్యోగులను కోరారు. రాష్ట్రాన్ని మూడు జోన్లుగా విభజించి, ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళుతున్నామని ముఖ్యమంత్రి వివరించారు.

# ‘పుట్టింటి నుంచే బయటకు పంపారు’..

ఆ తర్వాత అదే పార్టీ నుంచి తనను బయటకు పంపారని ఆవేదన వ్యక్తం చేశారు. “నాతో ఎందుకు ఇలా చేయాలి?” అంటూ కన్నీటి పర్యంతమయ్యారు. నిజామాబాద్‌లో నిర్వహించిన తన పార్టీ పాంచజన్య సభలో కవిత మాట్లాడారు. సొంతంగా పార్టీ పెట్టిన తర్వాత తొలిసారి నిజామాబాద్ గడ్డపై అడుగుపెట్టిన ఆమె.. బీఆర్ఎస్ తీరుపై తీవ్ర విమర్శలు చేశారు. కన్నీళ్లు పెట్టుకున్నంత మాత్రాన తాను పిరికిదాన్ని కాదన్నారు. అవి బాధ, ఆవేశంతో వచ్చిన కన్నీళ్లని చెప్పారు. కవిత బోరున విలపించడంతో సభలో ఉన్న మహిళలు సైతం కంటతడి పెట్టుకున్నారు. కార్యకర్తలు “కవిత సీఎం.. సీఎం” అంటూ నినాదాలతో ప్రాంగణాన్ని హోరెత్తించారు. తెలంగాణలో ఇంకా ఎన్నో మంచి పనులు చేయాల్సి ఉందని కవిత చెప్పారు. అందుకే కొత్త పార్టీ పెట్టానన్నారు. తనను పుట్టింటి నుంచి బయటకు పంపారని ఆవేదన వ్యక్తం చేశారు. తాను ఆర్నెల్లు జైలులో ఉండి వచ్చినప్పుడు పుట్టినిల్లు ఆదరించలేదన్నారు. అదే సమయంలో తన అత్తమామలు ఒక్క మాట కూడా అనకుండా కడుపులో పెట్టుకుని కన్నబిడ్డలా చూసుకున్నారని చెప్పారు. ఏ తప్పూ చేయని తనను తీహార్ జైలుకు పంపిన వారికి ఎన్నికల్లో గెలుపుతో సమాధానం చెబుతానన్నారు. రాష్ట్ర సమస్యల పరిష్కారానికి కొత్త రాజకీయ శక్తి అవసరమని పేర్కొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుతో నిజామాబాద్ జిల్లాలో ఒక్క ఎకరానికైనా నీళ్లు వచ్చాయా? అని ప్రశ్నించారు. దొంగ హామీలతో అధికారంలోకి వచ్చిన వారిని నిలదీసేందుకు బీఆర్ఎస్ ఎందుకు వెనక్కి తగ్గుతోందని ప్రశ్నించారు. తాను నిప్పులాంటి నిజామాబాద్ బిడ్డనని చెప్పారు. వచ్చే ఎన్నికల్లో తెలంగాణ రక్షణ సేన అభ్యర్థులను ఆదరించి గెలిపించాలని ప్రజలను కోరారు.

# పింఛన్ల కోసం దరఖాస్తు చేసుకునేవారికి గడువు మరింత పొడిగింపు

చేయూత పించన్లపై తెలంగాణ ప్రభుత్వం మరో అప్డేట్ ఇచ్చింది. కొత్త పించన్ల దరఖాస్తు గడువు ఆగస్ట్ 31వ తేదీతో ముగిసింది. దీం తో దరఖాస్తు గడువు పొడిగించాలని అర్హుల నుంచి డిమాండ్లు వచ్చాయి. దీంతో ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. దరఖాస్తు గడువును మరింత పొడిగిస్తూ నిర్ణయించింది.తెలంగాణ ప్రభుత్వం చేయూత పథకం కింద పింఛన్ల కోసం దరఖాస్తు చేసుకునేవారికి ఊరట కలిగించింది. ఈ నెల 9వ తేదీ నుంచి కొత్తగా పింఛన్లను మంజూరు చేసేందుకు దరఖాస్తులను స్వీకరిస్తుండగా.. ఆగస్ట్ 31వ తేదీతో దరఖాస్తు గడువు ముగిసింది. అయితే చాలామంది ఇంకా దరఖాస్తు చేసుకోకపోవంతో.. ఇప్పుడు దరఖాస్తు గడువును మరింత పొడిగించింది. మరో 15 రోజుల పాటు అప్లై చేసుకునేందుకు అవకాశం కల్పించిన ప్రభుత్వం.. సెప్టెంబర్ 15వ తేదీ వరకు గడువు పొడిగిస్తూ నిర్ణయం తీసుకుంది. చాలామంది దరఖాస్తు చేసుకోకపోవడంతో గడువు పొడిగించాలని వారి నుంచి అభ్యర్థనలు వచ్చాయి. దీంతో వారి కోసం గడువు పొడిగిస్తున్నట్లు ప్రభుత్వం తెలిపిందిమొత్తం 2.50 లక్షల పింఛన్లను మంజూరు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. కానీ దరఖాస్తులు మాత్రమే రికార్డు స్థాయిలో వస్తున్నాయి. ఆదివారం వరకు ఏకంగా 4,34,854 మంది దరఖాస్తు చేసుకున్నారు. అంటే ప్రభుత్వం మంజూరు చేయ నున్న పింఛన్ల కంటే రెట్టింపు మొత్తంలో దరఖాస్తులు అందాయి. మొత్తం 5 కేటగిరీల్లో ప్రభుత్వం దరఖాస్తులు స్వీకరిస్తోంది. వితం తువులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలు, గీత కార్మికులు, చేనేత కార్మికులు కేటగిరీల్లో సామాజిక పింఛన్ల అప్లికేషన్లను ఆహ్వాని స్తోంది. హైదరాబాద్ నుంచి అత్యధికంగా 27,554 దరఖాస్తులు రా గా.. ములుగు జిల్లా నుంచి అత్యల్పంగా 3620 అప్లికేషన్లు అం దాయి. అయితే దరఖాస్తు ప్రక్రియ ముగిసిన తర్వాత గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు క్షేత్రస్థాయి పరిశీలన చేపట్టి లబ్దిదా రులను ఎంపిక చేయనున్నారు. ఇక సిటీలు, పట్టణాల్లో బిల్ కలెక్టర్లు పరిశీలన చేపడతారు. ప్రస్తుతం వృద్దాప్య, బీడీ కార్మికుల పింఛన్ల కోసం దరఖాస్తులు స్వీకరించడం లేదు. అత్యధికంగా వీళ్లు ఉండ టంతో వారిని మినహాయించారు. మిగతా కేటగిరీల్లో అర్హుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నారు. దీంతో వృద్దులు, బీడీ కార్మికులు అసం తృప్తి వ్యక్తం చేస్తున్నారుకాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇప్పటివరకు కొత్త పింఛన్లను మంజూరు చేయలేదు. దీంతో ఎప్పు డెప్పుడు అందుతాయా అని అర్హులు ఎదురుచూస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పుడు ఎట్టకేలకు కొత్త పింఛన్ల మంజూరుకు రెడీ అయింది. దీంతో అర్హులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అయితే గతంలో పోస్టాఫీస్ ద్వారా పించన్లను ప్రభుత్వం అందించేది. కానీ ఇప్పుడు నేరుగా లబ్దిదారుల బ్యాంక్ అకౌంట్లలో జమ చేయాలని సీఎం రేవంత్ ఆదేశాలు జారీ చేశారు. దీంతో ప్రభుత్వం నేరుగా బ్యాంక్ ఖాతాల్లో జమ చేస్తోంది. కాగా పింఛన్ల కోసం పెద్ద మొత్తంలో దరఖాస్తులు రావడంతో అధికారులు వడపోత చేపట్టనున్నారు. వారిలో నిజమైన అర్హులను ఎంపిక చేసి లబ్దిదారుల జాబితాలో చేర్చనున్నారు.

# రాజన్న సిరిసిల్ల జిల్లాలో మూఢనమ్మకాలను నమ్మిస్తూ అమాయకుల ప్రాణాలతో చెలగాటమాడుతున్న నకిలీ మంత్రగాళ్ల బండారం బయటపడింది

అనారోగ్యాన్ని నయం చేస్తామంటూ నమ్మించి కోట్లకు పడగలెత్తాలని చూసిన ఇద్దరు నిందితులను సిరిసిల్ల పోలీసులు కటకటాల వెనక్కి నెట్టారు. ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలను రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి.గీతే మీడియా సమావేశంలో వెల్లడించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... తురుపాటి శ్యాం కుమార్ (57), పత్తెం లక్ష్మీరాజం (60) అనే ఇద్దరు వ్యక్తులు కొంతకాలంగా చేతబడులు, క్షుద్ర పూజల పేరుతో ప్రజలను మోసం చేస్తున్నారు. జిల్లాలోని ఓ మహిళకు తీవ్రమైన అనారోగ్య సమస్యలు ఉండటాన్ని వీరు ఆసరాగా చేసుకున్నారు. మంత్రాలతో ఆ అనారోగ్యాన్ని ఇట్టే నయం చేస్తామని ఆమెను నమ్మించారు. వివిధ ప్రాంతాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించాలంటూ ఆమె నుంచి విడతల వారీగా దాదాపు రూ.62 లక్షలు వసూలు చేశారు. అయితే, ఎంత పూజలు చేసినా ఆరోగ్యం కుదుటపడకపోగా, ఇచ్చిన డబ్బులు తిరిగి ఇవ్వాలని బాధితురాలు వారిని నిలదీసింది. దీంతో నిందితులు మరింత తెగింపునకు దిగి, చేతబడి చేసి నీతో పాటు నీ కుటుంబాన్ని అంతం చేస్తామని బెదిరింపులకు పాల్పడ్డారు. భయపడిపోయిన బాధితురాలు చివరికి పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేసింది. బాధితురాలి ఫిర్యాదు మేరకు అప్రమత్తమైన పోలీసులు కేసు నమోదు చేసి వేగంగా దర్యాప్తు చేపట్టారు. నిందితులను అదుపులోకి తీసుకుని, వారి నుంచి రూ. 30.50 లక్షల నగదుతో పాటు రెండు సెల్‌ఫోన్లు, పూజా సామాగ్రిని స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మహేష్ బి.గీతే ప్రజలకు కీలక విజ్ఞప్తి చేశారు. అనారోగ్య సమస్యలకు క్షుద్ర పూజలు, మంత్రాలు ఎట్టిపరిస్థితుల్లోనూ పరిష్కారం కాదని, ఎవరికైనా అనారోగ్యం వస్తే వెంటనే అర్హత కలిగిన వైద్యులను మాత్రమే సంప్రదించాలని స్పష్టం చేశారు. మూఢనమ్మకాలను నమ్మి మోసపోవద్దని, ఎవరైనా ఇలాంటి పనుల పేరుతో డబ్బులు డిమాండ్ చేస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ఈ కేస్ ని త్వరితగతిన చేధించి నిందితులను పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన డీఎస్పీ నాగేంద్రచారి, సీఐ శ్రీనివాస్, ఎస్ఐ గణేష్‌తో పాటు సిబ్బందిని ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

# ప్రపంచ ఇంధన రవాణాకు అత్యంత కీలకం హర్మూజ్ జలసంధి సంక్షోభం...

ప్రపంచ దేశాల ఇంధన రవాణాకు అత్యంత కీలకమైన సముద్ర మార్గాలలో ఒకటైన హర్మూజ్ జలసంధి వద్ద పరిస్థితులు రోజురోజుకూ ఆందోళనకరంగా మారుతున్నాయి. ఈ మార్గంలో నెలకొన్న పరిణామాల ప్రభావం ఇంధన సరఫరాపై తీవ్రంగా పడుతోంది. గత వారంలో ఈ మార్గం గుండా జరిగే రవాణా దారుణంగా పడిపోయింది. సాధారణ రోజులతో పోలిస్తే, కేవలం కొద్ది సంఖ్యలో మాత్రమే చిన్న నౌకలు ప్రయాణిస్తున్నాయి. హర్మూజ్ జలసంధి గుండా జరిగే ముడి చమురు రవాణా భారీగా పడిపోవడంతో ట్యాంకర్లపై తీవ్ర ప్రభావం పడింది. అస్థవ్యస్తంగా మారుతున్న అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థ నేపథ్యంలో ప్రపంచవ్యాప్తంగా ఇంధన ధరల భయం పట్టుకుంది. మార్కెట్లో అనిశ్చితి నెలకొనడంతో రాబోయే రోజుల్లో పరిస్థితులు ఎలా ఉంటాయోనని ఆందోళన వ్యక్తమవుతోంది.

# గ్లోబల్ నాలెడ్జ్ హబ్‌గా హైదరాబాద్..

హైదరాబాద్‌ను గ్లోబల్ నాలెడ్జ్ హబ్‌గా తీర్చిదిద్దే దిశగా తెలంగాణ ప్రభుత్వం కీలక అడుగులు వేస్తోం ది. హైదరాబాద్‌లో త్వరలో యూనివర్సిటీ ఆఫ్ లండ న్ క్యాంపస్ ఏర్పాటు చేయనుంది. భారత్ ఫ్యూచర్ సిటీలో ఆఫ్‌షోర్ క్యాంపస్ ఏర్పాటుపై నార్త్‌ఈస్టర్న్ యూనివర్సిటీ పరిశీలించనుంది. ప్రభుత్వ, కార్పొరేట్ ఉన్నతాధికారుల కోసం హైదరాబాద్‌లో షార్ట్‌టర్మ్ కోర్సులు నిర్వహించేందుకు హార్వర్డ్ యూనివర్సిటీ ఆసక్తి చూపుతోంది. తెలంగాణలో ఇండస్ట్రీకి అనుగు ణంగా భవిష్యత్తు విద్యా విధానాలను వర్జీనియా టెక్ తీసుకురానుంది. హైదరాబాద్‌లో కోర్సులు, ఆఫ్‌షోర్ క్లాస్‌రూమ్‌లపై ఎల్ఎస్ఈ, ఎస్ఓఏఎస్ పరిశీలించ నుంది. రాష్ట్రంలో షేర్డ్ రీసెర్చ్ సెంటర్లు, సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటుపై ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ ఆసక్తి చూపిస్తోంది. ప్రపంచ ప్రఖ్యాత యూనివర్సిటీల నిపుణులైన అధ్యాపకులతో హైదరాబాద్‌లో ప్రత్యేక ఉన్నత విద్యా కోర్సులు ఏర్పాటు చేయనుంది. ఆక్స్‌ఫర్డ్, హార్వర్డ్, ఎంఐటీ, కేంబ్రిడ్జ్, ఇంపీరియల్ కాలేజ్ ఆఫ్ లండన్‌తో తెలంగాణ ప్రతినిధులు కీలక చర్చలు జరుపుతున్నారు.

## ఇరాన్ అధ్యక్షుడితో మోదీ భేటీ..

ఇరువురు నేతలు ఏ అంశాలపై చర్చించారనే విషయం పూర్తిగా వెల్లడికాలేదు. అయితే హర్మూజ్ జలసంధిపై ఇరాన్ విధించిన దిగ్బంధం చర్చల్లో ప్రస్తావనకు వచ్చి ఉండొచ్చని తెలుస్తోంది. కిర్గిజిస్థాన్ పర్యటన తొలి దశలో మోదీతో పెజెష్కియాన్ సమావేశమై చర్చలు జరిపినట్లు భారత్‌లోని ఇరాన్ రాయబార కార్యాలయం తెలిపింది. బిష్కెక్ బయలుదేరే ముందు పెజెష్కియాన్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇరాన్ యుద్ధాన్ని కోరుకోవడం లేదని చెప్పారు. అయితే తమపై జరిగే దాడులకు బలంగా, దృఢంగా స్పందిస్తామని స్పష్టం చేశారు. తమ ప్రాంతంలో అస్థిరత అన్ని దేశాలకు నష్టమేనని అన్నారు. ఆర్థిక, భద్రతా లక్ష్యాల కోసం దేశాల మధ్య సహకారం అవసరమని పేర్కొన్నారు. అర్మేనియా ప్రధాని నికోల్ పషిన్యాన్‌తోనూ మోదీ భేటీ అయ్యారు. రక్షణ, ఆర్థికం, ఔషధాలు, సైన్స్ అండ్ టెక్నాలజీ, సంస్కృతి, విద్య రంగాల్లో ద్వైపాక్షిక సహకారాన్ని మరింత పెంచే అంశాలపై చర్చించారు. పశ్చిమాసియాలో పరిస్థితితో పాటు ప్రాంతీయ, అంతర్జాతీయ పరిణామాలపై అభిప్రాయాలు పంచుకున్నారు. అర్మేనియాతో సంబంధాలను మరింత బలోపేతం చేసేందుకు భారత్ సిద్ధంగా ఉందని మోదీ తెలిపారు. తర్వాత రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో మోదీ భేటీ కానున్నారు. కిర్గిజిస్థాన్ అధ్యక్షుడు సదిర్ జపరోవ్ ఆహ్వానం మేరకు ఆరో ప్రపంచ నోమాడ్ గేమ్స్ ప్రారంభోత్సవంలోనూ మోదీ పాల్గొననున్నారు.

## తెలంగాణలో చురుగ్గా రుతుపవనాలు..

తెలంగాణలోని పలు ప్రాంతాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. రుతుపవనాలు చురుగ్గా కదులుతుండటంతో పలు జిల్లాలకు ‘ఎల్లో అలర్ట్’ జారీ చేసింది. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం, దానికి అనుబంధంగా కొనసాగుతున్న ఉపరితల ఆవర్తనం ప్రభావంతో రాష్ట్రవ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురుస్తాయని అధికారులు తెలిపారు. వాతావరణ శాఖ అంచనాల ప్రకారం.. ఉత్తర, తూర్పు తెలంగాణ జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. మిగిలిన ప్రాంతాల్లో ఓ మోస్తరు వానలు పడతాయని పేర్కొంది. వర్షం కురిసే సమయంలో గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని హెచ్చరిం చింది. రాష్ట్రవ్యాప్తంగా రోజంతా ఆకాశం మేఘావృతమై ఉంటుందని వాతా వరణ కేంద్రం స్పష్టం చేసింది. ఇక హైదరాబాద్ నగరంలో ఈరోజు మధ్యాహ్నం లేదా సాయంత్రం వేళల్లో పలు చోట్ల ఉరుములతో కూడిన ఓ మోస్తరు వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేసింది.

## రేవంత్ క్యాబినెట్‌లో మంత్రులకు స్వేచ్ఛ లేదా?

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు కీలక వ్యాఖ్యలు చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి క్యాబినెట్‌లో మంత్రులకు పూర్తిస్థాయి స్వేచ్ఛ లేదని అన్నారు. మంత్రులు తమ శాఖలపై పూర్తి అధికారం, హక్కులతో పనిచేసే అవకాశం కల్పించాలని సూచించారు. వారికి తగిన స్వేచ్ఛ ఇవ్వకపోతే రానున్న రోజుల్లో కొత్త సమస్యలు తెరపైకి వచ్చి ప్రభుత్వం ఇబ్బందుల్లో పడే అవకాశం ఉందని హెచ్చరించారు. మరోవైపు సీఎం రేవంత్‌రెడ్డిపై కొండా సుస్మిత చేసిన వ్యాఖ్యలను కూనంనేని తప్పుబట్టారు. రాజకీయాల్లో విధానాలపై విమర్శలు చేయడం సహజమేనని అన్నారు. అయితే ముఖ్యమంత్రిపై వ్యక్తిగత విమర్శలు చేయడం సరికాదని స్పష్టం చేశారు. రాష్ట్రంలో భూ సమస్యలపైనా కూనంనేని ఆందోళన వ్యక్తం చేశారు. సుమారు కోటి ఎకరాల భూములను నిషేధిత జాబితాలో పెట్టడంతో ప్రజలు, రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఈ సమస్యపై ప్రభుత్వం అలసత్వంతో వ్యవహరిస్తోందని విమర్శించారు. సమస్య తీవ్రతను గుర్తించి వెంటనే పరిష్కారం చూపడంలో ప్రభుత్వం విఫలమవుతోందని ఆరోపించారు. నిషేధిత జాబితాలో ఉన్న భూముల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని కూనంనేని సాంబశివరావు డిమాండ్ చేశారు.

## బీజేపీ ఆఫీస్‌పై దాడి..

బీజేపీ కార్యాలయం వద్ద ప్రధానమంత్రి నరేంద్రమోదీ దిష్టిబొమ్మ దగ్ధం చేసి, ఆ పార్టీ కార్యాలయ గేటుకు నల్ల రంగు పూస్తుంటే పోలీసులు ఏం చేస్తున్నారు? అని ప్రశ్నించారు. రాష్ట్రంలో ఇంటెలిజెన్స్ వ్యవస్థ పనిచేస్తోందా? అని నిలదీశారు. పట్టపగలు బీజేపీ ఆఫీస్‌పై దాడి చేస్తుంటే పోలీసులు తమాషా చూస్తున్నారా? అని ధ్వజమెత్తారు.

### కాంగ్రెస్‌కు తొత్తులుగా పోలీసులు పనిచేస్తున్నారా?..

కాంగ్రెస్‌కు తొత్తులుగా పోలీసులు పనిచేస్తున్నారా? అని బండి సంజయ్ మండిపడ్డారు. భాగ్యనగరం నడిబొడ్డున ఉన్న జాతీయ పార్టీ రాష్ట్ర కార్యాలయానికి రక్షణ కల్పించే బాధ్యత మీకు లేదా? అని ప్రశ్నల వర్షం కురిపించారు. యూత్ కాంగ్రెస్ నేతలు అరాచకం సృష్టిస్తోంటే అక్కడ పోలీసులెందుకు లేరు? అని నిలదీశారు. పోలీసుల వైఫల్యానికి మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు. తమ సహనాన్ని చేతగానితనంగా భావిస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని వార్నింగ్ ఇచ్చారు. ఖబడ్దార్ కాంగ్రెస్ నేతల్లారా.... తాము తలుచుకుంటే బయట తిరగలేరని బండి సంజయ్ హెచ్చరించారు.

## పెట్రోల్‌లో ఇథనాల్ శాతం వెల్లడించాలని పిటిషన్..

పెట్రోల్ బంకుల్లో విక్రయించే ఇంధనంలో ఎంత శాతం ఇథనాల్ ఉందో తప్పనిసరిగా వెల్లడించాలని కోరుతూ దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని సుప్రీంకోర్టు స్వీకరించలేదు. అయితే ఈ అంశంపై పిటిషనర్ సంబంధిత హైకోర్టును, సమర్థ అధికారిని ఆశ్రయించవచ్చని తెలిపింది. అడ్వొకేట్ నరేంద్ర కుమార్ గోస్వామి ఈ పిటిషన్ దాఖలు చేశారు. పెట్రోల్ బంకుల్లోని డిస్పెన్సింగ్ నాజిల్స్‌పై పెట్రోల్‌లో కలిపిన ఇథనాల్ శాతాన్ని స్పష్టంగా ప్రదర్శించాలని ఈ పిటిషన్‌లో నరేంద్ర కోరారు. వినియోగదారులకు ఇచ్చే పెట్రోల్ బిల్లులు, రసీదులపై కూడా ఇథనాల్ శాతాన్ని ముద్రించాలని పిటిషన్‌లో పేర్కొన్నారు. వినియోగదారులు తాము కొనుగోలు చేస్తున్న ఇంధనంలో అసలు ఏమి ఉందో తెలుసుకునే హక్కు కలిగి ఉన్నారని పిటిషనర్ వాదించారు. అయితే ఈ పిటిషన్ ప్రభుత్వ ఈ20 విధానాన్ని వ్యతిరేకించేది కాదని, కేవలం ఇంధనంపై పారదర్శకత, వినియోగదారుల అవగాహన కోసమేనని తెలిపారు . ఈ20 పెట్రోల్‌లో 20 శాతం ఇథనాల్, 80 శాతం పెట్రోల్ ఉంటుంది  దిగుమతి చేసుకునే ముడి చమురుపై భారత్ ఆధారపడటాన్ని తగ్గించడం, ఉద్గారాలను తగ్గించడం, దేశీయంగా ఉత్పత్తి చేసే బయోఫ్యూయల్స్ వినియోగాన్ని పెంచడం ఇథనాల్ బ్లెండింగ్ కార్యక్రమం ప్రధాన లక్ష్యాలు. అయితే ఈ20 ఇంధన వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో, ముఖ్యంగా అధిక ఇథనాల్ మిశ్రమాల కోసం రూపొందించని పాత వాహనాల విషయంలో ఎదురయ్యే సమస్యలపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

# 22ఏ భూముల విషయంలో ఆధారాలతోనే నిర్ణయాలు తీసుకోవాలి

-22ఏ జాబితాలో చేర్చే ప్రతి భూమికి స్పష్టమైన ఆధారాలు ఉండాలి
-నిజమైన ప్రైవేట్ భూముల సమస్యలను 48 గంటల్లో పరిష్కరించాలి
-ప్రభుత్వ భూముల పరిరక్షణలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీపడొద్దు
-22ఏ భూముల పరిశీలన, తొలగింపునకు జిల్లావ్యాప్తంగా ఒకే ఫార్మాట్ రూపొందించాలి
-22ఏ జాబితాపై రెవెన్యూ అధికారులతో సమీక్షించిన కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి, ప్రతినిధి ఆగస్టు31 ( తెలంగాణ పత్రిక )





22ఏ నిషేధిత భూములకు సంబంధించిన వ్యవహారాల్లో పూర్తి ఆధారాలు, రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరం మాత్రమే నిర్ణయాలు తీసుకోవాలనిజిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు.సోమవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలో అదనపు కలెక్టర్ బి. శ్రీరాములుతో కలిసి 22ఏ నిషేధిత భూముల జాబితాపై రెవెన్యూ అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా 22ఏ భూములకు సంబంధించి రిజిస్ట్రేషన్ కార్యాలయాలకు వస్తున్న ఫిర్యాదులు, భూముల రికార్డుల పరిశీలన, జాబితాలో చేర్చడం, తొలగింపు ప్రక్రియ తదితర అంశాలపై అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ ఏదైనా ప్రైవేట్ భూమి పొరపాటున 22ఏ నిషేధిత జాబితాలో నమోదైనట్లు నిర్ధారణ అయితే, సర్వే నంబర్ వారీగా డిలీటెడ్ లిస్ట్ రూపొందించి ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలని కలెక్టర్ తెలిపారు. 22ఏ జాబితాలో భూములను చేర్చే సమయంలో అనుసరించే విధానాన్నే తొలగింపు ప్రక్రియలోనూ పాటించాలని సూచించారు. తొలగించే ప్రతి సర్వే నంబర్‌కు నిర్దిష్ట కారణాలు, స్పష్టమైన రిమార్క్స్ తప్పనిసరిగా నమోదు చేయాలని ఆదేశించారు.ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా 22ఏ సమస్యలను పారదర్శకంగా, వేగంగా పరిష్కరించాలని కలెక్టర్ తెలిపారు. 22ఏ భూములకు సంబంధించిన ఫిర్యాదులపై అధికారులు సమన్వయంతో పనిచేసి, రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరం మాత్రమే నిర్ణయాలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ సమావేశంలో ఆర్డీఓ గంగయ్య, తహసీల్దార్లు, రెవెన్యూ సిబ్బంది,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యాన పంటలతో రైతుఆదాయానికికొత్త బాట సబ్సిడీలను రైతులు సద్వినియోగంచేసుకోవాలి

-వరి సాగుకు ప్రత్యామ్నాయంగా వాణిజ్య పంటల వైపు రైతులు దృష్టి సారించాలి
-జిల్లా ఉద్యానశాఖ అధికారి గడ్డం శ్యామ్ ప్రసాద్

పెద్దపల్లి,ప్రతినిధి ఆగస్టు 31 ( తెలంగాణ పత్రిక )



పెద్దపల్లి జిల్లాలో రైతులు తక్కువ ఆదాయం వచ్చే సాంప్రదాయ పంటలైన వరి సాగుకే పరిమితం కాకుండా, ఉద్యాన పంటలైన ఆయిల్‌పామ్, పండ్ల తోటలు, కూరగాయలు, పూలు తదితర వాణిజ్య పంటలను సాగు చేసి అధిక ఆదాయం పొందాలని జిల్లా ఉద్యానశాఖ అధికారి గడ్డం శ్యామ్ ప్రసాద్ సూచించారు.రైతుల ఆదాయాన్ని పెంచే ఉద్దేశంతో ఉద్యానశాఖ ఆధ్వర్యంలో వివిధ పథకాల ద్వారా పండ్లు, కూరగాయలు, పూలు, ఆయిల్‌పామ్ సాగుతో పాటు డ్రిప్, స్ప్రింక్లర్ వంటి సూక్ష్మ సాగునీటి పద్ధతులకు ప్రభుత్వం గణనీయమైన రాయితీలను అందిస్తోందని తెలిపారు. ఈ అవకాశాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

**పండ్ల తోటలకు ఎకరాకు భారీ రాయితీ**

యం ఐ డి హెచ్ పథకం కింద మామిడి, దానిమ్మ, నిమ్మ వంటి పండ్ల తోటల సాగుకు మొదటి సంవత్సరం ఎకరాకు రూ.19,800, అరటి సాగుకు రూ.16,800, బొప్పాయి సాగుకు రూ.12,000, డ్రాగన్‌ఫ్రూట్ సాగుకు రూ.36,000 చొప్పున సహాయం అందించడంతో పాటు రెండో సంవత్సరం నిర్వహణకు కూడా ప్రభుత్వం సహాయం అందిస్తుందని తెలిపారు.

**పూల సాగుకు మంచి అవకాశాలు**

ప్రస్తుతం నుంచి రాబోయే మే నెల వరకు దసరా, దీపావళి, అయ్యప్పస్వామి పూజలు, సంక్రాంతి, వివాహాది శుభకార్యాలు వరుసగా ఉండటంతో బంతి (మరీ గోల్డ్ )పూలకు మార్కెట్లో మంచి డిమాండ్ ఉండే అవకాశం ఉందని జిల్లా ఉద్యానశాఖ అధికారి తెలిపారు.రైతులు పూల సాగు ద్వారా రోజువారీగా ఆదాయం పొందే అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. యం ఐ డి హెచ్ పథకం కింద బంతి, గులాబీ, మల్లె, చామంతి తదితర పూల సాగుకు ఎకరాకు రూ.8,000 చొప్పున సహాయం అందిస్తున్నట్లు తెలిపారు.అలాగే ఉల్లి సాగుకు ఎకరాకు రూ.8,000, పసుపు సాగుకు రూ.16,000, మల్చింగ్ షీట్ ఖర్చు కోసం రూ.6,400 చొప్పున రాయితీ అందిస్తున్నట్లు వివరించారు.

**కూరగాయల సాగుకు శాశ్వత పందిళ్ల నిర్మాణానికి రూ.1 లక్ష సబ్సిడీ**

కూరగాయల సాగును ప్రోత్సహించేందుకు ఆర్ కే కె వై పథకం కింద తీగజాతి కూరగాయల సాగు కోసం శాశ్వత పందిళ్ల నిర్మాణానికి అయ్యే వ్యయంలో ఎకరాకు రూ.1,00,000 వరకు సహాయం అందిస్తున్నట్లు తెలిపారు.బీరకాయ, సొరకాయ, కాకరకాయ, దోసకాయ తదితర తీగజాతి కూరగాయలను పందిళ్లపై సాగు చేయడం ద్వారా రైతులు అధిక దిగుబడితో పాటు మెరుగైన ఆదాయం పొందవచ్చని పేర్కొన్నారు.

**డ్రిప్, స్ప్రింక్లర్‌కు 90 శాతం వరకు రాయితీ**

ఆర్ కె కె వై, పి డీ యం సీ పథకం కింద రైతుల వర్గీకరణను బట్టి డ్రిప్ ఇరిగేషన్ వ్యవస్థలకు 70 శాతం, 80 శాతం, 90 శాతం వరకు రాయితీ అందిస్తున్నట్లు తెలిపారు. ఎస్సీ ఎస్టీ రైతులకు 90 శాతం, బిసి చిన్న, సన్నకారు రైతులకు 80 శాతం, ఇతర వర్గాల రైతులకు 70 శాతం వరకు డ్రిప్ ఇరిగేషన్ సబ్సిడీ అందిస్తున్నట్లు వివరించారు. అలాగే స్ప్రింక్లర్ ఇరిగేషన్‌కు 50 శాతం రాయితీ అందిస్తున్నట్లు తెలిపారు.నీటి కొరతను దృష్టిలో ఉంచుకుని రైతులు సూక్ష్మ సాగునీటి పద్ధతులను వినియోగించుకోవడం ద్వారా నీటిని ఆదా చేసుకోవడంతో పాటు పంటల దిగుబడిని పెంచుకోవచ్చని సూచించారు. ఆయిల్‌పామ్ సాగుతో దీర్ఘకాలికంగా అధిక ఆదాయం ఎన్ ఎం ఈ ఓ ఓపిపథకం కింద ఆయిల్‌పామ్ సాగును ప్రోత్సహించేందుకు రైతులకు నాలుగు సంవత్సరాల పాటు కలిపి ఎకరాకు రూ.49,000 వరకు ప్రభుత్వం వివిధ రూపాల్లో సహాయం అందిస్తున్నట్లు జిల్లా ఉద్యానశాఖ అధికారి తెలిపారు.ప్రస్తుతం ఆయిల్‌పామ్ ఎఫ్ ఎఫ్ బి ల ధర టన్నుకు రూ.23,488గా ఉందని తెలిపారు. సాధారణంగా నాలుగో సంవత్సరం నుంచి మొదటి దిగుబడి ప్రారంభమై, ఆ సమయంలో ఎకరాకు 3--4 టన్నుల వరకు దిగుబడి పొందే అవకాశం ఉందన్నారు. ఐదో, ఆరో సంవత్సరం నుంచి దిగుబడి ఎకరాకు సంవత్సరానికి 7--8 టన్నులకు పెరిగే అవకాశం ఉందని, ఎనిమిదో సంవత్సరం నుంచి 10 టన్నుల వరకు దిగుబడి సాధించే అవకాశం ఉండటంతో దీర్ఘకాలికంగా ఎకరాకు రూ.2 లక్షల వరకు నికర ఆదాయం పొందే అవకాశం ఉందని వివరించారు. రైతులు తక్కువ ఆదాయం వచ్చే పంటలకే పరిమితం కాకుండా, తమ భూమి, నీటి వనరులు, మార్కెట్ పరిస్థితులకు అనుగుణంగా ఆయిల్‌పామ్, పండ్ల తోటలు వంటి దీర్ఘకాలిక వాణిజ్య పంటలు, కూరగాయలు మరియు పూల వంటి స్వల్పకాలిక ఆదాయ పంటలను సమన్వయంతో సాగు చేయాలని సూచించారు.

**సబ్సిడీలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి**

పెద్దపల్లి జిల్లాలో ఉద్యాన పంటల విస్తీర్ణాన్ని పెంచడంతో పాటు రైతుల ఆదాయాన్ని గణనీయంగా పెంచడమే ఉద్యానశాఖ లక్ష్యమని జిల్లా ఉద్యానశాఖ అధికారి గడ్డం శ్యామ్ ప్రసాద్ తెలిపారు.ప్రభుత్వం అందిస్తున్న వివిధ రాయితీలు, పథకాలను రైతులు సద్వినియోగం చేసుకుని అధిక దిగుబడులు, మెరుగైన ఆదాయం పొందాలని కోరారు.పథకాల వివరాలు, అర్హతలు, సబ్సిడీలపై మరింత సమాచారం కోసం రైతులు తమ సమీపంలోని ఉద్యానశాఖ అధికారులను హెచ్ ఓ ఎస్ ని సంప్రదించాలని లేదా ఐడిఓసీ , పెద్దపల్లిలోని జిల్లా ఉద్యానశాఖ కార్యాలయాన్ని నేరుగా సంప్రదించాలని జిల్లా ఉద్యానశాఖ అధికారి తెలిపారు

# ఎన్నికల హామీలన్నీ అమలు చేయాలి

-తహశీల్దార్ కార్యాలయం ఎదుట సీపీఎం ధర్నా

తెలంగాణ పత్రిక దమ్మపేట, ఆగస్టు 31





రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటినీ వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సీపీఎం పార్టీ దమ్మపేట మండల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహశీల్దార్ కార్యాలయ టైపిస్టు సుమలతకు అందజేశారు.ధాన డిమాండ్లు రైతులకు రెండు లక్షల రూపాయల రుణమాఫీని సంపూర్ణంగా అమలు చేయాలి. భూమిలేని వ్యవసాయ కూలీలకు ఏటా రూ.12 వేల ఆర్థిక సహాయం అందించాలి. అర్హత కలిగిన ప్రతి కుటుంబంలోని మహిళలకు నెలకు రూ.2,500 చొప్పున ఆర్థిక సహాయం అందించాలి. ఇంటి స్థలం లేని పేదలకు ప్రభుత్వ స్థలాలు కేటాయించి ఇందిరమ్మ ఇళ్లు నిర్మించాలి. అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు మంజూరు చేయాలి. పోడు సాగుదారులకు పట్టా హక్కు పత్రాలు ఇవ్వాలి. పోడు రైతులు సాగు చేస్తున్న పంటలను అటవీశాఖ సిబ్బంది ధ్వంసం చేయడం, పంటలను తొలగించడం వెంటనే నిలిపివేయాలి. ఎన్నికల సమయంలో రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన అన్ని హామీలను తక్షణమే అమలు చేయాలి. ఈ సందర్భంగా సీపీఎం మండల కార్యదర్శి మోరంపూడి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం ఒక్కొక్కటిగా అమలు చేయకుండా కాలయాపన చేయడం సరికాదన్నారు. రైతులు, వ్యవసాయ కూలీలు, మహిళలు, పేదలు, పోడు సాగుదారులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశా రు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు పిట్టల అర్జున్, మాజీ జిల్లా కమిటీ సభ్యుడు దొడ్డా లక్ష్మీనారాయణ, మండల కమిటీ సభ్యులు మోరంపూడి కేశవరావు, కొలికిపోగు శ్రీనివాసరావు, పెనుబల్లి లక్ష్మణరావు, నారపోగు అనిల్‌కుమార్, ఎస్కే జాన్‌పాషా, కూరంగోపి రాజు, సీఐటీయూ మండల కన్వీనర్ మురహరి రఘు, టి.రమేష్‌తో పాటు పలువురు మహిళలు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలి డి.ఎస్.పి డిమాండ్

-బీసీ ఎస్సి ఎస్టీ జాక్ ఆధ్వర్యంలో కలెక్టర్ కు వినతి పత్రం

జగిత్యాల, ఆగస్టు 31 (తెలంగాణ పత్రిక):





జగిత్యాల జిల్లాలో వేల మంది విద్యార్థులకి సంబంధించిన ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు వేల కోట్ల రూపాయలు బకాయిలు ఉన్న కారణంగా ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని జగిత్యాల కలెక్టర్ ప్రజావాణిలో వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీసీ ఎస్సి ఎస్టీ జాక్ జిల్లా అధ్యక్షుడు మనాల కిషన్, ధర్మ సమాజ్ పార్టీ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు దువ్వాక శివ మహారాజ్ ప్రధాన కార్యదర్శి జేడీ జితేందర్ సహాయ కార్యదర్శి గుమ్మల శ్రీను పడాల శ్రీనివాస్ జలజ నాగుల శ్యామ్ సుందర్ రాపర్తి రవి గంగారం డిస్పీ జిల్లా కోశాధికారి ఉపేంద్ర కార్యదర్శి అశోక్ తిరుపతి మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదులను స్వీకరించిన జిల్లా అదనపు కలెక్టర్ బి.ఎస్ లత

-నేత్రదాన పక్షోత్సవాలు సెప్టెంబర్ 25 వరకు కొనసాగుతాయి



జగిత్యాల, ఆగస్టు 31(తెలంగాణ పత్రిక):

ప్రజావాణి అర్జీలపై సమగ్ర విచారణ జరిపి సమస్యలను త్వరగా పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి.ఎస్ లత అదేశించారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్ జిల్లా రెవెన్యూ అధికారి కె.వై ప్రసాద్ ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ బి.ఎస్ లత మాట్లాడుతు అర్జీలను ఎప్పటికప్పుడు పెండింగ్ లో ఉండకుండ పరిష్కరించాలని అధికారులకు సూచించారు. అనంతరం (నేత్రదానం – శ్రేష్ఠ దానం) కార్యక్రమంలో భాగంగా 41వ నేత్రదాన పక్షోత్సవాలు ఆగష్టు 25 నుండి సెప్టెంబర్ 25 వరకు నిర్వహించబడుతయని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం జిల్లా పరిపాలన యంత్రాంగం తరపున నేత్రదానాన్ని ఒక సామాజిక ఉద్యమంగా మార్చాలని మరణానంతరం మన నేత్రాలను దానం చేయడం ద్వారా చూపులేని ఇద్దరు వ్యక్తులు జీవితంలో వెలుగును నింపవచ్చని ఇది మనిషి చేయగల అత్యంత గొప్పధనమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయి అధికారులు మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

# తహసీల్ చౌరస్తాలోని ప్రభుత్వ భూమిలో అంబేద్కర్ మెమోరియల్ ఆడిటోరియం నిర్మించాలి

-ఎస్సీ మోర్చా జగిత్యాల జిల్లా అధ్యక్షుడు నారపాక అశోక్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం



జగిత్యాల, ఆగస్టు 31 (తెలంగాణ పత్రిక):

ప్రభుత్వ స్థలాన్ని ప్రైవేట్ ప్రయోజనాలకు కేటాయిస్తే బీజేపీ ఆధ్వర్యంలో ప్రజా ఉద్యమం తప్పదని జగిత్యాల ఎస్సి మోర్చా అధ్యక్షుడు నారపాక అశోక్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. జగిత్యాల జిల్లా భవిష్యత్ తరాలను దృష్టిలో ఉంచుకుని పట్టణ అభివృద్ధికి పాటు పడాలని కోరారు. ప్రభుత్వ స్థలాన్ని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ మెమోరియల్ మరియు అంబేద్కర్ ఆడిటోరియం నిర్మాణానికి కేటాయించాలని కోరుతూ జగిత్యాల జిల్లా కలెక్టర్‌కు ప్రజావాణిలో వినతిపత్రం సమర్పించారు. తాసిల్ చౌరస్తా పట్టణంలోని అత్యంత కీలకమైన ప్రాంతమని అక్కడ ఇప్పటికే డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం కూడా ఉందని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఒక వర్గానికో ఒక కులానికో పరిమితమైన నాయకుడు కాదని భారత రాజ్యాంగ నిర్మాతగా దేశ ప్రజలందరికీ సమానత్వం స్వేచ్ఛ సామాజిక న్యాయం ప్రజాస్వామ్య హక్కులకు బలమైన పునాది వేసిన మహనీయుడని అంబేద్కర్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో సట్టా రవిరాజ్ బన్న సంజీవ్ దుబ్బ శ్రవణ్ కుమార్ కొత్తూరు అంజి బొల్లం అజయ్ సుద్దాల విజయ్ ఎస్సీ మోర్చా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాల జిల్లా పరిధిలో పోలీస్ యాక్ట్ అమలు

-జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

జగిత్యాల, ఆగస్టు 31 (తెలంగాణ పత్రిక):



శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని పోలీస్ యాక్ట్ 1861 ప్రకారం నెల రోజుల సెప్టెంబర్ 1వ తేది నుండి 30 వరకు జగిత్యాల జిల్లా వ్యాప్తంగా పోలీసు యాక్ట్ అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు. పోలీసు అధికారుల అనుమతి లేకుండ ఎలాంటి ధర్నాలు రాస్తా రోకోలు నిరసనలు ర్యాలిలు పబ్లిక్ మీటింగ్ లు సభలు సమావేశాలు నిర్వహించరదాని నిబంధనలకు విరుద్ధిదంగా డిజే వినియోగించారాదని తెలిపారు. శాతి భద్రతలకు భంగం కలిగించే విధంగా ప్రభుత్వ ఆస్తులకు నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని సూచించారు. జిల్లా ప్రజలు పోలీసులకు సహకరించాలని సూచించారు.

## నేడే జగిత్యాల జిల్లాలో ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య పర్యటన

జగిత్యాల, ఆగస్టు 31(తెలంగాణ పత్రిక):



జగిత్యాల జిల్లాలో సెప్టెంబర్ 1వ తేదీన రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య ఐదుగురు సభ్యులు నీలాదేవి రాంబాబు నాయక్ కొంకటి లక్ష్మీనారాయణ జిల్లా శంకర్ రేణికుంట్ల ప్రవీణ్ జిల్లాలో పర్యటించనున్నారు. మం గళవారం మధ్యాహ్నం జగిత్యాల జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో మధ్యాహ్నం 3:00 గంటలకు సమీక్ష సమా వేశం నిర్వహించనున్నారని తెలిపారు.

## మాజీ ఎంపీటీసీ కుటుంబాన్ని పరామర్శించిన

-కాంగ్రెస్ పార్టీ ముధోల్ నియోజకవర్గ ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే నారాయణ్ రావు పాటిల్



తానూర్:31ఆగస్టు(తెలంగాణ పత్రిక)

మండలంలోని ఎల్వి గ్రామంలో మాజీ ఎంపీటీసీ తండ్రి శంకర్ రావు ఇటీవల మృతి చెందారు. వారి కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే నారాయణ్ రావు పటేల్ పరామర్శించారు.శంకర్ రావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆయన వెంట మండల అధ్యక్షుడు పుండ్లిక్,సదాశివపటేల్,గొవింద్ రావు పటేల్,దేవిదాస్, శ్యామ్ రావు పటేల్, చంద్రకాంత్, మధు పటేల్, శంకర్ చంద్ర, పవార్ సాయినాథ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం కళాకారులకు అండగా ఉంటుంది

-ఎమ్మెల్యే సంజయ్ కుమార్



జగిత్యాల, ఆగస్టు 31(తెలంగాణ పత్రిక):



జగిత్యాల జిల్లా యూట్యూబర్స్ కళాకారుల బోనాల జాతర వర్కింగ్ కమిటీ ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన బోనాల జాతర 2026 కార్యక్రమం విజయవంతం కాగా జగిత్యాలలోని బీఎల్ఎన్ గార్డెన్స్ లో వారి ఆహ్వానం మేరకు బోనాల జాతర విజయోత్సవ వేడుకలకు ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ హాజరై శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గాజంగి నందయ్య కళాకారులూ సింగర్ మల్లిక్ తేజ మల్యాల సతీష్ కుమార్ సేవాదళ్ అధ్యక్షుడు ముకేష్ ఖన్నా జగిత్యాల జిల్లా యూ ట్యూబర్స్ కళాకారుల ఐక్య వేదిక సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# చతుర్థి పూజలందుకున్న గణనాథుడు

-సంకటాలు తొలిగించే సంకష్టహర చతుర్థి

-శ్రావణ మాసం అత్యంత పవిత్రమైనది

మంథని, ఆగస్టు 31 (తెలంగాణ పత్రిక)

శ్రావణ మాసంలో వచ్చిన సంకష్టహర చతుర్థి ఎంతో పవిత్రమైనది. ఈ రోజున ఉపవాసం ఉండి శ్రీ గణనాథుని పూజిస్తే సంకటాలు పెరిగిపోతాయి. సంకష్టహర చతుర్థి సందర్భంగా సోమవారం గణనాథుని ఆలయములో భక్తులు విగ్నేశ్వరుని దర్శించుకున్నారు. దైనందిన జీవితంలో మానవులు ఎదుర్కొంటున్న సమస్యలన్నీ సంకష్టహర చతుర్థి దీక్షతో తొలగిపోతాయని శాస్త్రాలు తెలుపబడింది. ప్రతి మనిషి తన జీవితంలో ఎదుర్కొంటున్న సమస్యలు తీరడానికి సంకష్టహర చతుర్థి రోజున ఉపవాస దీక్ష తీసుకోవడం ఎంతో శ్రేయస్కారం. సంకష్టహర చతుర్థి రోజున శ్రీ విఘ్నేశ్వరుని పూజించి ఆలయంలో 21 ప్రదక్షిణాలు చేసి మోదకులు, ఉండ్రాళ్ళు నైవేద్యంగా సమర్పిస్తే అన్ని సంకటాలు తొలగిపోతాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం. శ్రావణ మాసంలో వచ్చిన చతుర్థి ఎంతో విశిష్టమైనది. మంథని పట్టణంలోని శ్రీ మహా గణపతి దేవాలయంలో సిద్ధి, బుద్ధి సమేతంగా కొలువుతీరిన



గణనాథున్ని సంకష్టహర చతుర్థిని పురస్కరించుకొని సోమవారం భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. గణపతికి ఇష్టమైన చవితి తిథి రోజున నవగ్రహాల్లోని కుజ గ్రహ దోషం పోవాలంటే "ఓం గం గణపతియై నమః " అని స్మరిస్తూ విఘ్నేశ్వరున్ని దర్శించుకుంటే అన్ని సంకటాలు తొలగిపోతాయి. ప్రతి నెలలో పౌర్ణమి తర్వాత వచ్చే చవితి తిథి రోజున సంకష్టహర చతుర్థి వస్తుంది. ఈ రోజున రాత్రి 9. 25 గంటలకు చంద్రోదయం అనంతరం స్వామివారికి పూజ చేసి భోజనం చేయడం ఎంతో శ్రేయస్కారం. ఈ రోజున ఉపవాస దీక్ష స్వీకరిస్తే జీవితంలో ఎదుర్కొంటున్న విఘ్నాలన్ని తొలగిపోతాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం. ఈ సందర్భంగా శ్రీ మహాగణపతి దేవాలయాన్ని ఎంతో అందంగా అలంకరిస్తారు. దేవతలలో మొట్టమొదట పూజించబడే ఎంతో విశిష్టత కలిగిన శ్రీ విఘ్నేశ్వరున్ని పూజించడం వల్ల అన్ని కష్టాలు తొలగిపోయి అంతా శుభం జరుగుతుందనే విశ్వాసంతో సంకష్టహర చతుర్థి దీక్షను స్వీకరిస్తారు. ఈ రోజున విఘ్నేశ్వరునికి ఇష్టమైన గరిక ( దూర్వాలు ) 121 సమర్పించడం అలాగే 121 ఉండ్రాళ్ళు నైవేద్యంగా సమర్పిస్తే విఘ్నేశ్వరునికి ప్రీతిపాత్రలవుతారు అని శాస్త్రాల్లో పేర్కొనబడింది. ఈ రోజున చంద్రోదయం అనంతరం భోజనం చేయడం ఈ దీక్షలో ప్రధానంగా చెప్పుకోవచ్చు. ఆలయములో భక్తుల సౌకర్యార్థం ఆలయ అర్చకులు పల్లి రాము అన్ని రకాల ఏర్పాట్లు చేశారు.

# శాంతిభద్రతల పరిరక్షణకు కార్డన్ సెర్చ్

తానూర్:31ఆగస్టు(తెలంగాణ పత్రిక)

శాంతి భద్రతల పరిరక్షణ కార్డన్ సెర్చ్ నిర్వహిస్తున్నట్లు బైంసా ఏఎస్పి సాయి కిరణ్ తెలిపారు. ఎస్పీ జానకి షర్మిల ఆదేశాలతో మండలంలోని కోలూర్ గ్రామంలో సోమవారం ఉదయం పోలీసుల ఆధ్వర్యంలో కార్డన్ సెర్చ్ నిర్వహించారు. సరైన పత్రాలు లేని 64 ద్విచక్ర వాహనాలు, 4 ఆటోలు, 2 కార్లు, స్వాధీనం చేసుకొని జరిమానా విధించారు. ఈ సందర్భంగా ఏఎస్పీ గ్రామస్తులతో మాట్లాడుతూ సీసీ కెమెరాలు ను ఏర్పాటు చేసుకోవడం ద్వారా నేరాల నియంత్రణకు కట్టడికి వేసేందుకు ఆస్కారం ఉంటుందని అన్నారు. మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దని తల్లిదండ్రులకు



సూచించారు. మద్యం సేవించి సెల్ మాట్లాడుతూ వాహనాలు నడపవద్దని, ప్రతి వాహనదారులు క్షేమంగా ఇంటికి చేరాలని పోలీస్ శాఖ ఆశిస్తుందని అన్నారు. యువత గంజాయి మత్తు పదార్థాలు దూరంగా ఉండాలని అన్నారు. పలు అంశాలపై అవగాహన కల్పించారు.అలాగే రాబోయే నవరాత్రి



ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలని సూచించారు. ఎలాంటి అవాంఛానీయ ఘటనలు జరగకుండా పోలీసులకు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ముధోల్ సిఐ రవీందర్ నాయక్, ఎస్సైలు షేక్ జుబేర్, ప్రదీప్, బిట్లా పెర్సిస్, పోలీస్ సిబ్బంది, సర్పంచ్ మాధవ్ రావ్, పాల్గొన్నారు.

# వస్త్ర వ్యాపార సంఘం నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం

జగిత్యాల,ఆగస్టు 31 (తెలంగాణ పత్రిక):

జగిత్యాల పట్టణ వర్తక సంఘం ఆధ్వర్యంలో జగిత్యాల పట్టణ వస్త్ర వ్యాపార సంఘం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ డీసీసీ అధ్యక్షుడు గాజంగి నందయ్య మున్సిపల్ చైర్పర్సన్ సమిండ్ల వాణి మాజీ మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్, ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు కమతాల శ్రీనివాస్ తాజా మాజీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ జగిత్యాల బీజేపీ భోగ శ్రావణి తదితరులు హాజరై నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు ఆకుబత్తిని శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి సామల నటశేఖర్ నూతనంగా కార్యవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. అధ్యక్షుడు ఆకుబత్తిని శ్రీనివాస్ మాట్లాడుతూ వస్త్ర



వ్యాపారుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని అన్నారు. సంఘ సభ్యులందరినీ కలుపుకొని వస్త్ర వ్యాపార సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. మాజీ మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతిలక్ష్మణ్ మాట్లాడుతూ వస్త్ర వ్యాపారుల సమస్యలను పరిష్కరించేందుకు సంఘం ఐక్యంగా ముందుకు సాగాలని అన్నారు. నూతన కార్యవర్గం వ్యాపారుల సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ సంఘానికి మరింత మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. నూతన కార్యవర్గం లో గౌరవ



అధ్యక్షుడు కస్తూరి శశిధర్ అధ్యక్షుడు ఆకుబత్తిని శ్రీనివాస్ ఉపాధ్యక్షుడు మానుపల్లి శ్రీనివాస్ గుండేటి వెంకట రమణ ప్రధాన కార్యదర్శి సాముల నరేష్ సహాయ కార్యదర్శులు అనుమల్ల శ్రీనివాస్ శిరిపురం నాగభూషణం కోశాధికారి గుండేటి ప్రసాద్ కార్యవర్గ సభ్యులు చౌటపల్లి నరేష్ అలుసు రాంప్రకాశ్ ఎద్దెపల్లి రాజేంద్రప్రసాద్ గట్టు జలేందర్ ఆడెపు శ్రీనివాస్ పీరాల రాంప్రసాద్ గౌరవ సలహాదారులు మంచాల రంగోపాల్ బట్టి శంకర్రావు భోనగిరి రమేష్ అల్లే చంద్రశేఖర్ తదితరులు ఉన్నారు.

# సొంతింటి కలను నెరవేరుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం



-అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తాం.

-మరో విడత ఇందిరమ్మ ఇండ్లు మంజూరుకు సిద్ధంగా ఉన్నాం.

-రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు

పెద్దపల్లి, ప్రతినిధిఆగష్టు 31 ( తెలంగాణ పత్రిక )

సుల్తానాబాద్ పట్టణంలోని 15వ వార్డు పూసాల రంగంపల్లిలో 27, 25, 33 వార్డుల్లో మున్సిపల్ చైర్మన్లు స్థానిక నాయకులతో కలిసి ఇందిరమ్మ ఇండ్లను రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే



చింతకుంట విజయరమణ రావు ప్రారంభించారు ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ.గతంలో ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు పేదలకు ఇందిరమ్మ ఇండ్లను మాట తప్పకుండా మంజూరు చేస్తున్నట్లు వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం రూ.5 లక్షలు ఒక్కో లబ్ధిదారునికి సహాయం అందిస్తున్నట్లు పేదల సొంతింటి కళను నెరవేరుస్తున్నామని తెలిపారు. పెద్దపల్లి పట్టణంలో నిర్మిస్తున్న దాదాపు 370 ఇందిరమ్మ ఇండ్లు దసరా, దీపావళి వరకు ప్రారంభానికి సిద్ధమవుతున్నాయని చెప్పారు. పేద బడుగు



వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, వారికి గూడు నీడ కల్పించాలన్నది ఇందిరమ్మ ప్రభుత్వ ఆశయమన్నారు. ఈ కార్యక్రమంలో సుల్తానాబాద్, పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్లు, వ్యవసాయ మార్కెట్ చైర్మన్లు, సింగిల్ విండో చైర్మన్లు కౌన్సిలర్లు, మున్సిపల్ కమిషనర్లు, పట్టణ కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# లక్ష్యాన్ని నిర్దేశించుకొని పట్టుదలతో సాధించాలి







-ప్రతి అభ్యర్థి ఉద్యోగం సాధించేలా కృషి చేయాలి
-శిక్షణ అవకాశాన్ని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలి
-క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, నిరంతర సాధనతో లక్ష్యాన్ని చేరుకోవాలి
-యువశక్తి పోలీస్ కానిస్టేబుల్ ట్రైనింగ్ తరగతులను పరిశీలించిన కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి, ప్రతినిధి ఆగష్టు 31 ( తెలంగాణ పత్రిక )

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన యూనిఫాం సర్వీసెస్ ఉద్యోగాల భర్తీలో పెద్దపల్లి జిల్లాకు చెందిన అభ్యర్థులు ప్రిలిమినరీ పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి ఉద్యోగాలు సాధించాలనే లక్ష్యంతో ఉచిత శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు.సోమవారం కరీంనగర్‌లోని రేకుర్తి సమీపంలోని కిమ్స్ పి.జి. కళాశాలలో పెద్దపల్లి జిల్లా అభ్యర్థుల కోసం నిర్వహిస్తున్న యువశక్తి పోలీస్ కానిస్టేబుల్ ట్రైనింగ్ తరగతులను జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పరిశీలించారు. ఈ సందర్భంగా శిక్షణ పొందుతున్న అభ్యర్థులతో ప్రత్యేకంగా ముచ్చటించి, శిక్షణ విధానం, బోధన, వసతి, భోజనం తదితర సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ ప్రతి అభ్యర్థి జీవితంలో స్పష్టమైన లక్ష్యాన్ని నిర్దేశించుకొని, దానిని సాధించేందుకు క్రమశిక్షణ, పట్టుదలతో నిరంతరం శ్రమించాలని సూచించారు. జిల్లా యంత్రాంగం కల్పిస్తున్న ఈ ఉచిత శిక్షణ అవకాశాన్ని అభ్యర్థులు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.శిక్షణ కాలంలో ప్రతి రోజును విలువైనదిగా భావించి, ప్రణాళికాబద్ధంగా పరీక్షలకు సిద్ధం కావాలని కలెక్టర్ సూచించారు. చదువుతో పాటు శారీరక దారుఢ్యం, మానసిక స్థైర్యాన్ని పెంపొందించుకోవాలని, పోటీ పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించేలా నిరంతరం సాధన చేయాలని తెలిపారు.శిక్షణ పొందుతున్న ప్రతి ఒక్కరూ ఉద్యోగం సాధించాలనే లక్ష్యంతో కష్టపడి చదవాలి. ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ, పట్టుదల, నిరంతర సాధనతో లక్ష్యాన్ని చేరుకోవాలి. ప్రతి అభ్యర్థి ఉద్యోగం సాధించేలా కృషి చేయాలిని అభ్యర్థులకు దిశానిర్దేశం చేశారు. శిక్షణకు అవసరమైన అన్ని సదుపాయాలను సమర్థవంతంగా అందించాలని సంబంధిత అధికారులు, శిక్షణ నిర్వాహకులకు సూచించారు. అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వసతి, భోజనం, బోధన తదితర అంశాల్లో నాణ్యతను పాటించాలని ఆదేశించారు. యూనిఫాం సర్వీసెస్ ఉద్యోగాలకు ఎంపిక కావడానికి అందుబాటులో ఉన్న ఈ అవకాశాన్ని ప్రతి అభ్యర్థి సద్వినియోగం చేసుకొని, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. పెద్దపల్లి జిల్లా అభ్యర్థుల కోసం కరీంనగర్‌లోని శౌర్య డిఫెన్స్ అకాడమీ ఆధ్వర్యంలో ఈ ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. శిక్షణలో భాగంగా అభ్యర్థులకు ఉచిత వసతి, ఉచిత భోజన సదుపాయాలతో పాటు అనుభవజ్ఞులైన అధ్యాపకులతో నాణ్యమైన శిక్షణ అందిస్తున్నారు. జూలై 27, 2026న ప్రారంభమైన ఈ శిక్షణ కార్యక్రమం మొత్తం 100 రోజుల పాటు కొనసాగనుంది. యూనిఫాం సర్వీసెస్ ఉద్యోగాల ప్రిలిమినరీ పరీక్షలకు అభ్యర్థులను సమర్థవంతంగా సన్నద్ధం చేయడమే శిక్షణ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రస్తుతం 100 మంది బాలికలు, 150 మంది బాలురు కలిపి మొత్తం 250 మంది అభ్యర్థులు శిక్షణ పొందుతున్నారని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మార్కెటింగ్ అధికారి పి. ప్రవీణ్ కుమార్ రెడ్డి, ఎక్స్ సర్వీస్‌మెన్ ఎల్. మహిపాల్ రెడ్డి, శౌర్య డిఫెన్స్ అకాడమీ అధ్యాపకులు, కో-ఆర్డినేటర్లు తదితరులు పాల్గొన్నారు.

# అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి



-ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించిన కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి, ప్రతినిధి ఆగష్టు 31 ( తెలంగాణ పత్రిక )

అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని, ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షఅదనపు కలెక్టర్ బి శ్రీరాముల తో కలిసి కలెక్టరేట్ సమావేశం మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు.ఎలిగేడు మండలం కేంద్రానికి చెందిన రాజవ్వ తన ఇద్దరు కుమారులు తనను పోషించడం లేదని తన సంరక్షణకు చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా జిల్లా సంక్షేమ అధికారిక రాస్తూ సీనియర్ సిటిజన్స్ చట్టం ప్రకారం దరఖాస్తు ఫార్వర్డ్ చేసి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. పెద్దపల్లి పట్టణానికి చెందిన బి రజిత తను ఒకేషనల్ ఏఎన్ఎం పూర్తి చేశానని తనకు ప్రభుత్వ ఆసుపత్రిలో ఖాళీగా ఉన్న ఏఎన్ఎం పోస్టు ఔట్ సోర్సింగ్ ద్వారా ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా సొసైటీకి రాస్తూ అవకాశం మేరకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. కాల్వ శ్రీరాంపూర్ మండలం మీర్జాంపేట గ్రామానికి చెందిన పుల్లూరు పద్మ తనకు వచ్చే ఒంటరి మహిళల పెన్షన్ నిలిపివేశారని తనకు ఒంటరి మహిళ పెన్షన్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా డిఆర్డిఓ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. మంథని మండలం పుట్టపాక గ్రామానికి చెందిన జాతీయ రహదారి నిర్మాణంలో భాగంగా తనకు చెందిన 46 గంటల భూమి పోతుందని, కానీ 47 గుంటలు పోతున్నట్లు రికార్డులలో తప్పుగా నమోదు చేశారని , దీనిని సవరించి తన గుంట భూమి తనకు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు,తదితరులు పాల్గొన్నారు.



# మాలలకు జరిగిన అన్యాయంపై సచివాలయం ముట్టడి

-మాలల హక్కుల పరిరక్షణ కోసం ఐక్యంగా పోరాడుదాం
-గంభీరావుపేట మండల మాల కుల నాయకులు

గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఆగస్టు 31







ఎస్సీ వర్గీకరణలో భాగంగా మాల సామాజిక వర్గానికి విద్యా, ఉద్యోగ అవకాశాల్లో జరుగుతున్న అన్యాయాన్ని సరిదిద్దాలని, ముఖ్యంగా రోస్టర్ పాయింట్లను న్యాయబద్ధంగా సవరించాలని డిమాండ్ చేస్తూ సోమవారం రోజున హైదరాబాద్‌లోని తెలంగాణ రాష్ట్ర సచివాలయాన్ని మాల కుల నాయకులు ముట్టడించారు ఎస్సీ వర్గీకరణ అమలు నేపథ్యంలో మాలలకు విద్యా, ఉద్యోగ నియామకాలలో తీవ్ర అన్యాయం జరుగుతోందని నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. జనాభా ప్రాతిపదికన రాజ్యాంగబద్ధమైన హక్కులకు అనుగుణంగా మాలలకు సరైన ప్రాతినిధ్యం కల్పించాలని, రోస్టర్ పాయింట్ల విషయంలో జరుగుతున్న అన్యాయాన్ని వెంటనే సవరించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు శాంతియుతంగా తమ హక్కుల కోసం సచివాలయం వద్ద నిరసన తెలుపుతున్న మా మాల నాయకులను పోలీసులు అదుపులోకి తీసుకుని గోల్కొండ పోలీస్ స్టేషన్‌కు తరలించడం ఒక హీనమైన చర్యగా అభివర్ణిస్తున్నట్టు తెలిపారు ప్రజాస్వామ్యబద్ధంగా తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు ప్రయత్నిస్తున్న నాయకులను అరెస్ట్ చేయడం అన్యాయమని వారు పేర్కొన్నారు మాలలకు విద్య ఉద్యోగ రంగాలలో న్యాయం జరిగే వరకూ రోస్టర్ పాయింట్లలో జరిగిన అన్యాయాన్ని ప్రభుత్వం సవరించే వరకు ఈ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు మాల హక్కుల పరిరక్షణ కోసం ఐక్యంగా పోరాడుతామని తమకు న్యాయం జరిగే వరకూ వెనక్కి తగ్గబోమని తెలిపారు ఈకార్యక్రమంలో గంభీరావుపేట మండలానికి చెందిన మాల కుల నాయకులు రెడ్డి మల్ల రాజనర్సు, బండ రమేష్ దోసల ఉపేంద్ర నర్మాల మాజీ సర్పంచ్, ఎడబోయిన రాజు, సుదర్శన్ మల్లారెడ్డిపేట నవీన్, దేవరాజు, సాగర్, అంజి, నరేష్ రాజు నరేష్ తదితరులు పాల్గొన్నారు

## నర్మాల గ్రామంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ



గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఆగస్టు 31

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం నర్మాల గ్రామంలో సోమవారం రోజున ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని గ్రామ పంచాయతీ ఆవరణలో నిర్వహించారు ఇట్టి కార్యక్రమంలో తహసీల్దారు మారుతి రెడ్డి ఆర్ఐ సత్యనారాయణ జిపిఓ ప్రభాకర్ కార్యదర్శి రుతువార్ స్థానిక సర్పంచ్ అర్చన ఉప సర్పంచ్ సుదర్శన్ వార్డు సభ్యులు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నిమ్మల తిరుపతి గౌడ్ గ్రామంలోని కాంగ్రెస్ బిఆర్ఎస్ బిజెపి నాయకులు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## జిల్లా పరిధిలో పోలీస్ యాక్ట్ అమలు జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే



రాజన్న సిరిసిల్ల, ఆగస్టు,31, తెలంగాణ పత్రిక.

శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని పోలీస్ యాక్ట్ 1861 ప్రకారం నెల రోజుల (సెప్టెంబర్ 1వ తేది నుండి 30 తేదీ వరకు) పాటు జిల్లా వ్యాప్తంగా పోలీసు యాక్ట్ అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే తెలిపారు.దీని ప్రకారం పోలీసు అధికారుల అనుమతి లేకుండా ఎలాంటి ధర్నాలు, రాస్తారోకోలు, నిరసనలు,ర్యాలిలు,పబ్లిక్ మీటింగ్ లు, సభలు , సమావేశాలు నిర్వహించరదాని, నిబంధనలకు విరుద్దిదంగా డి.జే వినియోగించారాదని తెలిపారు.శాతిభద్రతలకు భంగం కలిగించే విధంగా, ప్రభుత్వ ఆస్తులకు నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని సూచించారు.కాబట్టి జిల్లా ప్రజలు పోలీసు వారికి ఇట్టి విషయంలో సహకరించాలని శాంతిభద్రతల పరిరక్షణకు నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని సూచించారు.

## ప్రజావాణి లో 4 అర్జీలు



తానూర్:31ఆగస్టు(తెలంగాణ పత్రిక)

సమస్యలు పరిష్కారం కోసం ప్రజావాణిలో దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీవో శ్రీధర్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో 4 అర్జీలు వచ్చాయన్నారు. రెవెన్యూ సమస్యలపైనే 4 దరఖాస్తులు అందినట్లు తెలిపారు.

## గ్రామాల్లో భూ సర్వేపై గ్రామసభ

ముధోల్:31ఆగస్టు(తెలంగాణ పత్రిక)




రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి కార్యక్రమంలో భాగంగా సోమవారం మండలం లోని ఆయా గ్రామాల్లో తహసిల్దార్ శ్రీలత ఆధ్వర్యంలో భూముల సర్వే పై గ్రామ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలోని జలాల్పూర్, గూడూర్, గోవిందా పూర్, చందాపూర్ ,కారేగాం, ఎడ్ బిడ్, వెంకటాపూర్ గ్రామాల పరిధిలోని భూముల సర్వే కొరకు ప్రభుత్వం ఎన్నిక చేయడం జరిగిందన్నారు. భూముల రీ సర్వేలో సమగ్ర వివరాలను ఎలాంటి లోటుపాట్లు లేకుండా పకడ్బందీగా నమోదు చేసేందుకు రైతులు సహకరించాలన్నారు భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం ఉంటుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ సర్వేయర్ గంగా నరసయ్య, రెవెన్యూ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ పటేల్, సర్పంచులు మైత్రి నారాయణ, రామ్ చందర్ రెడ్డి, శ్రావణి గంగ శేఖర్ తోపాటు రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు

## ప్రజావాణి దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇస్తూ సమస్యలను పరిష్కరించాలి

**-డి.ఆర్. ఓ. వి. రవి కుమార్.**

తెలంగాణ పత్రిక ములుగు జిల్లా ప్రతినిధి ఆగస్ట్ 31:




ప్రజావాణి కార్యక్రమంలో అర్జిదారులు సమర్పించిన దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇస్తూ, సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని డి.ఆర్. ఓ. వి. రవి కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ (ఐ డి ఓ సి) సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో డి.ఆర్. ఓ. వి. రవి కుమార్ ఫిర్యాదుదారుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 33 దరఖాస్తులు అందగా, వాటిలో భూ సమస్యలకు సంబంధించి 14, ఇందిరమ్మ ఇండ్లకు 04, పెన్షన్లకు 02, ఇతర శాఖలకు సంబంధించినవి 13 దరఖాస్తులు ఉన్నాయి. ఈ సందర్భంగా డి.ఆర్. ఓ. వి. రవి కుమార్ మాట్లాడుతూ, ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత శాఖల అధికారులకు పంపించడం జరిగిందని తెలిపారు. ప్రజావాణిలో అందిన ప్రతి దరఖాస్తుకు అధికారులు ప్రాధాన్యతనిస్తూ, నిర్ణీత గడువులోపు సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణికి అనూహ్య స్పందన

**-12 అర్జీలను స్వీకరించిన అధికారులు**




ముధోల్:31ఆగస్టు(తెలంగాణ పత్రిక)

ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించేందుకు నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్ర మానికి అనూహ్య స్పందన లభించింది. సోమవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో చేపట్టిన ప్రజావాణిలో 12 అర్జీలు వచ్చినట్లు ఎంపీడీవో లవ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ.. మండల కేంద్రంతో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లో నెలకొన్న సమస్యలను ప్రజలు రాత పూర్వకంగా అధికారుల దృష్టికి తీసుకువచ్చి వినతిపత్రాలు సమర్పించాలన్నారు. భూ సమస్యలు, పింఛన్లు,రేషన్ కార్డులు, ఇళ్ల స్థలా లు, విద్యుత్, తాగునీరు, రహదా రులు తదితర సమస్యలను ప్రజా వాణిలో దరఖాస్తు చేసుకున్నట్ల యితే ఫిర్యాదును పరిశీలించి నిబంధనల ప్రకారం పరిష్కరించేం దుకు చర్యలు తీసుకునేందుకు అధికారులు కృషి చేస్తారన్నారు. ప్రజలు తమ సమస్యలను ప్రజావా ణి ద్వారా తెలియజేసి ప్రభుత్వ సేవలను సద్వినియోగం చేసుకోవా లని ఎంపీడీవో కోరారు. ఈ కార్యక్ర మంలో ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ శాసనసభ అంచనాల కమిటి చైర్మెన్గా భాధ్యతలు స్వీకరించిన ఎమ్మెల్యే కోరం కనకయ్య

**-ప్రజా అవసరాలు, రాష్ట్రాభివృద్ధి, ప్రభుత్వ నిధుల సద్వినియోగమే లక్ష్యం-ఎమ్మెల్యే కనకయ్య**

తెలంగాణ పత్రిక, ఇల్లందు ఆర్సీ(ఆగస్టు31):






తెలంగాణ రాష్ట్ర శాసనసభ అంచనాల కమిటీ చైర్మెన్గా అసెంబ్లీ కార్యాలయం నందు ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య సోమవారం భాధ్యతలు స్వీకరించారు. అనంతరం అంచనాల కమిటీ చైర్మన్ హోదాలో కోరం కనకయ్య అధ్యక్షతన తొలిసమావేశం ఘనంగా నిర్వహించబడింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథులుగా అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్, శాసనమండలి చైర్మన్, వైస్ ఛైర్మన్ గుత్తా సుఖేందర్రెడ్డి, బండా ప్రకాశ్ తదితరులు హాజరై కమిటీసభ్యులకు దిశానిర్దేశం చేశారు. రాష్ట్ర అభివృద్ధికి అవసరమైన నిధుల కేటాయింపులు, వివిధశాఖల పనితీరు, ప్రభుత్వ అంచనాలు వ్యయాలపై సమగ్రంగా చర్చించి ప్రజలకు మరింత మెరుగైన పాలన, అభివృద్ధి ఫలాలు అందేలా తీసుకోవాల్సిన చర్యలపై సమావేశంలో చర్చించినట్లు ఎమ్మెల్యే ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశంలో అంచనాల కమిటి సభ్యులు, సహచర ఎమ్మెల్యేలు పైడి రాకేష్ రెడ్డి, సుదీర్ రెడ్డి, ఎమ్మెల్సీ యదవరెడ్డి, శాసనసభ, శాసనమండలి ప్రధాన అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పశు బీమా క్లైమ్పై రైతు బొంగు మల్లేశం ఆవేదన


Citizen Copy
GOVERNMENT OF TELANGANA
Rajanna Sircilla District Prajavani Acknowledgment
Grievance ID:
Grievance Date:
Citizen Name:
Mobile No.:
Gist of Grievance: పశు బీమా క్లెయిమ్ పరిష్కారం గురించి
Your Grievance has been forwarded to the Rajanna Sircilla Mines and Geology - Rajanna Sircilla for resolution. Kindly note the Grievance ID for further reference.
This is a system-generated receipt. No signature required.

**-శ్రీనిధి అధికారుల నిర్లక్ష్యం వలన 5 ఏళ్లుగా పరిష్కారం లేకపోవడంతో కలెక్టర్కు వినతి పత్రం అందజేత**

గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఆగస్టు 31

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం నర్మాల గ్రామానికి చెందిన రైతు బొంగు మల్లేశం యాదవ్ పశు బీమా క్లైమ్ విషయంలో తీవ్ర అన్యాయం జరుగుతోందని ఆరోపిస్తూ జిల్లా కలెక్టర్కు వినతి పత్రం సమర్పించారు వివరాల్లోకి వెళితే... 2018 డిసెంబర్ 5న శ్రీనిధి ద్వారా రూ.54,900 లోన్ తీసుకున్న మల్లేశం, అందులో భాగంగా పశు బీమా కోసం రూ 3,375, సభ్యురాలి బీమా కోసం రూ.1,525 చెల్లించినట్లు తెలిపారు (సిఎ సిసి ఏపీఎం



శ్రీనిధి మేనేజర్ ఆర్ ఎం), లు లోన్ మంజూరు సమయంలో పశువు మరణిస్తే బీమా క్లైమ్ ద్వారా అప్పు మాఫీ అవుతుందని అధికారులు హామీ ఇచ్చారని మల్లేశం పేర్కొన్నారు అయితే, ఆయన పశువు 2021 సెప్టెంబర్ 25న మరణించగా, సంబంధిత ధ్రువపత్రాలు, ఫోటోలు, ట్యాగ్ నంబర్ (యుఐఐసి ఎన్ ఎన్) సహా పూర్తి పత్రాలు అప్పటి ప్రస్తుత అధికారులకు సమర్పించినప్పటికీ, ఇప్పటివరకు క్లైమ్ పరిష్కారం జరగలేదని వాపోయారు గత ఐదు సంవత్సరాలుగా పలుమార్లు అధికారులను సంప్రదించినప్పటికీ నిర్లక్ష్యపు సమాధానాలతో కాలయాపన చేస్తున్నారని, పైగా తాము చూపిస్తున్న పశువు సరైనది కాదని ఆరోపిస్తూ తప్పుదారి పట్టిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. క్లైమ్ పరిష్కరిస్తామని చెప్పి అప్పు మొత్తాన్ని బలవంతంగా వసూలు చేసుకున్నారని ఆరోపించారు లోన్ అవసరం



లేదని చెప్పినా టార్గెట్ కోసం బలవంతంగా లోన్ మంజూరు చేసి, తరువాత బీమా ప్రయోజనం అందించకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారని మల్లేశం తెలిపారు ఈ నేపథ్యంలో విషయం పై సమగ్ర విచారణ జరిపించి తగిన న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్ను మల్లేశం కోరారు

# ఎఫ్ఎఫ్ఎస్ యాప్తో ఎరువుల బుకింగ్ సులభం

**-మండల వ్యవసాయ అధికారి డాక్టర్ దాసరి నవ్య**

**-48 గంటల్లో ఎరువులు పొందే అవకాశం..**

**అన్ని కేటగిరీల రైతులకు అవకాశం**

మంథని, 31 ఆగస్టు (తెలంగాణ పత్రిక) :

ఎరువుల పంపిణీని పారదర్శకంగా, సులభతరం చేసేందుకు కేంద్ర వ్యవసాయ శాఖ అందుబాటులోకి తెచ్చిన ఎఫ్ఎఫ్ఎస్ యాప్ ద్వారా రైతులు తమకు అవసరమైన అన్ని రకాల ఎరువులను ముందస్తుగా నమోదు చేసుకోవచ్చని మంథని మండల వ్యవసాయ అధికారి డాక్టర్ దాసరి నవ్య తెలిపారు. నమోదు చేసుకున్న రైతులకు 48 గంటల్లో ఎరువులు అందేలా వ్యవస్థను అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. పట్టాదారు రైతులతో పాటు మరణించిన పట్టాదారుల వారసత్వం నమోదు కాని భూములను సాగు చేస్తున్న రైతులు, కౌలు రైతులు, అటవీ హక్కుల పట్టాలు కలిగిన వారు, పోడు భూములు, దేవాదాయ శాఖ భూములు, ప్రభుత్వ, సంస్థలు, సామాజిక భూములు సాగు




చేస్తున్న రైతులు కూడా ఈ విధానం ద్వారా ఎరువులు పొందవచ్చని తెలిపారు. ఆధార్, ఫోన్ నంబర్ ధ్రువీకరణ అనంతరం భూమి వివరాలు నమోదు చేసేటప్పుడు సంబంధిత కేటగిరీని ఎంపిక చేసుకోవాలని సూచించారు. రెవెన్యూ రికార్డుల్లో భూమి ఉన్న రైతులు, చట్టపరమైన వారసులు, యజమానులుగా ఉండి భూమి వివరాలు రెవెన్యూ రికార్డుల్లో నవీకరించబడని రైతులు తమ వివరాలను నమోదు చేసుకోవచ్చన్నారు. భూమి వివరాలు నమోదు కాని రైతులు 'భూమిని జోడించు' ఎంపిక ద్వారా సాగు చేస్తున్న భూమి సర్వే నంబర్, విస్తీర్ణాన్ని నమోదు చేస్తే సంబంధిత వ్యవసాయ అధికారి పరిశీలనకు వెళ్తుందని తెలిపారు. అధికారి ఆమోదం పొందిన తర్వాత ఎరువులను నమోదు చేసుకుని పొందవచ్చన్నారు. రైతులకు ఎఫ్ఎఫ్ఎస్ యాప్ ద్వారా ఎరువులు నమోదు చేసుకోవడంలో ఇబ్బందులు లేకుండా వ్యవసాయ విస్తరణ అధికారులు, మండల వ్యవసాయ అధికారులు, ఎరువుల విక్రయదారులు సహకరిస్తున్నారని తెలిపారు. జిల్లాలో ఎరువుల నిల్వలు, సరఫరా, పంపిణీపై వ్యవసాయ శాఖ నిరంతరం పర్యవేక్షిస్తోందని, రైతులు ఎరువుల లభ్యతపై ఆందోళన చెందాల్సిన అవసరం లేదని డాక్టర్ దాసరి నవ్య పేర్కొన్నారు.

# కార్మికుల శ్రమతోనే అందరికీ ఆరోగ్యం



**-పరిశుభ్రంగా ఉంచడంలో పారిశుధ్య కార్మికుల పాత్ర గొప్పది**

**-రూ.50 లక్షలతో కంపోస్టింగ్ షెడ్ నిర్మాణానికి శ్రీకారం..**

**-పారిశ్యుద్ధ కార్మికులను ప్రోత్సహించాలి..**

**-కౌన్సిలర్లు అందరూ అభివృద్ధి వైపు దృష్టి సారించాలి..**

**-ప్రజలకు అధికారులు, ప్రజా ప్రతినిధులు బాధ్యతాయుతంగా ఉండాలి.**

**-రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు**

పెద్దపల్లి, ప్రతినిధి ఆగష్టు 31 (తెలంగాణ పత్రిక )

పెద్దపల్లి మున్సిపల్ కార్యాలయంలో రూ. 50 లక్షల నిధులతో పెద్దపల్లి మండలం రాఘవాపూర్ వద్ద నూతనంగా నిర్మించబోయే కంపోస్టింగ్ షెడ్ కు రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు శంకుస్థాపన చేసి అనంతరం మున్సిపల్ పారిశ్యుద్ధ కార్మికులకు దుస్తులు పంపిణీ చేసి వన మహోత్సవంలో బాగంగా మొక్కలను పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ పెద్దపల్లి



మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన కౌన్సిల్ సాధారణ సమావేశంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే విజయరమణ రావు ముఖ్య అతిథిగా పాల్గొని అధికారులకుపట్టణ కౌన్సిలర్లకు పెద్దపల్లి పట్టణ అభివృద్ధి పట్ల పలు సూచనలు చేశారు. పారిశుధ్య కార్మికులు పనిచేయని పక్షంలో పరిసరాలన్ని అపరిశుభ్రంగా మారుతాయన్నారు. కార్మికుల శ్రమ ఎంతో కష్టతరమైందన్నారు. పట్టణాన్ని నిరంతరం పరిశుభ్రంగా ఉంచుతూ, ప్రజల ఆరోగ్య పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తున్న పారిశుధ్య కార్మికుల శ్రమ వెలకట్టలేనిదని పారిశుధ్య కార్మికుల పట్ల సమాజంలో గౌరవభావం పెంపొందాలని, ప్రభుత్వం వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తుందన్నారు. పెద్దపల్లి పట్టణానికి సంబందించి రాఘవపూర్ గ్రామంలో డంపింగ్ యార్డ్ వద్ద స్టేట్ ఫైనాన్స్ కమిషన్ (ఎస్ ఎఫ్ సీ ) నిధుల ద్వారా రూ.50 లక్షలతో డి.ఆర్.సి.సి ఏ కంపోస్టింగ్ షెడ్ నిర్మాణం కోసం టెండర్లు పూర్తి చేసుకొని సోమవారం రోజున నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసుకోవడం జరిగిందని అలాగే రాబోయే ఆరు మాసాల్లో అట్టి నిర్మాణాన్ని ప్రారంభించుకునేలా మున్సిపల్ కమిషనర్ మున్సిపల్ చైర్మన్ ప్రత్యేక చొరవ తీసుకోవాలని సూచనలు చేయడం జరిగిందని తెలిపారు. రూ.5 లక్షల ఆర్థిక సహాయం



అందించి పేదల సొంతింటి కళను నెరవేర్చడానికి రాష్ట ప్రభుత్వం కాంగ్రెస్ సర్కార్ ఇందిరమ్మ ఇండ్లును మంజూరు చేస్తుందని ఆ పథకంలో బాగంగా పెద్దపల్లి పట్టణంలో నిర్మాణం పూర్తి అయిన ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభించుకోవడం జరిగింది అని అన్నారు. రానున్న రోజుల్లో రెండో విడుత ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని తెలిపారు. అలాగే అర్హులైన ఆర్పీలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. పెద్దపల్లి పట్టణంలో ఇప్పటి వరకే చాలా అభివృద్ధి పనులను పూర్తి చేసుకున్నామని పట్టణ ప్రజల సహకారంతో జెండా చౌరస్తా నుండి మసీద్ చౌరస్తా వరకు రోడ్డు వెడల్పు పనులు చేయడం జరుగుతుందని దసరా వరకు రోడ్డు పనులు పూర్తి చేస్తామని అభివృద్ధి కోసం ప్రజలు పూర్తి స్థాయిలో సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్ కౌన్సిలర్లు, మున్సిపల్ కమిషనర్, సంబంధిత అధికారులుమున్సిపల్ సిబ్బంది, ఆర్పీలు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలుతదితరులు పాల్గొన్నారు.

# అర్జీలు త్వరితగతిన పరిష్కరించాలి

-జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్
-ఐడీఓసీలో 162 దరఖాస్తుల రాక
-సిరిసిల్ల, వేములవాడ రెవెన్యూ డివిజన్ కార్యాలయాలకు కలిపి 08

రాజన్న సిరిసిల్ల, ఆగస్టు,31, తెలంగాణ పత్రిక.




ప్రజావాణిలో ప్రజలు సమర్పించే అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం(ఐడీఓసీ) లోని ఆడిటోరియంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు.అధికారులు బాధ్యతగా వ్యవహరించి ప్రజావాణి దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ప్రజావాణికి మొత్తం 162 దరఖాస్తులు వచ్చాయి. వాటిని సంబంధిత శాఖల అధికారులకు అందజేసి.. పరిష్కరించాలని ఆదేశించారు. సిరిసిల్ల ఆర్డీఓ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో 04 దరఖాస్తులు రాగా, ఆయా శాఖల అధికారులకు అందజేసి.. పరిష్కరించాలని ఆదేశించారు. అలాగే వేములవాడ ఆర్డీఓ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో 04 దరఖాస్తులు రాగా, ఆయా శాఖల అధికారులకు అందజేసి పరిష్కరించాలని ఆదేశించారు.

**మండలాల్లో స్వీకరణ..**

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా జిల్లాలోని అన్ని మండలాల్లోని ఎంపీడీఓ కార్యాలయాల్లో సోమవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ప్రజావాణి ఎంపీడీఓలు నిర్వహించి.. ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. మండలాల వారీగా దరఖాస్తులు వివరాలు..బోయినపల్లి ఎంపీడీఓ కార్యాలయానికి 07, చందుర్తి మండలం 0, ఇల్లంతకుంట మండలం 08, గంభీరావుపేట మండలం 10, కోనరావుపేట మండలం 08, ముస్తాబాద్ మండలం 20, రుద్రంగి మండలం 0, తంగళ్లపల్లి మండలం 12, వీర్నపల్లి మండలం 07, వేములవాడ అర్బన్ మండలం 06, వేములవాడ రూరల్ మండలం 04, ఎల్లారెడ్డిపేట ఎంపీడీఓ కార్యాలయానికి 08 చొప్పున వచ్చాయి.ఐడీఓసీ ప్రజావాణిలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, జిల్లా రెవెన్యూ అధికారి జయశ్రీ, జడ్పీ సీఈవో వెంకట మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

# నిలిచిపోయిన డబల్ బెడ్ రూమ్ ఇండ్లను నిర్మించి నిరుపేదలకు ఇవ్వాలి

-సిపిఐ మండల కార్యదర్శి విటల్ గౌడ్ ప్రజావాణిలో ఫిర్యాదు.

కోటగిరి తెలంగాణ పత్రిక ఆగస్టు 31.




కోటగిరి మండల కేంద్రంలో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో కోటగిరి ప్రజావాణిలో నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు నిర్మించి పంపిణీ చేయాలని ప్రజావాణిలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి విట్టల్ గౌడ్ మాట్లాడుతూ..... కోటగిరి మండల కేంద్రంలో పాలిటెక్నికల్ కాలేజీ దగ్గర గత ప్రభుత్వంలో 2023 లో 6. 4 కోట్లతో 120 ఇల్లు నిర్మాణం చేపట్టారు. స్థానిక ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి శంకుస్థాపన చేసి కాంట్రాక్టర్లకు అప్పచెప్పడం జరిగిందన్నారు. సదర్ కాంట్రాక్టర్ పనులు ప్రారంభించి నిధులు లేక మధ్యలోనే వదిలేసి వెళ్లిపోయారు దానివలన సొంతింటి కలలను నిరుపేదలు కలలుగా మిగిలిపోయాన్నారు. లక్షల ప్రజా ధనంతో నిర్మించిన డబల్ బెడ్ రూమ్ ఇళ్లను మధ్యలోనే వదిలేయడం వలన శిథిలవస్థకు చేరుతుందని,పేద ప్రజల కిరాయి ఇళ్లల్లో నివసిస్తూ ఇబ్బందులకు గురి అవుతున్నారు స్వంత స్థలాలు లేక పేద ప్రజలు ఎంతోమంది ఉన్నారని వారి కోసం అయినా ప్రభుత్వం వెంటనే స్పందించి ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి చొరవ తీసుకొని నిలిచిపోయిన నిర్మాణ పనులను వెంటనే పూర్తి చేసి గ్రామంలో ఉన్న నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు పంపిణీ చేయాలని సిపిఐ డిమాండ్ చేశారు.లేని ఏడల దశలవారీగా ఉద్యమాలు చేపడతామని హెచ్చరిస్తున్నాం అని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల నాయకులు నల్లగంగాధర్ రవి సాయిలు రాజయ్య తదితరులు పాల్గొన్నారు

# భీమేశ్వర సన్నిధిలో భక్తజన సంద్రం





-క్యూలైన్లలో స్వయంగా నిలిచి ఏర్పాట్లను పర్యవేక్షించిన డీఈవో, ఈఈ!

వేములవాడ, ఆగస్టు,31, తెలంగాణ పత్రిక.

రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ రాజరాజేశ్వర స్వామి వారి అనుబంధ ఆలయం భీమేశ్వర స్వామి సన్నిధి మూడో సోమవారం సందర్భంగా భక్తులతో పోటెత్తింది. పవిత్ర దినాన్ని పురస్కరించుకుని తెల్లవారుజాము నుంచే భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చి స్వామివారి దర్శనానికి బారులు తీరారు.భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని, దేవస్థానం డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (డీఈవో) నవీన్ కుమార్, ఈఈ రాజేష్ క్షేత్రస్థాయిలో ఆలయ ఏర్పాట్లను స్వయంగా పర్యవేక్షించారు.పర్యవేక్షణలోని ముఖ్య అంశాలు. దర్శన ఏర్పాట్లు క్యూలైన్లు సాధారణ భక్తులతో పాటు శీఘ్ర దర్శనం, అతి శీఘ్ర దర్శనం క్యూ లైన్లలో తోపులాటలు జరగకుండా, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సాఫీగా సాగేలా పర్యవేక్షించారు.ఆర్జిత సేవలు , మొక్కులు: భీమేశ్వరాలయంలో అత్యంత విశిష్టమైన కోడె మొక్కుల ప్రాంగణం, అద్దె కోడెల విభాగం, నిత్య అభిషేక మండపాలను పరిశీలించి భక్తులకు వేగంగా సేవలు అందేలా చూశారు.కౌంటర్లు చెక్‌పోస్టులు టికెట్ జారీ కేంద్రాలు, చెక్‌పోస్టుల వద్ద రద్దీ పెరగకుండా సిబ్బందిని అప్రమత్తం చేసి సేవలందించేలా చర్యలు తీసుకున్నారు.భక్తులతో ప్రత్యక్ష సంభాషణ: క్యూలైన్లలో వేచి ఉన్న భక్తులను అధికారులే స్వయంగా పలకరించి, దర్శనం మరియు సేవల నిర్వహణలో ఏవైనా సమస్యలు ఉన్నాయా అని వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఎస్పీఎఫ్, హోంగార్డు సిబ్బందికి ఆదేశాలు భక్తుల రద్దీ నియంత్రణలో నిరంతరం అప్రమత్తంగా వ్యవహరించాలని, ముఖ్యంగా వృద్ధులు, మహిళలు, చిన్నారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన రక్షణ కల్పిస్తూ సమన్వయంతో విధులు నిర్వర్తించాలని ఎస్పీఎఫ్ పోలీస్ సిబ్బందికి, హోంగార్డులకు అధికారులు స్పష్టమైన సూచనలు జారీ చేశారు.ఈ పర్యవేక్షణ కార్యక్రమంలో ఆలయ పర్యవేక్షకులు శ్రీనివాస్ శర్మ, శివ సాయి, సీనియర్ అసిస్టెంట్ వంశీ మోహన్ శర్మ, ఎస్పీఎఫ్ సిబ్బంది మరియు ఆలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

# రాజుపేటలో మెగా రక్తదాన శిబిరం

మంగపేట, ఆగస్టు31:(తెలంగాణ పత్రిక)




మంగపేట మండలం రాజుపేట రైతు వేదికలో సోమవారం నేస్తం సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఏటూరునాగారం ప్రభుత్వ రక్త నిల్వ కేంద్రం సిబ్బంది పాల్గొని రక్తదాతల నుంచి రక్తాన్ని సేకరించారు. శిబిరంలో అధిక సంఖ్యలో రక్తదాతలు పాల్గొని స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. రక్తదానం చేసిన వారికి మంగపేట మండల శ్రేయద ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పండ్లు పంపిణీ చేశారు.శిబిరం ఏర్పాటుకు తుమ్మల బెనర్జీ, కొమరం డాక్టర్ సుమతి మోహన్, బొప్పన జ్యోతి, యెల్లబోయిన రాకేష్ ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా నేస్తం సేవా ట్రస్ట్ నిర్వాహకులు అమీర్ మాట్లాడుతూ.. రక్తదానం చేయడం ద్వారా ఆపదలో ఉన్న వారి ప్రాణాలను కాపాడవచ్చని తెలిపారు.కార్యక్రమానికి శ్రీరామకృష్ణ సేవా ట్రస్ట్ చైర్మన్, బీఆర్ఎస్ యువజన జిల్లా నాయకులు బాడిశ నాగరమేష్ హాజరయ్యారు. శ్రేయద ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు గొప్ప సమ్మారావు, ప్రధాన కార్యదర్శి చెంచయ్య, ఏటూరునాగారం రక్త నిల్వ కేంద్రం సిబ్బంది నిర్మల, మురళి, వైష్ణవ్, అటెండర్ సంపత్, జైభీమ్ రామ్మోహన్, యువజన సభ్యులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశం



ముధోల్:31ఆగస్టు(తెలంగాణ పత్రిక)

ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా సొంతింటి కలను సాకారం అవుతుంద ని సర్పంచ్ రావుల లావణ్య-శ్రీనివాస్ అన్నారు. సోమవారం మండలంలోని ఆష్ట గ్రామంలో ఎడ్ల వందన- పెంటన్న దంపతులు నూతన గృహ కార్యక్రమానికి సర్పంచ్ ముఖ్య అతిథిగా హాజరై రిబ్బన్ కటింగ్ చేశారు.ఈ సందర్భంగా మాట్లాడు తూ.. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేద, మధ్యతరగతి కుటుంబాలకు సొంతింటి కల నెరవేరుతోందన్నారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సావిత్రి కోటయ్య, వార్డు సభ్యులు సురేష్, చిన్నన్న, ఈజీఎస్ సిబ్బంది రాజేశ్వర్,యువ నాయకులు లోలం మురళి, నాయకులు అనిల్,దిగంబర్, ఎస్కే మీనాజ్, సాయన్న, లక్ష్మణ్, తదితర పాల్గొన్నారు.

## శ్రీహిత కళ్యాణ్ కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

-లయన్స్ జోన్ చైర్మన్ సీతాలే రమేష్ ఆధ్వర్యంలో.



పోతంగల్ తెలంగాణ పత్రిక ఆగష్టు 31.



పోతంగల్ మండలంలోని హెగ్డోలి గ్రామానికి చెందిన శ్రీహిత కళ్యాణ్ దంపతుల కుమార్తె మహాన్వీ (పాపకు) గుండెకి సంబంధిన వ్యాధి రావడంతో రెండు ఆపరేషన్ లు అవసరం ఉన్నదున ,ప్రస్తుత ఆపరేషన్ కొరకు సుమారు 15 లక్షల రూపాయలు ఖర్చు ఉండటంతో దాతల సహాయం కొరకు ఆరేషన్ చేసుకొనుటకు ఆర్థిక స్థోమత లేక చాలా కఠినమైన పరిస్థితుల్లో వారి కుటుంబం ఉన్నందున గ్రామస్తులందరూ కలసి లైన్స్ జోన్ చైర్మన్ సితాలే రమేష్ కు సమాచారం అందించగా అతను 2 రోజులో 50,వేల రూపాయలు అతని వాట్సాప్ స్టేటస్ ద్వారా జమచేసి వారి కుటుంబానికి అందజేయడం జరిగింది. లిరమేష్ తో పాటు మా కుటుంబానికి సహాయం చేసినవారికి మా కుటుంబం తరుపున చాలా రుణపడి ఉంటామని తెలుపుతూ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు ధూమ్యాలు అర్జున్ పటేల్ ముభారత్ నగర్ మంగళ విశ్వనాథ్ కిరణ్ సుధాకర్ రెడ్డి లక్ష్మణ్ సుకృత్ మరియు గ్రామ ప్రజలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## కళాశాలకు తక్షణమే ప్రహరీ గోడ నిర్మించాలి

-ఏఐపీయూఎస్ జిల్లా కార్యదర్శి పరమేశ్

ముధోల్:31ఆగస్టు(తెలంగాణ పత్రిక)



మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల చుట్టూ ప్రహరీ గోడను నిర్మించాలని సోమవారం బైంసా సబ్ కలెక్టర్ అజ్మీర సంకేత్ కుమార్ కు ఏఐపీయూఎస్ జిల్లా కార్యదర్శి పరమేశ్ వినతి పత్రాన్ని అందజేశారు. వెంటనే ప్రహరీ గోడకు నిధులు మంజూరు చేసి అధికారు లు తక్షణమే పనులను ప్రారంభిం చాలన్నారు. ప్రహరి గోడ లేకపో వడంతో విద్యార్థులు అధ్యాపకులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటు న్నారని సబ్ కలెక్టర్ దృష్టికి తీసు కెళ్లారు. సెలవు దినాల్లో కళాశాల ప్రాంగణంలో అసాంఘిక కార్యకలా పాలకు చేస్తున్నారన్నారు. వెంటనే ప్రహరీ గోడను నిర్మించాలని కోరారు

## మనవడి అన్నప్రాశన వేడుక.. గోదా రంగనాయక స్వామి సన్నిధిలో ఆధ్యాత్మిక వాతావరణం



**మంథని, ఆగస్టు 31 ( తెలంగాణ పత్రిక ):** జీవితంలో ఎన్నో మధుర జ్ఞాపకాలు ఉంటాయి. అందులో కుటుంబంలో కొత్తగా అడుగుపెట్టిన చిన్నారి తొలిసారిగా అన్నం స్వీకరించే అన్నప్రాశన వేడుక ప్రతి కుటుంబానికీ ఒక అపురూపమైన, ఆనందకరమైన సందర్భం. ముత్తారం మండలం ఖమ్మంపల్లికి చెందిన కొడారి మల్లేష్ యాదవ్ కుటుంబంలో మనవడి అన్నప్రాశన మహోత్సవాన్ని రామగిరి మండలం లద్నపూర్‌లోని శ్రీ గోదా రంగనాయక స్వామి దేవాలయంలో సోమవారం భక్తిశ్రద్ధలతో, కుటుంబ సభ్యులు, బంధుమిత్రుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం, దేవాలయ పురోహితుడు చిన్నారికి సంప్రదాయబద్ధంగా అన్నప్రాశన చేయించారు. కుటుంబ సంప్రదాయాలను పాటిస్తూ, చిన్నారి తొలిసారిగా అన్నం స్వీకరించిన ఆ మధుర క్షణాలు కుటుంబ సభ్యులను ఆనందంలో ముంచెత్తాయి. చిన్నారి ఆరోగ్యంగా, ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఎదిగి ఉన్నత స్థాయికి చేరుకోవాలని అందరూ స్వామివారిని ప్రార్థించారు. ఈ శుభకార్యక్రమంలో చిన్నారి తల్లి తొట్ల రమ్యశ్రీ, తండ్రీ సంపత్ ప్రేమాభిమానాలతో తమ కుమారుడికి అన్నప్రాశన చేయించారు. చిన్నారి తాత కొడారి మల్లేష్ యాదవ్, అమ్మమ్మ రాజమణి, అలాగే మేనమామ రక్షిత్ కుమార్, అబ్బాయి తరఫు తల్లిదండ్రులు, తొట్ల బంగారక్క రాజయ్య, పెద్దనాన్న రవి కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు.

## శక్తి వద్దు.. పాలిటెక్నిక్ విద్యను కాపాడాలి

**-15వ రోజు భోజన విరామ నిరసనలో ఉద్యోగుల నినాదాలు**

**-GO 97ను రద్దు చేసే వరకు శాంతియుత ఉద్యమం కొనసాగిస్తాం**

**నంగునూరు, ఆగస్టు 31(తెలంగాణ పత్రిక):**



పాలిటెక్నిక్ లను స్కిల్ యూనివర్సిటీలో విలీనం చేయడాన్ని వ్యతిరేకిస్తూ రాష్ట్ర స్థాయి పాలిటెక్నిక్ ఉద్యోగుల ఐక్య కార్యాచరణ సమితి పిలుపు మేరకు సిద్దిపేట జిల్లా రాజగోపాలపేట ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఉద్యోగులు సోమవారం 15వ రోజు భోజన విరామ నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. కళాశాల ప్రాంగణంలో ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొని ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

**పాలిటెక్నిక్ విద్యకు ప్రత్యేకత ఉంది**

పాలిటెక్నిక్ లను స్కిల్ యూనివర్సిటీలో విలీనం చేయడం వల్ల నాణ్యమైన పాలిటెక్నిక్ ఇంజినీరింగ్ విద్యకు విఘాతం కలిగే ప్రమాదం ఉందని ఉద్యోగులు ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యంగా పేద, మధ్యతరగతి కుటుంబాల విద్యార్థులకు తక్కువ ఖర్చుతో సాంకేతిక విద్యను అందిస్తున్న పాలిటెక్నిక్ విద్యా వ్యవస్థ దెబ్బతింటే ఉన్నత విద్యా అవకాశాలు సన్నగిల్లే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. పాలిటెక్నిక్ విద్య ద్వారా అనేక మంది విద్యార్థులు సాంకేతిక నైపుణ్యాలను సాధించి ఇంజినీరింగ్ సహా ఉన్నత విద్యను అభ్యసిస్తూ వివిధ రంగాల్లో ఉన్నత స్థాయికి చేరుతున్నారని ఉద్యోగులు వివరించారు. ఈ విద్యా వ్యవస్థను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందే తప్ప, ఇతర వ్యవస్థలో విలీనం చేసి దాని ప్రత్యేకతను దెబ్బ తీయకూడదని అభిప్రాయ పడ్డారు.

**హై లెవెల్ కమిటీకి వాస్తవ పరిస్థితులు వివరించాం**

నిరసన కార్యక్రమంలో తెలంగాణ పాలిటెక్నిక్ ఐక్య కార్యాచరణ సమితి సహాయ అధ్యక్షుడు బూరం అభినవ్ మాట్లాడుతూ ఇటీవల ప్రభుత్వం నియమించిన హై లెవెల్ కమిటీతో జరిగిన సమావేశ వివరాలను ఉద్యోగులకు తెలియజేశారు. పాలిటెక్నిక్‌ల ప్రస్తుత స్థితిగతులు, వాటి ద్వారా పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులకు అందుతున్న ఇంజినీరింగ్ విద్యా అవకాశాలు, పాలిటెక్నిక్ విద్యను అభ్యసించి వివిధ రంగాల్లో ఉన్నత స్థాయికి చేరుకున్న వారి వివరాలను కమిటీ సభ్యులకు సమగ్రంగా వివరించినట్లు తెలిపారు. పాలిటెక్నిక్‌లను స్కిల్ యూనివర్సిటీలో విలీనం చేయడం వల్ల కలిగే నష్టాలు, విద్యార్థుల్లో నెలకొన్న భయాందోళనలు, పాలిటెక్నిక్ విద్య యొక్క ప్రాధాన్యతను కమిటీ దృష్టికి తీసుకెళ్లినట్లు ఆయన పేర్కొన్నారు.

**GO 97 రద్దు చేసే వరకు ఉద్యమం**

రాష్ట్ర స్థాయి ఐక్య కార్యాచరణ సమితి పిలుపు మేరకు ప్రభుత్వం +గా 97ను రద్దు చేసే వరకు అన్ని పాలిటెక్నిక్ కళాశాలల్లో శాంతియుతంగా నిరసన కార్యక్రమాలను కొనసాగించాలని నిర్ణయించినట్లు బూరం అభినవ్ తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం తమ డిమాండ్లను సానుకూలంగా పరిశీలించాలని ఆయన కోరారు. ప్రభుత్వం పాలిటెక్నిక్ విద్యా వ్యవస్థను పరిరక్షించడంతో పాటు, విద్యార్థులకు నాణ్యమైన సాంకేతిక విద్య అందేలా చర్యలు తీసుకోవాలని ఉద్యోగులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పాతూరి శ్రీనివాస రెడ్డి, రామకృష్ణ, రాజమౌళి, విజయ్ కుమార్, కవిత, జ్యోతి, వైదేహి, సంతోష్, నవీన్, కమల్ అహ్మద్, మంజుల, వాణి, భాగ్యలక్ష్మి, బాలమణి తదితర కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

# కుల వివక్షను అరికట్టాలి.. లేదంటే పోరాటమే

**-ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఆదేశాలను అధికారులు బేఖాతరు చేస్తున్నారని ఆరోపణ..**

**-సమస్యలు పరిష్కరించకపోతే ఉద్యమాలు ఉధృతం చేస్తామని హెచ్చరిక**

**-కుల వివక్షపై ఆల్ సంఘాల ఐక్య వేదిక ఆగ్రహం**




**పెద్దపల్లి,ప్రతినిధి ఆగస్టు 31 ( తెలంగాణ పత్రిక )** జిల్లాలో ఎస్సీ, ఎస్టీ వర్గాలపై కుల వివక్ష కొనసాగుతున్నా జిల్లా అధికారులు, పోలీసు యంత్రాంగం పట్టించుకోవడం లేదని ఆల్ సంఘాల ఐక్య వేదిక నాయకులు ఆరోపించారు. గత కొన్నేళ్లుగా ఎస్సీ, ఎస్టీలకు సంబంధించిన సమస్యలు పరిష్కారం కాకుండా పేరుకుపోతున్నాయని, అధికారులు సకాలంలో స్పందించకపోవడంతో బాధితుల్లో న్యాయంపై నమ్మకం సన్నగిల్లుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు అధికారుల తీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఆదేశాలను సైతం జిల్లా అధికారులు పట్టించుకోవడం లేదని నాయకులు ఆరోపించారు. జిల్లాలో కులాన్ని బట్టి న్యాయం జరిగే పరిస్థితులు నెలకొన్నాయని, ఇది సహజ న్యాయ సూత్రాలకు, రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులకు విరుద్ధమని పేర్కొన్నారు. పంచాయతీరాజ్‌తో పాటు ఇతర ప్రభుత్వ శాఖల్లో ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులపై వివక్ష కొనసాగుతోందని ఆరోపించారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల విషయంలో పోలీసు యంత్రాంగం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని నాయకులు విమర్శించారు. బాధితులు ఫిర్యాదులు చేసినప్పటికీ సకాలంలో ఎఫ్ఐఆర్‌లు నమోదు చేయడం లేదని, కేసులు నమోదు చేసిన అనంతరం కూడా వాటిని నీరుగార్చే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. "ఎస్సీ, ఎస్టీ కేసులు నమోదు చేసినా ప్రయోజనం లేదనే భావన బాధితుల్లో ఏర్పడుతోందని, కేసులపై కఠిన చర్యలు తీసుకుంటేనే కుల వివక్షకు అడ్డుకట్ట వేయగలం" అని అన్నారు. జూలై 18న నిర్వహించిన ఎస్సీ, ఎస్టీ కమిషన్ రివ్యూ సమావేశంలో బాధితులు సమర్పించిన పలు దరఖాస్తులు ఇప్పటికీ పరిష్కారానికి నోచుకోలేదని తెలిపారు. కమిషన్ సూచనలు, ఆదేశాలు ఉన్నప్పటికీ అధికారులు స్పందించకపోవడం బాధాకరమన్నారు. నిట్టూరు పాఠశాల ఘటనపై సమగ్ర విచారణకు డిమాండ్ చేసారు. గత కొన్ని సంవత్సరాలుగా జిల్లాలో కుల వివక్షకు సంబంధించిన ఫిర్యాదులు, సమస్యలు పెరుగుతున్నా అధికారులు వాటిపై తగిన స్థాయిలో స్పందించడం లేదని విమర్శించారు. పోలీసు, జిల్లా యంత్రాంగం తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాలని కోరారు. రాఘవాపూర్ గ్రామ కార్యదర్శి టి. రవీందర్‌కు మూడు ఇంక్రిమెంట్లు నిలుపుదల చేయడం సమంజసం కాదని నాయకులు పేర్కొన్నారు. అకారణంగా సస్పెన్షన్‌కు గురైన ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులపై తక్షణమే విచారణ జరిపి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. జిల్లాలో కుల వివక్ష, ఎస్సీ, ఎస్టీలపై దాడులు, అట్రాసిటీ కేసుల విషయంలో అధికారుల నిర్లక్ష్యం కొనసాగితే ఆల్ సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని నాయకులు హెచ్చరించారు. మొదట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఆందోళనలు చేపడతామని, అవసరమైతే కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమాన్ని నిర్వహిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో ఆలిండియా అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మధు, జాతీయ ఉపాధ్యక్షుడు మామిడిపల్లి బాపయ్య, పెద్దపల్లి మాజీ ప్రజాప్రతినిధి కుక్క అశోక్‌తో పాటు పలువురు ఎస్సీ, ఎస్టీ సంఘాల నాయకులు, ప్రతినిధులు పాల్గొన్నారు.

# గణితంపై పట్టు సాధించేందుకే రాష్ట్ర స్థాయి సైన్స్ మేళా

**-సైన్స్ మేళాను తిలకించిన అధికారులు**





**ముధోల్:31ఆగస్టు(తెలంగాణ పత్రిక)** గణితంపై పట్టు సాధించేందుకే రాష్ట్ర స్థాయి సైన్స్,విజ్ఞాన, సాంస్కృతిక మేళా ద్వారా విద్యార్థుల ప్రతిభ బయటకు తీసేందుకు మండల కేంద్రంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ ఉన్నత పాఠశాలలో రాష్ట్రస్థాయి సైన్స్ మేళా రెండవ రోజు కన్నుల పండుగ కొనసాగింది.విద్యార్థులు తమ ప్రతిభను చాటుతూ నూతన ఆవిష్కరణలు, సృజనాత్మక నమూనాలను ప్రదర్శించారు. ఈ మేళాలో శిశు వర్గ, బాల వర్గ, కిశోర వర్గాలకు చెందిన విద్యార్థుల సైన్స్, గణిత ప్రదర్శనలు, నూతన ఆవిష్కరణలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. విద్యార్థులు రూపొందించిన వివిధ శాస్త్రీయ నమూనాలు, గణిత నమూనాలు, ప్రయోగాత్మక ప్రదర్శనలు సందర్శకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. రాష్ట్రంలోని 8 విభాగాల నుంచి సుమారు 500 మంది విద్యార్థులు, ఉపాధ్యాయులు ఈ మేళాలో పాల్గొన్నారు. విద్యార్థులు తమ ప్రదర్శనల ఉద్దేశం, తయారీ విధానం, ఉపయోగాలు తదితర అంశాలను న్యాయ నిర్ణేతలకు వివరించారు. దీంతో ముఖ్యఅతిథిగా మండల విద్యాధికారి గోపిడి రమణారెడ్డి, ప్రదర్శనలను పరిశీలించేందుకు వివిధ ప్రభుత్వ,ప్రైవేటు కళాశాలలు,పాఠశాలల నుంచి విచ్చేసిన న్యాయ నిర్ణేతలను ఘనంగా శాలువాతో నిర్వాహకులు సన్మానించారు. న్యాయ నిర్ణేతలు ఒక్కో ప్రదర్శనను పరిశీలించి, విద్యార్థులతో మాట్లాడి వారి ఆలోచనలు, ప్రయోగాల విధానం, శాస్త్రీయ ప్రాముఖ్యతను తెలుసుకున్నారు. విద్యార్థులు ఉత్సాహంగా తమ ప్రాజెక్టుల గురించి వివరించడం మేళాలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం, గణితంపై ఆసక్తి, సృజనాత్మకత, పరిశోధనా తత్వం, నూతన ఆలోచనా విధానాన్ని పెంపొందించేందుకు ఇటువంటి మేళాలు ఎంతగానో దోహదపడతాయని నిర్వాహకులు పేర్కొన్నారు.

# విబి-జి-రామ్-జి పనులపై సర్పంచ్ సమావేశం నిర్వహణ



**తెలంగాణ పత్రిక, ఆగస్టు 31, దమ్మపేట** దమ్మపేట గ్రామ పంచాయతీ కార్యాలయంలో సోమవారం సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబు అధ్యక్షతన విబి-జి-రామ్-జి పనుల సమావేశాన్ని టెక్నికల్ అసిస్టెంట్ బాలస్వామి నిర్వహించారు. దమ్మపేట గ్రామపంచాయతీ పరిధిలో మొత్తం 1876 జాబ్ కార్డులు నమోదు కాగా 1218 కార్డులు ఆక్టివ్ గా ఉన్నాయని ఇందులో 574 మంది మాత్రమే పనులు చేస్తున్న వారు ఉన్నారని, జూలై 01 వ తేదీ నుండి కేవలం 87 మంది మాత్రమే పని చేశారని తెలియజేశారు. దమ్మపేట గ్రామ పంచాయతీకి ఉన్న జాబు కార్డుల సంఖ్య ప్రకారం సంవత్సరంకు మూడు కోట్ల రూపాయల పైచిలుకు బడ్జెట్ గా వికసిత్ భారత్ - గ్యారెంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ అజీవిక మిషన్ పథకం లో పంచాయతీ గ్రామ సభ ద్వారా తీర్మానం చేసి మండల పరిషత్ కు పంపి 365 రకాల పనులు చేసి ఉపాధి హామీ కార్డు ఉన్న వారు తీసుకోవచ్చున్నారు. జూలై 01 నుండి ఉపాధి హామీ కూలీల పని దినాల పెంపు 100 రోజుల నుండి 125 రోజులకు పెంచారు అని, ఉపాధి కూలీ రోజుకు రూ. 308/- వస్తాయి అన్నారు. ఒక జాబ్ కార్డు హోల్డర్ 2 లక్షల రూపాయల వరకు పనులు చేసుకునే అవకాశం ఈ పథకం ద్వారా ఉంది అన్నారు. ఎవరైతే కొత్త కార్డు కావాల్సిన వారు 18 సంవత్సరాలు నిండి బ్యాంక్ అకౌంట్, రేషన్ కార్డు ఉండి, నైపుణ్యం లేని శారీరక శ్రమ చేయకల్గే వారు అర్హులు అని, అప్లికేషన్ ఫారం తమ వద్ద లభిస్తుందని తెలియజేశారు. రానున్న మూడు సంవత్సరాల కాలం కు 10 కోట్ల బడ్జెట్ గాను నాలుగు కోట్ల రూపాయలు మెటీరియల్ పోయినప్పటికీని ఆరు కోట్ల రూపాయలు ఉపాధి కూలీలకు వెళ్ళే విధంగా ప్రణాళికలు రూపొందించుకోవాలని పాలకవర్గ సభ్యులకు టెక్నికల్ అసిస్టెంట్ కే. బాలస్వామి తెలియజేశారు. దమ్మపేట మండలంలో గ్రౌండ్ వాటర్ తక్కువగా ఉండి రాష్ట్రంలోనే ప్రమాదకరమైన మండలాల్లో ఒకటిగా ఉన్నందున వర్షాలు లేకపోయి కరువు వస్తున్న నేపథ్యంలో వర్షపు నీరును ఒడిసి పట్టి, గ్రౌండ్ వాటర్ లెవెల్ పెంచుకునే విధంగా చర్యలు చేపట్టుకుంటే భవిష్యత్ తరాలకు మంచిగా ఉంటదని సర్పంచ్ ప్రగడాల రమాదేవి తెలియజేశారు. గ్రామీణ ప్రాంతాల్లో శాశ్వత మౌలిక వసతుల కల్పన, నీటి భద్రత, జీవనోపాధి అభివృద్ధితో పాటు విపరీత వాతావరణ పరిస్థితులను ఎదుర్కొనే ప్రత్యేక పనులను ఈ పథకంలో ఉన్న పనుల ద్వారా చేయవచ్చు అన్నారు. ఈ పథకంలో ఉపాధి హామీ కార్డు ఉండి వ్యక్తిగత పనులతో పాటు, గ్రామానికి ఉపయోగపడే కమ్యూనిటీ పనులు కూడా చేసుకోవచ్చు అన్నారు. బీసీ,ఓసి సన్నకారు రైతులు ఎవరికైతే కుటుంబంలో భార్యా, భర్తలు కలిపి 5 ఎకరాలు లోపు ఉండి ఉపాధి కార్డు ఉన్న వ్యక్తులు వ్యవసాయ చెరువులు నిర్మించుకునే అవకాశం ఈ పథకంలో ఉంది అన్నారు. ఈ సమావేశంలో కార్యదర్శి బండి అనంత్ కుమార్, వార్డు సభ్యులు పానుగంటి లక్ష్మణ్ గౌడ్, దారా రాము, రూపా రాంబాబు, బత్తుల సాయి, చిన్నశెట్టి నాగలక్ష్మి, గ్రామస్తులు రొయ్యల కుమార్, చిన్నశెట్టి మధు తదితరులు ఉన్నారు.



# మంథని అభివృద్ధిపై మంత్రి శ్రీధర్ బాబు ప్రత్యేక దృష్టి

**-9 కోట్లతో అంతర్గత సీసీ రోడ్లు.. 15 కోట్లతో రోడ్డు విస్తరణ, డ్రైనేజీ పనులు**

**మంథని, ఆగస్టు 31 (తెలంగాణ పత్రిక) :**





మంథని పట్టణ అభివృద్ధిపై రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించారు. పట్టణంలో రోడ్లు, డ్రైనేజీలు, ప్రధాన రహదారుల విస్తరణ, సెంట్రల్ లైటింగ్ తదితర మౌలిక వసతుల అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా వినాయక టెంపుల్ నుంచి ఎరుకల గూడెం వరకు, వినాయక టెంపుల్ నుంచి తమ్మిచెరువు కట్ట వరకు సీసీ రోడ్ల, డ్రైనేజీ నిర్మాణ పనులు చేపట్టారు. మంథని పట్టణంలోని వివిధ వార్డుల్లో అంతర్గత సీసీ రోడ్ల అభివృద్ధికి సుమారు రూ.9 కోట్లు కేటాయించి ఆగస్టు 19న పనులకు శంకుస్థాపన చేశారు. బ్రిడ్జి రోడ్డు నుంచి బస్ డిపో వరకు రోడ్డు విస్తరణ, డ్రైనేజీ నిర్మాణానికి రూ.15 కోట్లతో పనులు చేపట్టేందుకు చర్యలు ప్రారంభించారు. గాంధీచౌక్--అంబేద్కర్ చౌక్ రోడ్డు విస్తరణ, సెంట్రల్ లైటింగ్, అంబేద్కర్ చౌక్--ముత్యాలమ్మ ఆలయం వరకు రోడ్డు విస్తరణ, క్యాంప్ ఆఫీస్ రోడ్డు అభివృద్ధి పనులకు కూడా నిధులు కేటాయించారు. మంథని నియోజకవర్గంలో గత రెండున్నరేళ్లలో సుమారు రూ.800 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు నిధులు కేటాయించినట్లు ఆగస్టు 19న జరిగిన కార్యక్రమంలో మంత్రి శ్రీధర్ బాబు, ఇతర మంత్రులు వెల్లడించారు. ఇటీవల రూ.164 కోట్లకు పైగా విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు జరిగాయి. మంథని డిపో నుంచి డిగ్రీ కళాశాల వరకు రహదారి అభివృద్ధికి రూ.21 కోట్లు కేటాయించారు. నియోజకవర్గంలోని పలు మండలాల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణానికి రూ.5.25 కోట్ల నిధులు మంజూరయ్యాయి. కాంట్రాక్టర్ కూడా పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటిస్తున్నారని ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉండగా, వినాయక టెంపుల్ నుండి ఎరుకల గూడెం, వినాయక టెంపుల్ నుండి తమ్మిచెరువు కట్ట మార్గాల్లో జరుగుతున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులను మంథని మున్సిపల్ చైర్మన్ ఒడ్నాల శ్రీనివాస్, వైస్ చైర్మన్ ముస్కుల సయేందర్ రెడ్డి, కౌన్సిలర్లు పెంటరి రాజు, ఎల్లంకి వంశీ లు సోమవారం పరిశీలించారు. పనుల నాణ్యత, పురోగతిని పరిశీలించి నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. పట్టణంలో రోడ్లు, డ్రైనేజీలు, లైటింగ్ తదితర మౌలిక వసతుల అభివృద్ధి పనులు పూర్తయితే పట్టణ రూపురేఖలు మారనున్నాయని స్థానికులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# వైభవపేతంగా పోచమ్మ బోనాల ఉత్సవాలు

**-అంబరాన్నంటిన సంబరాలు.. భక్తిశ్రద్ధలతో పోచమ్మ తల్లికి బోనాల సమర్పణ**

**ఆత్మకూర్: ఆగస్టు 31, (తెలంగాణ పత్రిక):**



శ్రావణ మాసాన్ని పురస్కరించుకుని దామెర మండలంలోని పసరగొండ గ్రామంలో పోచమ్మ తల్లి బోనాల ఉత్సవాలను అత్యంత భక్తిశ్రద్ధలతో, సాంప్రదాయబద్ధంగా వైభవంగా నిర్వహించారు. అమ్మవారి నామస్మరణతో గ్రామం మార్మోగగా, భక్తుల సందడితో పసరగొండలో ఆధ్యాత్మిక శోభ వెల్లివిరిసింది. మహిళా భక్తులు నూతన వస్త్రధారణతో, తలపై బోనాలను అలంకరించుకుని మంగళవాయిద్యాల నడుమ ఊరేగింపుగా పోచమ్మ ఆలయానికి చేరుకున్నారు. అమ్మవారికి బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు, నైవేద్యాలు నిర్వహించారు. ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని, గ్రామంలో సుఖశాంతులు నెలకొనాలని పోచమ్మ తల్లిని ప్రార్థించారు. ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన ఫలహారం బండి వేడుకలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. సంప్రదాయ పద్ధతుల్లో నిర్వహించిన పూజా కార్యక్రమాలు, భక్తుల జయజయధ్వానాలు, మంగళవాయిద్యాలు, మహిళల భక్తి గీతాలతో గ్రామమంతా పండుగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో నాగూర్ల వెంకటేశ్వర్లు, ఎండి బాబు మియా, చిరు గజ్జి విష్ణు తదితరులు పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నాగూర్ల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. పోచమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో, పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. మన పూర్వీకుల నుంచి వస్తున్న ఆధ్యాత్మిక, సాంస్కృతిక సంప్రదాయాలను కొనసాగించడం ద్వారా సమాజంలో ఐక్యత, భక్తిభావం మరింత బలపడుతుందన్నారు. శ్రావణ మాసంలో అమ్మవారిని భక్తిశ్రద్ధలతో కొలవడం ఆనవాయితీగా వస్తోందని, గ్రామ ప్రజల ఐక్యతకు, ఆధ్యాత్మిక విశ్వాసాలకు ప్రతీకగా పోచమ్మ బోనాల ఉత్సవాలు నిలుస్తున్నాయని పేర్కొన్నారు.

# కాంగ్రెస్ వెయ్యి రోజుల వైఫల్య పాలనపై బీఆర్ఎస్ సమరభేరి

**మంగపేట,ఆగస్టు,31(తెలంగాణ పత్రిక)**





కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు సెప్టెంబర్ 2 నుంచి 8వ తేదీ వరకు నిర్వహించనున్న నిరసన కార్యక్రమాలను విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జ్ బడే నాగజ్యోతి, ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు పిలుపు మేరకు సోమవారం మంగపేట మండలంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. మండల పార్టీ మాజీ అధ్యక్షులు కుడుముల లక్ష్మీ నారాయణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కుడుముల లక్ష్మీ నారాయణ మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీలు, 420 హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయలేదని విమర్శించారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రతి గడపకు తీసుకెళ్లి ప్రజలకు వివరించాలని కార్యకర్తలకు సూచించారు. సెప్టెంబర్ 2 నుంచి 8వ తేదీ వరకు మండలంలోని ప్రతి గ్రామంలో నిరసన కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించి ప్రజా సమస్యలు, హామీల అమలుపై ప్రభుత్వాన్ని ప్రశ్నించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మండల పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి గుండేటి రాజుయాదవ్, మల్లూరు దేవస్థాన మాజీ చైర్మన్ నూతిలకంటి ముకుందం, జిల్లా సీనియర్ నాయకులు చిలకమర్రి రాజేందర్, పప్పు వెంకటరెడ్డి, చీకుర్తి సుధాకర్, చల్లగురుగుల తిరుపతి, యాదండ్ల రాజయ్య, దంతనపల్లి నరేందర్, అయూబ్, ఇంతేహాస్ భుట్టు, గ్రామ కమిటీ మాజీ అధ్యక్షులు నూనె లింగయ్య, ఉడుగుల శ్రీనివాస్ యాదవ్, రావుల రమణ, రొడ్డ సుదర్శన్, శ్రీను, సహకార సంఘం సంచాలకులు అచ్చ సత్యనారాయణ, మండల మహిళా మాజీ అధ్యక్షురాలు గోస్కుల లక్ష్మి, కాటూరి సుగుణ, జెట్టి లక్ష్మి, యువజన నాయకులు కేక్కం జగదీష్, రవి, భాస్కర్, సామాజిక మాధ్యమ కార్యకర్తలు బీసా సాంబయ్య, గుడివాడ శ్రీహరి, కుమార్ స్వామి, జాడి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# రాఖీ పండుగ నాడే ఆదివాసీ బిడ్డకు ఘోరం: నిందితుడిని కఠినంగా శిక్షించాలి

**-జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కురిమెళ్ళ శంకర్ డిమాండ్**

**కొత్తగూడెం ఆగస్టు 31 తెలంగాణ పత్రిక**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ములకలపల్లి మండలం చౌటుపల్లి గ్రామానికి చెందిన ఆదివాసీ బిడ్డ ఊకే శిరీషపై దారుణంగా మానభంగం చేసి, హత్య చేసిన నిందితుడిని రాష్ట్ర ప్రభుత్వం రక్షించే ప్రయత్నాలను మానుకోవాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కురిమెళ్ళ శంకర్ డిమాండ్ చేశారు. సోదరభావానికి ప్రతీకగా జరుపుకునే రక్షాబంధన్ రోజే ఒక ఆదివాసీ ఆడబిడ్డకు రక్షణ కరువవ్వడం తీవ్ర విచారకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాష్ట్రంలో దళిత, ఆదివాసీ, బీసీ ఆడబిడ్డలపై రోజురోజుకూ అగత్యాలు పెరుగుతున్నా ముఖ్యమంత్రి నిర్లక్ష్య వైఖరి వహించడం సరికాదన్నారు. బాధితురాలి కుటుంబానికి తక్షణమే న్యాయం చేయాలని, ఘటనకు పాల్పడిన నిందితుడిని చట్టపరంగా కఠినంగా శిక్షించాలని కోరారు. భవిష్యత్తులో రాష్ట్రంలో ఇలాంటి దారుణాలు పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

## పెద్దమ్మ తల్లి ఆలయానికి రాతి దర్వాజా బహూకరణ

**-తమ తల్లిదండ్రులు భాష బోయిన కొమురమ్మ సమ్మయ్య ల జ్ఞాపకార్థం**

**-దాత భాషబోయిన సాగర్ ఆత్మకూరు మాజీ రైతు కోఆర్డినేటర్**

**ఆత్మకూరు ఆగస్టు 31: (తెలంగాణ పత్రిక):**

ఆదివారం ఆత్మకూరు మండల కేంద్రంలోని పెద్దమ్మ తల్లి ఆలయానికి రాతి దర్వాజా నిర్మించారు. రాతి దర్వాజా దాత ఆత్మకూరు మాజీ రైతు కోఆర్డినేటర్ భాష బోయిన సాగర్. తమ తల్లిదండ్రులు కీర్తిశేషులు భాష బోయిన కొమరమ్మ -సమ్మయ్యల జ్ఞాపకార్థం బహూకరించారు .కార్యక్రమంలో ఆత్మకూరు ఉప సర్పంచ్ భాష బోయిన పైడి ,భాష బోయిన స్వరూప- సాగర్, భాషా బోయిన శ్రీజ -రాజు, భాషా బోయిన సింధూజ- రమణ ,భాషా బోయిన శ్వేత -ఆర్య, భయ్యా బాబు , గుండె బోయిన రజిత- కుమార్, బగ్గి అశోక్ గుండెబోయిన రఘుపతి తదితరులు దంపతుల తో సహా పాల్గొన్నారు.

## మిర్యాలగూడ బీఆర్ఎస్ పార్టీ లో 3వ వార్డు నుండి భారీగా చేరికలు



**మిర్యాలగూడ ప్రతినిధి// ఆగస్టు 31:(తెలంగాణ పత్రిక):-**

మిర్యాలగూడ పట్టణంలోని 3వ వార్డుకు చెందిన ఖలీల్ తన అనుచరులు, మద్దతుదారులతో కలిసి ఈరోజు మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు ఆధ్వర్యంలో భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు మరియు ఎడవెల్లి శ్రీనివాస్ రెడ్డి మరియు అన్నబీమోజు నాగార్జున చారి డ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఎండి. ఇలియాస్ ఖాన్ ఖలీల్‌తో పాటు ఆయన అనుచరులకు గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. బీఆర్ఎస్ పార్టీ సిద్ధాంతాలు, ప్రజా సంక్షేమం కోసం పార్టీ చేసిన అభివృద్ధి కార్యక్రమాల పట్ల ఆకర్షితులై పార్టీలో చేరుతున్నట్లు ఖలీల్ తెలిపారు. రానున్న రోజుల్లో పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ సమిష్టిగా కృషి చేయాలని నల్లమోతు భాస్కర్ రావు సూచించారు. 3వ వార్డులో బీఆర్ఎస్ పార్టీకి మరింత ప్రజాదరణ తీసుకురావడంతో పాటు ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని నూతనంగా పార్టీలో చేరిన నాయకులు, కార్యకర్తలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ఖలీల్ అనుచరులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఖర్గే సభ అనంతరం శుద్ధీకరణపై ఫిర్యాదు



**ముథోల్:31ఆగస్టు(తెలంగాణ పత్రిక)**

కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే సభ అనంతరం హల్ద్వానీలోని రామలీలా మైదానంలో నిర్వహించినట్లు ఆరోపణలు ఉన్న శుద్ధీకరణ కార్యక్రమంపై సమగ్ర దర్యాప్తు చేయాలని టీపీసీసీ ఎస్సీ విభాగం డిమాండ్ చేసింది. ఈ కార్యక్రమాన్ని సమర్థించినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఉత్తరాఖండ్ బీజేపీ అధ్యక్షుడు మహేంద్ర భట్ పాత్రపైనా విచారణ జరపాలని కోరింది. కుల వివక్ష, అంటరానితనానికి సంబంధించిన అంశాలు తేలితే ఎస్సీ, ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టం కింద కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని ముథోల్ ఎస్సై బిట్ల పెర్సిస్ కు డిమాండ్ చేసింది.ఈ కార్యక్రమం లో జిల్లా ప్రధాన కార్యదర్శి పోతన్న యాదవ్, సెక్రటరీ బాసీర్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు విశ్వంబర్, మండల అధ్యక్షులు కిష్టయ్య, మాజీ ఎంపీపీ అఫ్రోజ్ ఖాన్, మాజీ ఎంపిటిసి మగ్దమ్, మాజీ సర్పంచ్ లు సాయినాథ్, గౌతమ్,నాయకులు సంజు, సామీ, దర్మేందర్,జావీద్,అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## ఇబ్రహీంపూర్ గ్రామంలో మల్లారెడ్డి హాస్పిటల్ మెడికల్ క్యాంప్




చేగుంట ఆగస్టు 31( తెలంగాణ పత్రిక) న్యూస్

చేగంట మండల్ ఇబ్రహీంపూర్ గ్రామంలో మల్లారెడ్డి హాస్పిటల్ వారు నిర్వహించిన మెడికల్ క్యాంపు లో భాగంగా ఫ్రీగా బిపి షుగర్ టెస్ట్ లు కంటి చెకప్ దగ్గు దమ్ము కీళ్ల నొప్పులు చిన్నపిల్లలకు మరియు లేడీస్ ప్రాబ్లం చూసి చెకప్ చేసి కావలసిన మెడిసిన్ ఫ్రీగా ఇవ్వడం జరిగింది ఇట్టి ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపూర్ గ్రామ సర్పంచ్ మరియు ఉప సర్పంచ్ వార్డు సభ్యులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## జర్మన్ టెక్నాలజీతో త్రాగునీటి ట్యాంకుల యంత్రాలతో పరిశుభ్రత

-ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి...



తెలంగాణ పత్రిక (కల్వకుర్తి ప్రతినిధి) ఆగస్టు 31

వెల్దండ మండలంలోని బండోనీ పల్లి గ్రామంలో తాగునీటి నిల్వ ట్యాంకులను శాస్త్రీయ పద్ధతిలో పరిశుభ్రపరిచి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చారు. గ్రామ ప్రజలకు స్వచ్ఛమైన, నాణ్యమైన తాగునీరు అందించాలనే ఉద్దేశంతో ఈ ప్రత్యేక పరిశుభ్రత కార్యక్రమాన్ని చేపట్టారు. సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సహకారంతో అందుబాటులోకి తీసుకువచ్చిన జర్మన్ సాంకేతికతతో కూడిన ప్రత్యేక యంత్రాల సహాయంతో గ్రామాల్లోని తాగునీటి నిల్వ ట్యాంకులను శాస్త్రీయ పద్ధతిలో శుభ్రపరుస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ట్యాంకుల్లో కొంతకాలంగా పేరుకుపోయిన మురికి, వ్యర్థాలు, ఇతర అవశేషాలను ప్రత్యేక యంత్రాల ద్వారా తొలగించి ట్యాంకులను పరిశుభ్రంగా మార్చారు. అనంతరం ప్రజలకు తాగునీరు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టారు. తాగునీటి నిల్వ ట్యాంకుల పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వడం వల్ల నీటి నాణ్యత మెరుగుపడటంతో పాటు ప్రజల ఆరోగ్యానికి కూడా మేలు జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. గ్రామాల్లో తాగునీటి ట్యాంకులను క్రమం తప్పకుండా శుభ్రపరచడం ద్వారా నీటి కాలుష్యాన్ని నివారించవచ్చని, ప్రజలకు పరిశుభ్రమైన తాగునీటిని అందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో , బశీడొనీ పల్లి సర్పంచ్ సంగీత శేఖర్ రెడ్డి, ఉప సర్పంచ్ , అల్వాల్ యాదవ్, వార్డు సభ్యులు కిషోర్, రాములు, వెంకట్ రెడ్డి, శారద, శేఖర్, తదితరులు పాల్గొన్నారు. గ్రామ ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు చేపట్టిన ఈ కార్యక్రమంపై స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. తాగునీటి ట్యాంకుల పరిశుభ్రతను నిరంతరం కొనసాగించాలని గ్రామస్తులు కోరారు.

## రైతులకు సబ్సిడీపై వేరుశనగ విత్తనాల పంపిణీ

-కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి...

తెలంగాణ పత్రిక (కల్వకుర్తి ప్రతినిధి) ఆగస్టు 31




ఆమనగల్ పట్టణంలోని రైతు వేదికలో నిర్వహించిన కార్యక్రమంలో గౌరవ కల్వ కుర్తి ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణ రెడ్డి గారు పాల్గొన్నా రు. డివిజన్ పరిధిలోని ఆమనగల్, కర్తాల్, మాడ్గుల మరియు తలకొండపల్లి మండలాలకు చెందిన రైతులకు ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీపై వేరుశనగ విత్తనాలను వివిధ మండలాల ముఖ్య నాయకులు, ప్రజా ప్రతినిధుల సమక్షంలో ఎమ్మెల్యే గారు పంపిణీ చేశారు. రైతులకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకుని వ్యవసాయంలో మరింత అభివృద్ధి సాధించాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు సూచించారు. అనంతరం ఆమనగల్ పట్టణంలోని అంబేద్కర్ కాలనీలో నిర్వహించిన పోచమ్మ బోనాల కార్యక్రమానికి ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి గారు హాజరై, పోచమ్మ అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించారు.

# అనారోగ్య బాధితులకు సి. యం.రిలీఫ్ ఫండ్

-ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి.
-తొర్రూర్ బాధితులకు పాలకుర్తిలో చెక్కుల పంపిణీ.
-ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి చేతుల మీదుగా.
-కార్యక్రమంలో పాల్గొన్న
-తొర్రూరు టౌన్,రూరల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు.

పాలకుర్తి/తొర్రూర్ (తెలంగాణ పత్రిక ప్రతినిధి పున్నం సారయ్య



పాలకుర్తి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం పాలకుర్తి నియోజకవర్గంలోని వివిధ మండలాలు, గ్రామాలకు చెందిన అనారోగ్య బాధితులకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి పంపిణీ, చేశారు. ఈకార్యక్రమంలో మొత్తం 262 మంది లబ్ధిదారులకు, రూ. 1,05, 54,100 (ఒక కోటి ఐదు లక్షల యాభై నాలుగు వేల వంద రూపాయలు) విలువైన చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, మాట్లాడుతూ. పేదమరియు,మధ్యతరగతికుటుంబాలు, అనారోగ్య చికిత్స కోసం అప్పుల పాలవకుండా, ఆదుకోవడమేముఖ్యమంత్రి,సహాయనిధి ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ఖరీదైన వైద్య చికిత్సఅవసరమైన, కుటుంబాలకు ఈ పథకం గొప్ప భరోసాగా నిలుస్తోందని, ప్రజల ఆరోగ్యానికి కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని లక్ష్యంగా చేసుకుని ప్రతి అర్హ కుటుంబానికి ప్రభుత్వ సహాయం అందేలా చర్యలు తీసుకుంటోందని,పేర్కొన్నారు. పాలకుర్తి నియోజకవర్గ ప్రజలకు అవసరమైన ప్రతి ప్రభుత్వ పథకం చేరేలా నిరంతరంకృషిచేస్తున్నామని, అర్హులైనప్రతి, బాధితుడికి సీఎం సహాయనిధి అందేలా ఎమ్మెల్యేక్యాంపు, కార్యాలయం ద్వారా ప్రత్యేకంగా దరఖాస్తులను పరిశీలించి వేగంగామంజూరు, చేయిస్తున్నామని వివరించారు .చికిత్స ఖర్చులతో తీవ్ర ఆర్థిక ఇబ్బందులు,ఎదుర్కొంటున్న అనేక కుటుంబాలకు ఈ చెక్కులు అందడం ద్వారా ఎంతో ఊరట లభించిందని ఎమ్మెల్యేతెలిపారు. ప్రభుత్వంపై నమ్మకం ఉంచి దరఖాస్తు చేసుకున్న ప్రతి అర్హుడికి సహాయం అందేలా తమ కార్యాలయం ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటుందని వారు హామీ ఇచ్చారు. చెక్కులు అందుకున్న లబ్ధిదారులు తమ కుటుంబాలకు ఆర్థికంగా ఎంతో తోడ్పాటు అందిందని ఆనందం వ్యక్తం చేస్తూ, ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారికి, ఎమ్మెల్యే యశస్వినిరెడ్డిశ్రీకి, హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తొర్రూర్ మున్సిపల్ చైర్మన్ తూణం శ్రవణ్ కుమార్,టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కౌన్సిలర్ ముద్దసాని సురేష్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రవీంద్ర చారి, వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల. కుమార్ , వెంకటాపురం మాజీ సర్పంచ్ చిత్తలూరి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు,జక్కా.,మహబూబ్ రెడ్డి, అమ్మపురం కాంగ్రెస్ పార్టీ నాయకులు ముద్దం. విక్రం రెడ్డి,మరియు మండల కాంగ్రెస్ పార్టీ సర్పంచులు,నాయకులు, ప్రజాప్రతినిధులు, పాల్గొన్నారు.

# ఇల్లందు మండలంలో కాంగ్రెస్ నేతల విస్తృత పర్యటన

-నూతన గ్రామ కమిటీల ఏర్పాటుకు శ్రీకారం చుట్టిన మండల పార్టీ అధ్యక్షుడు రాముమహేష్

తెలంగాణ పత్రిక, ఇల్లందు ఆర్సీ(ఆగస్టు31):





ఇల్లందు మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మండల రాంమహేష్ ఆధ్వర్యంలో మండలంలోని పొచారం తండా, బోయితండా, మాణిక్యారం, ముత్తారపుకట్ట, రొంపేడు, మామిడిగుండాల, సీఎస్పీ బస్తీగ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి సోమవారం విస్తృతంగా పర్యటించారు. ఈ మేరకు నూతన గ్రామకాంగ్రెస్ కమిటీల ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు. ఈ సంధర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు మండల రాముమహేష్ మాట్లాడుతూ..నియోజకవర్గ ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆదేశానుసారం గ్రామస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయడం, ప్రతిగ్రామంలో కాంగ్రెస్ పార్టీకి బలమైన నాయకత్వాన్ని ఏర్పాటు చేయడం, కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ ప్రజలకు మరింత చేరువ కావడమే లక్ష్యంగా ఈగ్రామ కమిటీలను ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం కోసం నిరంతరం కృషిచేయాలని కార్యకర్తలకు సూచించారు. ప్రతిగ్రామంలో కాంగ్రెస్ కార్యకర్తలే పార్టీకి వెన్నెముకగా నిలుస్తారని కార్యకర్తల కష్టాన్ని, ప్రజల నమ్మకాన్ని గౌరవిస్తూ పార్టీని మరింత పటిష్టంగా ముందుకు తీసుకెళ్లేందుకు అందరూ సమిష్టిగా పనిచేయాలని మండలరాము నాయకులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు మార్కెట్ కమిటి చైర్మన్ బానోత్ రాంబాబు, జిల్లా కాంగ్రెస్ కమిటిప్రధాన కార్యదర్శి ఎట్టి హరిక్రిష్ణ, నాయకులు ఇస్లావత్ సతీష్, డిసిసిబి డైరెక్టర్ జనగం కొటేశ్వరరావు, ఇల్లందు ఎస్సిసెల్ మండల అధ్యక్షులు కాకటి భార్గవ్, మూతిక్రిష్ణ, పూనెం సురేందర్, పొచారం తండా సర్పంచ్ వాంకుడొత్ భారతి, శ్రీను, క్రిష్ణ, ఉపేందర్, పడిగ సంపత్, ధారావత్ తులిశ్యా, పాయం క్రిష్ణప్రసాద్, మోకాళ్ళ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# అంకితభావంతో సేవలందించిన వారికి ఘన వీడ్కోలు







భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక ఆగష్టు 31

కొత్తగూడెం ఏరియాలో ఏజీఎం (సివిల్)గా విధులు నిర్వహిస్తున్న రామకృష్ణ, జూనియర్ అక్కౌంట్స్ ఆఫీసర్ శ్రీనివాస్ శారధా పదవీ విరమణ కార్యక్రమాన్ని సోమవారం రుద్రంపూర్ ఆర్సీఓఏ క్లబ్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్తగూడెం ఏరియా ఇంచార్జ్ జనరల్ మేనేజర్ గోవిందరావు, మాట్లాడుతూ, రామకృష్, శ్రీనివాస్ తమ సుదీర్ఘ ఉద్యోగ జీవితంలో క్రమశిక్షణ, నిబద్ధత, అంకితభావంతో విధులు నిర్వహిస్తూ సింగరేణి సంస్థకు విశేష సేవలు అందించారని అభినందించారు. తమకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ సంస్థ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించారని తెలిపారు. ఉద్యోగ విరమణ అనేది ప్రతి ఉద్యోగి జీవితంలో ఒక ముఖ్యమైన మైలురాయి అని, సింగరేణి సంస్థలో వారు అందించిన సేవలు, వారి అనుభవం నిబద్ధత సహచర ఉద్యోగులకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తాయని జీఎం పేర్కొన్నారు. పదవీ విరమణ అనంతరం వారు కుటుంబ సభ్యులతో ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ప్రశాంతమైన జీవితాన్ని గడపాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, ఏజీఎం (సివిల్) రామకృష్ణ, అక్కౌంట్స్ ఆఫీసర్ శ్రీనివాస్ శారధ తమ తమ విభాగాల్లో ఎంతో సమర్థవంతంగా విధులు నిర్వర్తించి అందరి మన్ననలు పొందారని తెలిపారు. సంస్థలో వారి సేవలు చిరస్మరణీయంగా నిలుస్తాయని పేర్కొన్నారు. అనంతరం పదవీ విరమణ పొందుతున్న ఈ ముగ్గురిని అధికారులు, ఉద్యోగులు, కార్మిక సంఘాల ప్రతినిధులు శాలువాలతో ఘనంగా సన్మానించి, పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పదవీ విరమణ పొందుతున్న వారు మాట్లాడుతూ, సింగరేణి సంస్థలో సేవలందించడం తమకు ఎంతో గౌరవప్రదమైన అనుభవమని, తమ ఉద్యోగ జీవితంలో సహకరించిన ఉన్నతాధికారులు, సహచర ఉద్యోగులు, కార్మికులు సిబ్బందికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా ఇంచార్జ్ జనరల్ మేనేజర్ గోవిందరావు, ఏఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ జె గట్టయ్య . ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ మొక్కపాటి వెంకటేశ్వర రావ్, ఏరియా ఇంజనీర్ వి. రామకృష్ణ, పర్సనల్ మేనేజర్ ఎల్ తిరుపతి, మేనేజర్ (ఐఈ) శేషశ్రీ, డివైపిఎం హరీష్ , ఐఎన్టియుసి ఫిట్ సెక్రెటరీ సాగర్ , ఏఐటివయూసి ఫిట్ సెక్రెటరీ సౌజన్య వివిధ విభాగాల అధికారులు, కార్మిక సంఘాల నాయకులు, ఉద్యోగులు, సహచరులు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# రెండు లక్షల యాభై వేల ఎల్ఓసి అందజేత

మంథని, ఆగస్టు 31 (తెలంగాణ పత్రిక)

తెలంగాణ రాష్ట్ర ఐటి,పరిశ్రమల మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సీఎంఆర్ఎఫ్ ద్వారా మంథని నియోజకవర్గం ముత్తరం మండలంలోని ముత్తారం గ్రామానికి చెందిన జక్కుల రమేష్ కి రూ 2 లక్షల 50 వేల ఎల్ఓసి మంజూరు చేసి ఇప్పించారు. అనారోగ్య వైద్య చికిత్సకు సంబంధించి నిమ్స్ ఆసుపత్రిలో అనారోగ్యంతో చికిత్స పొందుతున్నట్లు సహాయం కొరకు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కి తెలుపగా వెంటనే సిఎంఆర్ఎఫ్ ద్వారా వైద్య ఖర్చుల నిమిత్తశీ వీరికి ఎల్ఓసి మంజూరు చేయించి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆస్పత్రి సహాయకులు హైదరాబాద్ లోని మంత్రి క్యాంపు కార్యాలయంలో సోమవారం అందజేశారు. అండగా నిలిచిన మంత్రి శ్రీధర్ బాబు కి... వారి కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.



# ప్రజావాణి వినతులకు సత్వర పరిష్కారం చూపాలి







-ప్రతి దరఖాస్తును నిర్ణీత గడువులోగా పరిష్కరించాలి.

-ప్రజలకు చేరువగా ప్రజావాణి అందులో భాగంగా మండలాల్లోనూ నిర్వహణ.

-జిల్లా కలెక్టర్ అంకిత్

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక ఆగష్టు 31

ప్రజావాణి వినతులకు సత్వర పరిష్కారం చూపాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడీఓసీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల వినతులు, ఫిర్యాదులను జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, డీ.ఆర్.వో పద్మావతి,హోసింగ్ పీడీ సవయ్ రామ్ తో కలసి స్వీకరించారు. భూ సంబంధిత వివాదాలు, రెవెన్యూ అంశాలు, సంక్షేమ పథకాల అమలు, ఉపాధి, పెన్షన్లు, గృహాలు, మౌలిక వసతులు, సామాజిక భద్రత తదితర సమస్యలను ప్రజలు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ.. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించేందుకు ప్రజావాణి కార్యక్రమం ప్రభుత్వం కల్పించిన ముఖ్యమైన వేదిక అని అన్నారు. ప్రజల నుంచి స్వీకరించిన ప్రతి వినతిని అత్యంత ప్రాధాన్యంతో పరిశీలించి, నిర్ణీత గడువులోగా పరిష్కరించేలా సంబంధిత శాఖల అధికారులు బాధ్యతతో వ్యవహరించాలని ఆదేశించారు. ప్రజల సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం, జాప్యానికి ఎలాంటి అవకాశం ఉండకూడదని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, సమస్య స్వభావాన్ని బట్టి సంబంధిత శాఖలకు వెంటనే పంపించాలని సూచించారు. తక్షణమే పరిష్కరించగల సమస్యలను ఆలస్యం చేయకుండా పరిష్కరించాలని, క్లిష్టమైన సమస్యలపై నిరంతర పర్యవేక్షణ కొనసాగిస్తూ బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. శాఖల మధ్య సమన్వయంతో ప్రజల సమస్యల పరిష్కారాన్ని వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ప్రజావాణిలో స్వీకరించిన ప్రతి వినతిపై ఎప్పటికప్పుడు సమీక్ష నిర్వహిస్తూ, పరిష్కార స్థితిని పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టే విధంగా ప్రతి శాఖ బాధ్యతాయుతంగా స్పందించి, ప్రభుత్వ సేవలను అర్హులైన ప్రతి ఒక్కరికీ సకాలంలో అందించాలని తెలిపారు. జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని ప్రతీ మండల ఎంపీడీవో కార్యాలయాల్లో ప్రజాసమస్యల పరిష్కారానికి ప్రజావాణి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. మండల స్థాయిలోనే ప్రజలు తమ సమస్యలు, వినతులను మండల ఎంపీడీఓ ఆధ్వర్యంలో అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కారం పొందే అవకాశం ఉందన్నారు. ప్రజలందరు తమకు సమీపంలోని ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రజలు తమ వినతులతో పాటు సమస్యకు సంబంధించిన అవసరమైన ఆధార పత్రాలను సమర్పిస్తే పరిష్కారం మరింత వేగంగా జరిగే అవకాశం ఉంటుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రజలకు పారదర్శకమైన, జవాబుదారీతనంతో కూడిన పాలన అందించేందుకు ప్రతి అధికారి సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులు కొన్ని దమ్మపేట పేట మండలం పట్వారి గూడెం గ్రామానికి చెందిన నడ్డి రాములుతమ గ్రామంలో సర్వే నంబర్ 673 లో 0:30 కుంట్ల వ్యవసాయ భూమి ఉన్నదని అట్టి భూమికి పట్టాదారు పాసుపుస్తకం కొరకు దరఖాస్తు చేసుకున్నారు. ఇంతవరకు మంజూరు కాలేదని వారి భూమికి పట్టాదారు పాసుపుస్తకం ఇప్పించగలరని కోరుతూ చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యల నిమిత్తం కొత్తగూడెం ఆర్డిఓ కు ఎండార్స్ చేశారు. అన్నపురెడ్డిపల్లి మండలానికి చెందిన భూక్య నీలావతి పదో తరగతి వరకు చదువుకొని ఉన్నానని, సరైన ఉపాధి లేక కుటుంబ పోషణ భారంగా ఉన్నదని తెలిపారు. అన్నపురెడ్డిపల్లి కేజీబీవీ గురుకుల హాస్టల్ లో ఏదైనా ఉపాధి కల్పించగలరని కోరుతూ చేసిన దరఖాస్తును పరిశీలించి జిల్లా విద్యాశాఖ అధికారి ఎండార్స్ చేశారు. పాల్వంచ మండలం పాలకోయ తండా, మంచి కంటి నగర్ చెందిన గ్రామస్తులు మా గ్రామంలో స్మశాన వాటిక లేకపోవడం వలన చాలా ఇబ్బందులు పడుతున్నామని పేర్కొన్నారు. మంచి కంటి నగర్ శివారు పరిధిలో సర్వేనెంబర్ 444 లో ప్రభుత్వ స్థలములో ఐదు కుంటలు స్థలం కేటాయించి మా గ్రామ ప్రజల కోసం స్మశాన వాటిక ఏర్పాటు చేయగలరని కోరుతూ చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యల నిమిత్తం ఈ – సెక్షన్ కు ఎండార్స్ చేశారు. జూలూరుపాడు మండలం కరివారి గూడెం గ్రామానికి చెందిన బోడ అనిల్ తమ గ్రామ రెవెన్యూ పరిధిలో తన తండ్రి పేరు మీద ఉన్న 1–10 గుంటల వ్యవసాయ భూమి ఉన్నదని తెలిపారు. రికార్డులో వేరొకరి పేరు మీద భూమి నమోదు అయి రైతుబంధు వస్తున్నదని, కావున ఈ భూమిని సర్వే చేసి తన తండ్రి పేరు మీద పట్టాదారు పాసుపుస్తకం ఇప్పించగలరని కోరుతూ చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యల నిమిత్తం జూలూరుపాడు తాహసిల్దార్ ఎండార్స్ చేశారు. పినపాక మండలం జగ్గారం గ్రామానికి చెందిన పండ సురేష్ బాబు తన కుమారునికి గుండాల గురుకులంలో సీటు వచ్చినదని తమ ప్రాంతం నుండి గుండాల చాలా దూరం అవ్వడం వలన వెళ్లి రావడం ఇబ్బంది అవుతున్నదని కావున తమ ప్రాంత పరిధిలో ఉండే గురుకులంలో సీటు ఇప్పించగలరని కోరుతూ చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యల నిమిత్తం ఆర్. సి. ఓ కు ఎండార్స్ చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలను వెంటనే అమలు చేయాలి

-అర్హులైన వారందరికీ కొత్త పెన్షన్లు మంజూరు చేయాలి.

పాలకుర్తి/తొర్రూర్) తెలంగాణ పత్రిక!

ప్రతినిధి పున్నం సారయ్య







కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చేముందు హామీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను వెంటనే అమలు చేయాలని సిపిఎం పార్టీ జిల్లా నాయకులు బొల్లం అశోక్ ఎండి యాకుబ్ లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం రోజు సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా తొర్రూర్ మండలంలో స్థానిక సమస్యల ను పరిష్కరించాలని ఆర్డీవో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి అనంతరం ఆర్డీవో గణేష్ కు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందించడం జరిగింది. అనంతరం సిపిఎం పార్టీ జిల్లా నాయకులు బొల్లం అశోక్ మండల కార్యదర్శి ఎండి యాకూబ్ లు మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చే ముందు ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని రాష్ట్రవ్యాప్తంగా ప్రచారం చేసి అధికారంలోకి వచ్చిన తర్వాత వాటి అమలుకు మాత్రం సిద్ధం కావడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు ఒకటి రెండు హామీల అమలు చేసి మిగతా హామీలన్నీ మూలకు నెట్టి వేశారని వారు అన్నారు. పెన్షన్లను 2000 నుండి 4000 చేస్తానన్న హామీ అటక ఎక్కిందని వారు ప్రభుత్వాన్ని ఎద్దేవ చేశారు. ప్రభుత్వ ఏర్పడిన నాటినుండి ఇప్పటివరకు ఒక్క కొత్త పెన్షన్ కూడా వృద్ధాప్య ,వితంతు, వికలాంగులకు అందించకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి ఇది నిదర్శనమని వారు ఈ సందర్భంగా అన్నారు. రెండో విడత ఇందిరమ్మ ఇల్లు అర్హులైన వారందరికీ వెంటనే పంపిణీ చేయాలని వారు డిమాండ్ చేశారు. గ్రామీణ ప్రాంతంలో ఉపాధి హామీ కూలీల పెండింగ్ డబ్బులు నెలల తరబడి పెండింగ్లో ఉన్నాయని, వాటిని వెంటనే క్లియర్ చేసి పేదలకు అందేలా చూడాలని వారు అన్నారు. రైతాంగానికి సబ్సిడీ పైన ఎరువులు కాంప్లెక్స్ ఎరువులు అందించాలని, పెరిగిన ధరలు నియంత్రించాలని వారు కోరారు. తోరూర్ పట్టణ కేంద్రంలో నిర్మాణం పూర్తయినటువంటి 280 డబల్ బెడ్ రూమ్ ఇండ్లను అర్హులైన పేదలకు ప్రభుత్వం వెంటనే పంపిణీ చేయాలని వారు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. పై సమస్యలన్నీటిని వెంటనే పరిష్కరించాలని లేనియెడల పార్టీ ఆధ్వర్యంలో పేదలందరినీ కలుపుకొని పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలను ఉధృతం చేస్తామని వారు ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు జమ్ముల శ్రీను, డోనక దర్గయ్య, బోర స్వామి సోమిరెడ్డి, ఉమ్మగాని యాకయ్య, కొత్త వెంకట్రెడ్డి, కంటాయపాలెం గ్రామ ఉపసర్పంచ్ జితేందర్ రెడ్డి, కోటగిరి సంతోష్, సోమన్న, తిమ్మిడి రవి, మట్టపల్లి కుమార్, లక్ష్మయ్య, షమీనా, దస్తరి భాగ్య , శ్రీరంగం రాధా, అందె మంజుల , గాజులలక్ష్మి, ఐలమ్మ, సౌజన్య, రాణి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సర్పంచ్ ఎం. రాజు జన్మదిన వేడుకలు

ఇల్లంతకుంట, సెప్టెంబర్ 01 తెలంగాణ పత్రిక





ఇల్లంతకుంట మండల కేంద్రంలో గ్రామ సర్పంచ్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు ఎం.రాజు జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. యువజన సంఘాల అధ్యక్షుడు రేగుల కార్తీక్ ఆధ్వర్యంలో బస్టాండ్ ఆవరణలో నిర్వహించిన ఈ వేడుకలకు వివిధ గ్రామాల సర్పంచులు, గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు, యువజన సంఘాల సభ్యులు, గ్రామస్తులు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై సర్పంచ్ కు శుభాకాంక్షలు తెలిపారు. యువజన సంఘాల సభ్యులు ప్రత్యేకంగా క్రేన్ సహాయంతో భారీ గజమాలతో ఎం.రాజును సత్కరించారు. అనంతరం కేక్ కట్ చేసి శాలువాలతో సన్మానించారు. అనంతరం ఉప సర్పంచ్ మూగు నాగరాజ్ శర్మ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో సర్పంచ్ ఎం.రాజు పాల్గొని ప్రజలకు భోజనం వడ్డించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, యువజన సంఘాల నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# కూల్‌డ్రింక్స్ తయారీ కేంద్రంలో నిర్లక్ష్యం.. ప్రజల ప్రాణాలతో చెలగాటమా

-ప్రజల ప్రాణాల కంటే ఉత్పత్తి ముఖ్యమా

-ఇలాంటి పరిస్థితుల్లో తయారైన పానీయాలు వినియోగదారుల ఆరోగ్యానికి సురక్షితమేనా

సంగారెడ్డి తెలంగాణ పత్రిక ఆగస్టు 31



శీతల పానీయాల తయారీ జరుగుతున్న సమయంలోనే పైపులకు వెల్డింగ్ పనులు చేస్తున్న దృశ్యం కలకలం రేపుతోంది. ఒకవైపు కూల్‌డ్రింక్స్ ఉత్పత్తి జరుగుతుండగా, మరోవైపు కార్మికుడు ఎలాంటి స్పష్టమైన భద్రతా ఏర్పాట్లు లేకుండా పైపులకు వెల్డింగ్ చేస్తున్న సంఘటన సంగారెడ్డి పెప్సీ కంపెనీ లో చోటుచేసుకుంది.వెల్డింగ్ సమయంలో వచ్చే నిప్పురవ్వలు, పొగ, లోహ కణాలు ఉత్పత్తి ప్రాంతంలో పడే అవకాశం ఉండటంతో ఆహార భద్రతపై ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. కార్మికుడికి కూడా తగిన సేఫ్టీ పరికరాలు, రక్షణ చర్యలు కనిపించకపోవడం మరింత ఆందోళన కలిగిస్తోంది. ఇలాంటి పరిస్థితుల్లో తయారైన పానీయాలు వినియోగదారుల ఆరోగ్యానికి సురక్షితమేనా? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ప్రజల ఆరోగ్యంతో ముడిపడి ఉన్న శీతల పానీయాల తయారీ కేంద్రాల్లో ఇలాంటి నిర్లక్ష్యంపై సంబంధిత అధికారులు వెంటనే దృష్టి సారించి, తనిఖీలు నిర్వహించి వాస్తవాలను వెలుగులోకి తేవాలని ప్రజలు కోరుతున్నారు.ప్రజల ప్రాణాల కంటే ఉత్పత్తి ముఖ్యం కాదు.. అధికారులు స్పందించాలని ప్రజలు కోరుతున్నారు.

# రాంలీలా సభతో కేంద్రానికి హెచ్చరిక: ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటం చేస్తాం

-సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా

కొత్తగూడెం: ఆగస్టు 31 తెలంగాణ పత్రిక

దేశ రాజధాని ఢిల్లీలోని చారిత్రాత్మక రాంలీలా మైదానంలో మంగళవారం జరగనున్న భారీ ప్రజాచైతన్య బహిరంగ సభ కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలకు గట్టి హెచ్చరిక కానుందని సీపీఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్.కే. సాబీర్ పాషా స్పష్టం చేశారు. జిల్లా నుంచి ఢిల్లీకి తరలిన ప్రతినిధుల బృందంతో కలిసి సోమవారం ఆయన మాట్లాడారు. దేశవ్యాప్తంగా పేద, మధ్యతరగతి వర్గాలు, రైతాంగం, శ్రామిక వర్గం ఎదుర్కొంటున్న తీవ్ర సమస్యలపై గళమెత్తేందుకే ఈ బహిరంగ సభను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా వ్యవహరిస్తూ, సామాన్య ప్రజల హక్కులను కాలరాస్తున్న పాలకుల వైఖరిని ఎండగట్టేందుకు ప్రజలు, కార్మికులు, రైతులు, యువత ఏకతాటిపైకి వస్తున్నారని పేర్కొన్నారు. ప్రజా సమస్యలపై సమరశంఖం: నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదల, నిరుద్యోగం, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ వంటి అంశాలపై రాంలీలా మైదానం వేదికగా పోరాట సమరశంఖం పూరిస్తున్నట్లు వివరించారు. ఈ సభ ద్వారా దేశవ్యాప్త ప్రజా పోరాటాలకు స్పష్టమైన కార్యాచరణ, నూతన దిశానిర్దేశం లభించనుందని ఆశాభావం వ్యక్తం చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుంచి పెద్ద ఎత్తున హాజరవుతున్న ప్రతినిధులు ఈ పోరులో చురుగ్గా భాగస్వాములై, ఇక్కడి నుంచి లభించే కార్యాచరణను జిల్లాలోని గ్రామ స్థాయికి తీసుకెళ్తారని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మేయర్ మూడ్ గణేష్, జిల్లా నాయకులు సలిగంటి శ్రీనివాస్, చంద్ర నరేంద్ర కుమార్, సరెడ్డి పుల్లారెడ్డి, మున్నా లక్ష్మీకుమారి, వి. పూర్ణచందర్ రావు, ఉప్పుశెట్టి రాహుల్, అడుసుమిల్లి సాయిబాబా, కంచర్ల జమలయ్య, మువ్వా వెంకటేశ్వరరావు, డి. సుధాకర్, రాజబాబుతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

# గాంధారి ఖిల్లాలో సినిమా షూటింగ్

-కళాకారుల ప్రతిభ చాటడానికే



రామకృష్ణాపూర్ – తెలంగాణ పత్రిక

మంచిర్యాల జిల్లాలోని కళాకారుల ప్రతిభను రాష్ట్రమంతా తెలియ జేయడానికి “కురేన్ ఘాట్” సినిమాను నిర్మిస్తున్నట్లు సినిమా ప్రొడ్యూసర్ దొబ్బెడ శంకర్ తెలిపారు. సినిమాలోని కొన్ని సన్నివేశాలను మందమర్రి మండలంలోని బొక్కలగుట్ట గ్రామ పంచాయితీ పరిధిలోని గాంధారి ఖిల్లా మైసమ్మ ఆలయ సమీపంలోని జీడి కోట వద్ద సోమవారం చిత్రీకరించారు. ట్రైబల్ ఏరియాలో ప్రస్తుతం జరుగుతున్న పరిస్థితులను రాష్ట్ర ప్రజలకు తెలియజేసే విధంగా సినిమాను చిత్రీకరించడం జరుగుతుందని ప్రొడ్యూసర్ శంకర్ పేర్కొన్నారు. కెఎంసి ప్రొడక్షన్ పతాకం పైన నిర్మిస్తున్న ఈ చిత్రాన్ని ప్రజలు ఆదరించాలని కోరారు. చిత్ర నిర్మాణానికి సహకరిస్తున్న చిత్ర బృందానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ చిత్రీకరణ సన్నివేశంలో డైరెక్టర్ దుర్గం విజయ్ కుమార్, డిఓపి దుర్గం వినోద్, కో డైరెక్టర్ కంపెల శ్రీనివాస్, మ్యూజిక్ డైరెక్టర్ తిరునగరి వేణు, పాల్గొన్నారు..

## జగిత్యాల జిల్లా డిసిసి అధ్యక్షుడు ఘాజంగి నందయ్య ఆధ్వర్యంలో

**-కండ్లకు నల్ల రిబ్బన్ కట్టుకొని నిరసన తెలిపిన కాంగ్రెస్ పార్టీ నాయకులు**




తెలంగాణ పత్రిక ఆగస్టు 31 జగిత్యాల జిల్లా ప్రతినిధి

జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శ్రీ రాహుల్ గాంధీ పై నమోదైన కక్షపూర్తమైన ఎఫ్ఐఆర్ తక్షణమే ఉపసంహరించాలని ఉత్తరాఖండ్లో కులవక్షకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రతి పౌరుడి గౌరవం సమానత్వము మరియు హక్కులను రక్షించాలని రాజ్యాంగ విలువలను కాపాడేందుకు ప్రజాస్వామ్య పద్ధతిలో పోరాటానికి ప్రభుత్వాలు సమాధానం చెప్పాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ డీసీసీ అధ్యక్షులు కాజంగి నందయ్య ఆధ్వర్యంలో కళ్లకు నల్ల రిబ్బన్స్ కట్టుకొని కేంద్ర ప్రభుత్వం పై నిరసన కార్యక్రమం చేపట్టారు ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాట్లాడుతూ సామాజిక న్యాయం కోసం రాజ్యాంగ పరిరక్షణ కోసం సమానత్వం కోసము ప్రజల హక్కుల కోసము కాంగ్రెస్ పార్టీ పోరాటం చేస్తుందని రాబోయే రోజుల్లో శ్రీ రాహుల్ గాంధీ గారి ప్రధానమంత్రి కావడం తథ్యమని చెప్పారు ఇట్టి కార్యక్రమంలో పీసీసీ సభ్యులు మాజీ మున్సిపల్ చైర్మన్ పిసిసి ఆర్గనైజర్ సెక్రెటరీ బండ శంకర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కొత్త మోహన్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు జెల్ల రవీందర్ పిసిసి సేవాదళ్ కార్యదర్శి ముఖేష్ కన్నా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బీరం రాజేష్ పాల్గొన్నారు.

## భూసేకరణ పనులు వేగంగా పూర్తి చేయాలి

**-రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు**

**-రాష్ట్రంలోని రైల్వే లైన్ల నిర్మాణం, విస్తరణ కోసం భూసేకరణ, పనుల పురోగతి తదితర అంశాలపై ఆయా జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష**

**-హాజరైన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**



రాజన్న సిరిసిల్ల, ఆగస్టు,31, తెలంగాణ పత్రిక.

రాష్ట్రంలోని రైల్వే ప్రాజె క్టులు పూర్తి చేసేందుకు కావలసిన భూ సేకరణ పనులు పూర్తి చేయాల ని రాష్ట్ర ప్రభుత్వ ప్రధా న కార్యదర్శి సంజయ్ జాజు ఆదేశించారు. సోమవారం రాష్ట్రంలోని రైల్వే లైన్ల నిర్మాణం, విస్తరణ కోసం భూసేకరణ, పనుల పురోగతి, డబ్లింగ్ పనులు తదితర అంశాలపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, రాష్ట్ర రోడ్డు, రవాణా శాఖ ప్రత్యేక కార్యదర్శి వికాస్ రాజ్ తో కలిసి ఆయా జిల్లాల కలెక్టర్లతో హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించగా, జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం నుంచి జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరయ్యారు.రాష్ట్రంలోని ప్రధాన రైల్వే లైన్ల నిర్మాణం, విస్తరణ, ఎప్పటివరకు పూర్తి చేస్తారు? స్టేషన్ల ఆధునీకరణ, పురోగతి కోసం తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు.ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు మాట్లాడుతూ .. రాష్ట్రంలో రైల్వే ప్రాజెక్టుల విస్తరణకు అవసరమైన భూసేకరణ పనులు త్వరితగతిన పూర్తి చేసి భూములను అప్పగించాలని కలెక్టర్లను ఆదేశించారు. ప్రతి పనికి గడువు విధించాలని, పనులు త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు.వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా అటవీ శాఖ అధికారి సత్యనారాయణ, సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవోలు శ్రీధర్ బాబు, కే ఎస్ బీ కుమారి, కలెక్టరేట్ పర్యవేక్షకులు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



# క్రిమినల్ ట్రైబల్ యాక్ట్ ఎత్తి వేసిన దినం 31ఆగస్టు

కరీంనగర్ తెలంగాణ పత్రిక 31 ఆగస్టు

ఈ రోజు క్రిమినల్ ట్రైబల్ యాక్ట్ చట్టాని ఎత్తి వేసిన దినం పురస్కరించుకొని ఎరుకల జాతి ప్రజలకు నిజమైన స్వాతంత్రం వచ్చిన దినంగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా కేంద్రంలో ఎరుకల స్వీయ గౌరవ జెండాను కిసాన్నగర్ లో జెండా ఎగారావేయడం జరిగింది ఎరుకల హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మానుపాటి రవి ఎరుకల ఆవిష్కరించిన అనంతరం వారు మాట్లాడుతూ భారతదేశంలో ఆగస్టు 15న దేశ ప్రజలకు స్వాతంత్ర్యం వస్తే ఆదివాసి ఎరుకల ప్రజలకు మాత్రం ఆగస్టు 31న నిజమైన స్వాతంత్రం వచ్చినది. ఎందుకంటే భారతదేశంలో కొన్ని రాష్ట్రాలలో 1902 – 03 నుండి బ్రిటిష్ సామ్రాజ్యవాద ప్రతినిధి జేఎన్ స్టీఫెన్ అనే గవర్నర్ ఆనాడు ఆదివాసి ఎరుకల ప్రజలు అంటేనే నేరస్తులు అని సిటీ( ష్ ఖష్) యాక్ట్ అమలు చేసి అనేక ఇబ్బందులకు గురి చేయడం జరిగినది ఈ యొక్క క్రిమినల్ ట్రైబ్ అనే ఆక్ట్ 1871 నుండి 1952 వరకు అమలు చేశారు.ఆనాటి ఆదివాసి ఎరుకల ప్రజలు నాయకులు వీరోచితమైన పోరాటాలు చేసి వారి ప్రాణాలు సైతం లెక్కచేయకుండా పోరాటం చేశారు. అందులో భాగంగా భారతదేశ మొట్ట మొదటి ప్రధాని జవహర్లాల్ నెహ్రూ గారు నెల్లూరు పట్టణానికి వచ్చినప్పుడు సిటీ ఆక్ట్( ఎతీఱఎఱఅవశ్రీ -తీఱవవ) అనే దుర్మార్గపు చట్టాన్ని ఎత్తివేయాలని వినతి పత్రం అందజేశారు. ఆ తరువాత ఢిల్లీలో ఉన్న మొదటి రాష్ట్రపతి డాక్టర్ బాబు రాజేంద్రప్రసాద్ గారిని కలిసి



1951 లో సిటీ ఆక్ట్ ఎత్తివేయాలని కోరడంతో వినతి పత్రాన్ని పరిశీలించి వీరు నిజమైన భారత దేశ మూల నివాసి ఆదివాసి ఎరుకల ప్రజలు భారతదేశ భూమి పుత్రులు కాబట్టి అని అర్థం చేసుకొని వెంటనే సిటీ ఆక్ట్ ఎత్తి వేయడం జరిగినది. ఈ చట్టం 1952 ఆగస్టు 31న ఎత్తివేశారు ఆనాటి ఆదివాసి ఎరుకల నాయకుల వీరోచిత పోరాటాలతోనే జు ాజు ఎత్తివేసిన దినంగా భావించి వారిని గుర్తు చేసుకుంటూ ఆగస్టు 15న భారతదేశ ప్రజలకు స్వాతంత్రం వస్తే ఆదివాసి ఏరుకుల ప్రజలకు మాత్రం ఆగస్టు 31న నిజమైన ఆదివాసి ఎరుకల ప్రజలకు స్వాతంత్రం వచ్చిన రోజుగా భావించి తెలుగు రాష్ట్రాలలో పల్లె పల్లె మండలాలలో జిల్లా కేంద్రాలలో ఘనంగా ఆదివాసి ఎరుకల స్వీయ గౌరవ పోరాట జెండాను ఎగురవేయడం జరుగుతున్నది. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వానికి పలు సమస్యలను పరిష్కరించాలని దిగువ తెలిపిన డిమాండ్స్ పత్రిక ముఖంగా తెలియజేస్తున్నాము . 2023లో జీవో ఎంఎస్ నెంబర్ 5 ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం క్యాబినెట్ ప్రకటించిన ఏకలవ్య కో-ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మరియు డైరెక్టర్లను నియమిస్తానని ప్రకటించి ఇంతవరకు నియమించలేదు వెంటనే పాలకమండలిని ఏర్పాటు చేసి 500 కోట్ల బడ్జెట్ కేటాయించి అభివృద్ధి పరచాలని కోరుతున్నాము ఆదివాసి ఎరుకల ప్రజల జనాభా దామాషా ప్రకారం రాజకీయ రంగాలలో ఎరుకల ప్రజలకు తీరని అన్యాయం జరుగుతునందున ఎరుకల రాజకీయ నాయకులకు ప్రాధాన్యత కల్పించాలి రాష్ట్రంలో సుమారు ఆదివాసి ఎరుకల కుటుంబాలు 50 వేలకు పైగా ఉన్నారు . వారికి ఇలాంటి స్థిర చెర ఆస్తులు లేక కులవృత్తిని కోల్పోయి పట్టణాలకు వలస వెళ్లి పాచి పని చేస్తున్నందున వారికి మూడు ఎకరాల వ్యవసాయ సాగుభూమి ఇవ్వాలి. రెండవ విడతలో ఇందిరమ్మ ఇల్లు రాజకీయాలకతీతంగా నిర్మించి ఆదుకోవాలి చదువుకున్న ప్రతి ఆదివాసి ఎరుకల నిరుద్యోగ యువతకు బ్యాంకుతో సంబంధం లేదు లేకుండా నేరుగా 20 లక్షల రూపాయలు తగ్గకుండా లోన్ మంజూరు చేసి అభివృద్ధి పరచాలి ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉద్యోగుల సంగం ప్రధాన కార్యదర్శి ఓలుగుతుల పోచయ్య ఎరుకల హక్కుల పోరాట సమితి ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షులు బిజిలి శ్రీనివాస్ ఎకలవ్య యువజన సంఘ రాష్ట్ర కన్వీనర్ కట్ట రాజు ఎరుకల మాజి కార్పొరేటర్ కుర్ర తిరుపతి వొలగుత్తుల ఎల్లయ్య మొగిలి మానుపాటి రాజేశం బిజిలి సంతోష్ కుర్ర సంపత్ ఎరుకల హక్కుల పోరాట సమితి సంగం నాయకులు తదితరులు పాల్గొన్నారు

# విచ్చలవిడిగా మట్టి (మొరం) అక్రమ తవ్వకాలు పర్మిషన్ ఉన్నాడంటూ బురిడీ

**-నాయకుల అండదండలతో సాఫీగా కోనసాగుతున్న దొంగ వ్యాపారం**

**-గ్రామ ప్రజలను అధికారులను ప్రక్కదారి పట్టిస్తున్న లక్షల రూపాయల మోసపు వైనం**

జగిత్యాల, ఆగస్టు 29 (తెలంగాణ పత్రిక):

జగిత్యాల రూరల్ మండల్ నర్సింగాపూర్ లో మట్టి త్రావ్వకాలు జోరుగా కొనసాగుతున్నాయి. రాత్రి పగలు తేడా లేకుండ విచ్చలవిడిగా ప్రజలపై దుమ్ము దూళి లేపుకుంటూ వచ్చిపోయే వాహనదారులకు కళ్ళకు రోడ్డు కనబడకుండా ఆక్సిడెంట్ లకు ఆజ్యం పోస్తూ దొంగ దందాకు ఎగబడుతున్నాడు. నర్సింగాపూర్ గ్రామంలో ఒక మట్టి (మొరం) వ్యాపారవెత్త నాకు పర్మిషన్ ఉన్నాడంటూ అటు మైనింగ్ అధికారులను ఇటు గ్రామ చుట్టు ప్రక్కల ప్రజలను మోసం చేస్తూ లక్షల వ్యాపారం చేస్తున్నాడు. గత వారం రోజుల నుండి మైనింగ్ అధికారుల కళ్ళు గప్పి దర్జాగా పర్మిషన్ ఉన్నాడంటూ వీర్రావీగుతున్నాడు. మట్టి పర్మిషన్ ఉన్నదా అని అడిగిన వారిని పర్మిషన్ ఉంది మీరూ ఎవరికీ చెప్పుకుంటారో చెప్పుకొండని నాకు అందరి అండదండలు ఉన్నాయని ఎదురు ప్రశ్నలు వేస్తున్నాడు. సమాచారం అందుకున్న కొందరు వ్యక్తులు మైనింగ్ అధికారులకు సమాచారం ఇవ్వడంతో నర్సింగాపూర్ శివారులో ఇద్దరికీ మాత్రమే పర్మిషన్ ఉన్నదంటూ మిగత వారికి పర్మిషన్ లేదంటూ మైనింగ్ అధికారులు తేల్చి చెప్పారు. మైనింగ్ అధికారుల పర్మిషన్ ఉన్నదాంటూ అక్రమ వ్యాపారం చేస్తే చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. నర్సింగాపూర్ శివారులో అక్రమ మట్టి త్రావ్వకాలు జరిగితే మైనింగ్ అధికారులకు వెంటనే సమాచారం ఇవ్వాలని కోరారు.









# ప్రజా సమస్యలు పరిష్కరించండి లేదంటే







**-కార్పొరేషన్ కార్యాలయం ముందు వంటావార్పు నిర్వహిస్తాం.**

**-సిపిఎం జిల్లా కార్యదర్శి.**

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక ఆగష్టు 31

పాల్వంచ టౌన్ సిపిఎం పార్టీ రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా, ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు నిలబెట్టుకోవాలని పట్టణంలోని నిరుపేదలు గత అనేక సంవత్సరాలుగా ఇల్లు, ఇంటి స్థలం కోసం అధికారులకు మొరపెట్టుకున్న పరిష్కరించడం లేదని పాల్వంచకార్పొరేషన్ కార్యాలయం ముందు ధర్నా చేయడం జరిగింది స్థానిక అల్లూరి సెంటర్ సిపిఎం కార్యాలయం నుండి కార్పొరేషన్ కార్యాలయం వరకు ప్రదర్శనగా వచ్చి ధర్నా చేయడం జరిగింది పార్టీ పట్టణ కార్యదర్శి పి తులసి రామ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో డబల్ బెడ్ రూమ్ ఇండ్లు తక్షణమే పూర్తి చేసి పేదలకు ఇవ్వాలని పట్టణంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కుక్కలు,కోతుల, సమస్య డ్రైనేజీ క్లీనింగ్ వీధిలైట్లు సమస్య లు పరిష్కరించాలని అధికారులకు వినతి పత్రం అందజేయడం జరిగింది అనంతరం పార్టీ జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను పరిష్కరించకపోతే కార్పొరేషన్ ముందే ప్రజలను సమీకరించి వంటావార్పు కార్యక్రమం నిర్వహిస్తామని హెచ్చరించారు 4 నెలల క్రితం టౌన్ పార్టీ ఆధ్వర్యంలో పేదలు డబల్ బెడ్ రూమ్ ఇండ్లను ఆక్రమించారని ప్రభుత్వ యంత్రాంగం కదిలి వచ్చి ప్రజలతో చర్చలు జరిపి మాకు మూడు నెలలు సమయం ఇవ్వండి అసంపూర్తిగా ఉన్న డబల్ బెడ్ రూమ్ ఇండ్లను పూర్తి చేసి అర్హులైన పేదలను గుర్తించి ఇస్తామని ఎవరు ఆందోళన చెందవద్దని ఆరోజు వచ్చిన అధికారులు హౌసింగ్ పీ,డీ, ఆర్డిఓ స్థానిక తహసీల్దార్ ప్రజలకు హామీ ఇచ్చారు ఇప్పటివరకు ఇచ్చిన హామీ గురించి పట్టించుకోకపోగా డబుల్ బెడ్ రూమ్ ల మిగిలిన నిర్మాణ పనులను ఇంతవరకు ప్రారంభించలేదు ఆరోజు పేదలందరూ స్థానిక తహసిల్దార్ కి పేర్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది ఆ సందర్భంగా అర్హులైన పేదల వద్దకే వచ్చి వెరిఫికేషన్ చేస్తామని అర్హులైన వారికి తప్పకుండా డబల్ బెడ్ రూమ్ ఇండ్లు వచ్చే విధంగా చూస్తామని హామీ ఇచ్చారు ఇవేవీ అమలుకు నోచుకోలేదని ఇప్పటికైనా ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని లేదంటే పెద్ద ఎత్తున ప్రజలను సమీకరించి పోరాడుతామని మచ్చ వెంకటేశ్వర్లు అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వరకు సభ్యురాలు ఎం జ్యోతి జిల్లా కమిటీ సభ్యులు దొడ్డ రవి కుమార్ పార్టీ పట్టణ కార్యవర్గ సభ్యులు కే సత్య కమిటీ సభ్యులు సులోచన బి కాంతి గౌసియా తదితరులు పాల్గొన్నారు

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

# క్షుద్ర పూజలు, మంత్రాలు, చేతబడుల పేరుతో అమాయకులను లక్ష్యంగా మోసాలకు పాల్పడుతున్న ఇద్దరు నిందితుల అరెస్ట్

-రూ.30.50 లక్షల నగదు, సెల్‌ఫోన్లు, పూజా సామాగ్రి స్వాధీనం.
-వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే.

రాజన్న సిరిసిల్ల, ఆగస్టు,31, తెలంగాణ పత్రిక.





ఏ-1: తురుపాటి శ్యాం కుమార్,తండ్రి: రాంచందర్, వయస్సు: 57 సంవత్సరాలు, కులం: బెడబుడిగెజంగం, నివాసం: మంకమ్మతోట, కరీంనగర్. ప్రస్తుతం హైదరాబాద్‌లోని తూముకుంటలో నివాసం ఉంటున్నారు.ఏ-2: పత్తెం లక్ష్మీరాజం,తండ్రి: దుర్గయ్య, వయస్సు: 60 సంవత్సరాలు, కులం: బెడబుడిగెజంగం, నివాసం: అగ్రహారం గ్రామం, వేములవాడ అర్బన్ మండలం.నేరం జరిగిన విదానం.తురుపాటి శ్యాం కుమార్,తండ్రి: రాంచందర్, వయస్సు: 57 సం., కులం: బెడ బుడిగెజంగం, నివాసం: మంకమ్మ తోట, కరీంనగర్ అనునతడు తూముకుంట హైదరాబాద్ లో భద్రకాలి పూజ స్టోర్ నడుపుతూ జీవిస్తున్నాడు.తన వద్దకు చాలా మంది ప్రజలు పూజా సామాగ్రి కొరకు వస్తుంటారు. కాగా తనకు పరిచయస్తుడయిన అగ్రహారం గ్రామం, వేములవాడ కు చెందిన పత్తెం లక్ష్మీరాజమ్, తండ్రి:దుర్గయ్య అను నతడు తన వద్దకు పూజా సామాగ్రి కొరకు వస్తుండేవాడు. వారిద్దరూ కలసినప్పుడు, లక్ష్మీరాజమ్ అగ్రహారం మరియు చుట్టూ ప్రక్కల గ్రామాలలో క్షుద్ర పూజలు చేస్తానని, తన యొక్క పూజలను మరియు మూడ నమ్మకాలను నమ్మే అమాయక ప్రజలు, పూజల కొరకు తన వద్దకు వస్తారని, మంత్రాలు, తంత్రాలు, దిష్టి తీసివేయుట మరియు చేతబడుల పేరుతో పసుపు, కుంకుమ మరియు వివిధ రకాలయిన పూజా సామాగ్రితో వారిని నమ్మించే విధంగా పూజలు చేయుచూ, వారి వద్ద నుండి డబ్బులు తీసుకుంటానని, మరియు తెలిసినవారు ఎవరయినా పూజలు కావాలని వస్తే, తాను చాలా పెద్ద పూజారిని అని, వివిధ సమస్యల గురించి, దీర్ఘ కాలిక వ్యాదుల నయం గురించి క్షుద్ర పూజలు చేస్తానని వారిని నమ్మించి, తన వద్దకు పంపిస్తే, పూజల పేరుతో వారి వద్ద నుండి పెద్ద మొత్తం లో డబ్బులు వసూలు చేయవచ్చునని, తరువాతా ఇద్దరం సమానంగా పంచుకుందాం అని శ్యాం కుమార్ తో చెప్పగా, శ్యాం కుమార్ కూడా సరే అని ఒప్పుకున్నాడు. కాగా ఈ సంవత్సరంలోని జనవరి నెలలో, శ్యాం కుమార్ కు పరిచయస్తురాలయిన ఉప్పల్, హైదరాబాద్ కు చెందిన బండారి లత, భర్త: రాజ్ కుమార్ అనునామే పూజా సామాగ్రి కొరకు శ్యాం కుమార్ యొక్క షాపు వద్దకు వచ్చి శ్యాం కుమార్ తో మాట్లాడుతూ, తాను గత కొంత కాలంగా తీవ్ర మయిన అనారోగ్యంతో బాధ పడుతున్నానని, ఎన్ని ఆసుపత్రులల్లో చూపించుకున్నా కూడా నయం కావడం లేదని, శ్యాం కుమార్ తో చెప్పగా. ఆమెకు దేవుళ్ళు మరియు పూజలపయిన చాలా నమ్మకం ఉండడంతో, క్షుద్ర పూజలతో ఆమె అనారోగ్యాన్ని నయం చేస్తానని నమ్మించి ఆమె వద్ద నుండి పెద్ద మొత్తంలో డబ్బులు వసూలు చేయవచ్చునని బావించి, శ్యాం కుమార్ ఆమెతో మాట్లాడుతూ, క్షుద్ర పూజల ద్వారా తన యొక్క దీర్ఘ కాలిక వ్యాదులు పూర్తిగా నయం అవుతాయని, జీవితాంతం ఎలాంటి ఆరోగ్య సమస్యలు లేకుండా తన పేరు పైన పూజలు చేపిస్తానని, శ్యాం కుమార్ కు క్షుద్ర పూజలు మరియు మంత్రాలు చేసే అగ్రహారం గ్రామం, వేములవాడ కు చెందిన పత్తెం లక్ష్మీరాజమ్ అనునతడు చాలా పరిచయం అని, అతడు చాలా మందికి నయం చేసాడని ఆమెను నమ్మించే విదంగా మాట్లాడగా, ఆమె శ్యాం కుమార్ యొక్క మాటలను నమ్మి లక్ష్మీరాజమ్ వద్దకు వెళ్లి కలుద్దాం అని చెప్పగా, శ్యాం కుమార్ ఆమెను ఫిబ్రవరి నెలలో సిరిసిల్ల పట్టణంలోని పాత బస్సు స్టాప్ వద్దకు తీసుకు వచ్చి లక్ష్మీరాజమ్ కు కల్పించగా, వారు వేసుకున్న పథకం ప్రకారం లక్ష్మీరాజమ్ ఆమెను తన యొక్క మాటలతో నమ్మించి, తన అనారోగ్యాన్ని నయం చేస్తామని చెప్పి, పూజల కొరకు డబ్బులు ఖర్చు అవుతాయని పూజా సామాగ్రి కొరకు 10 లక్షల రూపాయలు కావాలని చెప్పగా, ఆమె అదే రోజు 10 లక్షల రూపాయల నగదును లక్ష్మీరాజం కు ఇచ్చినది, తరువాత ఆమెను పూజల పేరుతో వివిధ స్తలాలలో తిప్పుతూ, ఇంకా పూజల కొరకు డబ్బులు కావాలని ఆమెను అడగగా, ఆమె యాదగిరి గుట్ట వద్ద 21 లక్షల రూపాయల నగదును మరియు కాశీ లో 13 లక్షల రూపాయల నగదుని లక్ష్మీరాజం కు ఇచ్చినది, తరువాత శ్యాం కుమార్ ఇచ్చిన సిబిఐ బ్యాంకు అకౌంటు 41666383218 కు మరియు ఇతర బ్యాంకు అకౌంటు లకు విడతల వారీగా వారిద్దరూ చెప్పిన విధంగా అందాజా 62 లక్షల రూపాయల వరకు పంపినారు మరియు మిగతా కొంత డబ్బులను ఆమె చేత ఖర్చు పెట్టిన్చినారు. తరువాత ఆమె వారిద్దరి యొక్క మోసాన్ని తెలుసుకుని వారిని నిలదీస్తుందనే బయంతో భవిష్యత్తులో ఆమెను బ్లాకు మెయిల్ చేయాలనే ఉద్దేశ్యంతో ఆమెతో తెల్ల కాగితాలపైన సంతకాలు పెట్టించుకున్నారు. తరువాత ఆమె కొద్ది నెలలుగా వారి వద్దకు వస్తూ తనకు అనారోగ్యం నయం కాలేదని వారిని అడిగి, తన యొక్క డబ్బులను వాపసు ఇవ్వమని అడగగా, వారిద్దరూ కల్సి ఆమెను బెదిరించి, క్షుద్ర పూజల తో చేతబడి చేసి ఆమెను మరియు ఆమె యొక్క కుటుంబం మొత్తాన్ని చంపివేస్తామని ఆమెను బెదిరించినారు, తరువాత ఆమె ఎప్పుడు డబ్బులు అడిగినా కూడా ఆమె యొక్క పంట పొలంలో పెద్ద మొత్తంలో గుప్త నిధులు ఉన్నాయని వాటిని వెలికి తీసి ఇస్తామని ఆమెతో చెప్తూ నమ్మిన్చినారు. తిరిగి ఈ నెలలో 23 వ తీదీన ఆమె యొక్క డబ్బులను తిరిగి ఇస్తామని, సిరిసిల్ల పాత బస్సు స్టాప్ వద్దకు రమ్మని ఆమెతో అబద్ధం చెప్పగా ఆమె అదే రోజు అక్కడకు వచ్చింది. కానీ వారు వెళ్ళలేదు.తదుపరి ఆమె వారిద్దరి పైన పొలిసు స్టేషన్ లో ఫిర్యాదు చేయగా పొలిసు వారు కేసు నమోదు చేసి, దర్యాప్తు ప్రారంబించి, వారిద్దరని అగ్రహారం లోని లక్ష్మీరాజమ్ ఇంటి వద్ద అదుపులోనికి తీసుకుని, వారివద్దనుండి 30,50,000/- రూపాయల నగదు, రెండు సెల్ ఫోన్ లను, క్షుద్ర పూజలు చేయుటకు వాడే రెండు బెల్లం తో తయారు చేసిన బొమ్మలను మరియు పసుపు, కుంకుమ లను స్వాదీన పరచుకుని రిమాండ్ తరలించడం జరిగిందని జిల్లా ఎస్పీ తెలిపారు.పై కేసులో నిందుతులను పట్టుకోవడంలో కృషి చేసిన డిఎస్పీ నాగేంద్రచారి, సి.ఐ శ్రీనివాస్, ఎస్.ఐ గణేష్ , సిబ్బంది ని జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. ప్రజలకు విజ్ఞప్తి.. అనారోగ్య సమస్యలకు క్షుద్ర పూజలు, చేతబడులు, మంత్రాలు పరిష్కారం కాదని ప్రజలు గుర్తించాలి. ఆరోగ్య సమస్యలు ఎదురైనప్పుడు అర్హత కలిగిన వైద్యులను సంప్రదించి సరైన చికిత్స పొందాలి. పూజలు, మంత్రాలు, గుప్తనిధులు లేదా ఇతర మూఢనమ్మకాల పేరుతో ఎవరైనా డబ్బులు డిమాండ్ చేసి మోసం చేయడానికి ప్రయత్నిస్తే నమ్మకుండా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని జిల్లా ఎస్పీ తెలిపారు..

# ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

-రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

వేములవాడ, ఆగస్టు,31, తెలంగాణ పత్రిక.





ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ప్రజాపాలన, ఇందిరమ్మ రాజ్యం 1000 రోజులు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వం సమాన ప్రాధాన్యం ఇస్తోందని రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు..వేములవాడ రూరల్, అర్బన్ మండలంలో నూతనంగా ఎంపికైన మండల, గ్రామ కాంగ్రెస్ కమిటీ సభ్యులను అభినందించారు...ఈ సందర్భంగా విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రం భారీగా అప్పుల్లో కూరుకుపోయిందన్నారు.. ఆర్థిక పరిస్థితులు ఇబ్బంది కరంగా ఉన్నప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమ కార్యక్రమాలను కొనసాగిస్తోందన్నారు. .మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, 25 లక్షలకు పైగా రైతు కుటుంబాలకు రూ.20,650 కోట్ల రుణమాఫీ, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ వంటి పథకాలను అమలు చేశామని తెలిపారు. పేదలకు కొత్త రేషన్ కార్డులు అందించి సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని చెప్పారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేదల సొంతింటి కలను నెరవేర్చే దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు..గత ప్రభుత్వం డబుల్ బెడ్రూం ఇళ్ల పేరుతో ప్రజలను మభ్యపెట్టిందని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మొదటి దశలో 3,500, రెండో దశలో 2,000 ఇళ్లను మంజూరు చేసి పేదలకు ఇళ్ల నిర్మాణం చేపడు తోందన్నారు. ప్రభుత్వంపై బీఆర్ఎస్, బీజేపీలు దుష్ప్రచారం చేస్తున్నాయని ఆరోపించారు. ప్రతిపక్షాలకు ప్రభుత్వాన్ని ప్రశ్నించే హక్కు ఉందని, అయితే అసత్య ప్రచారం చేసే హక్కు లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించి దుష్ప్రచారాన్ని తిప్పికొటాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఇచ్చే పిలుపులు, ప్రసంగాలను ప్రజలకు చేరేలా ప్రచారం చేయాలన్నారు. ప్రతిపక్షాలు చేస్తున్న దుష్ప్రచారాన్ని వాస్తవాలతో తిప్పికొట్టేందుకు సోషల్ మీడియాను సమర్థవంతంగా వినియోగించాలని సూచించారు. గ్రామస్థాయిలో వచ్చే సమస్యలు, ప్రతిపక్షాల ప్రచారానికి సంబంధించి వాస్తవ సమాచారంతో సమాధానం ఇవ్వాలని, అవసరమైతే మండల అధ్యక్షులు, సీనియర్ నాయకులు, తనను సంప్రదించి సరైన సమాచారాన్ని తీసుకొని ప్రజలకు వివరించాలని తెలిపారు. తెలంగాణలో చేపడుతున్న కులగణన వంటి కార్యక్రమాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం ఇతర రాష్ట్రాలకు రోల్‌మోడల్‌గా నిలిచేలా ముందుకు సాగుతోం దన్నారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన మండల, జిల్లా, గ్రామ కమిటీ నాయకులకు శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ కోసం గతంలో పనిచేసిన నాయకులు, కార్యకర్తల సేవలను అభినందించారు. మారుతున్న కాలానికి అనుగుణంగా పార్టీ కార్యక్రమాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు సోషల్ మీడియాను విస్తృతంగా వినియోగించాలని సూచించారు. ప్రతి గ్రామ నాయకుడు ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్, ఎక్స్ వేదికల్లో చురుకుగా ఉండాలని కోరారు...

# జర్మన్ టెక్నాలజీతో త్రాగునీటి ట్యాంకుల యంత్రాలతో పరిశుభ్రత

-ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి...

తెలంగాణ పత్రిక (కల్వకుర్తి ప్రతినిధి) ఆగస్టు 31



వెల్దండ మండలంలోని బండోనీ పల్లి గ్రామంలో తాగునీటి నిల్వ ట్యాంకులను శాస్త్రీయ పద్ధతిలో పరిశుభ్రపరిచి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చారు. గ్రామ ప్రజలకు స్వచ్ఛమైన, నాణ్యమైన తాగునీరు అందించాలనే ఉద్దేశంతో ఈ ప్రత్యేక పరిశుభ్రత కార్యక్రమాన్ని చేపట్టారు. సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సహకారంతో అందుబాటులోకి తీసుకువచ్చిన జర్మన్ సాంకేతికతతో కూడిన ప్రత్యేక యంత్రాల సహాయంతో గ్రామాల్లోని తాగునీటి నిల్వ ట్యాంకులను శాస్త్రీయ పద్ధతిలో శుభ్రపరుస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.ట్యాంకుల్లో కొంతకాలంగా పేరుకుపోయిన మురికి, వ్యర్థాలు, ఇతర అవశేషాలను ప్రత్యేక యంత్రాల ద్వారా తొలగించి ట్యాంకులను పరిశుభ్రంగా మార్చారు. అనంతరం ప్రజలకు తాగునీరు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టారు. తాగునీటి నిల్వ ట్యాంకుల పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వడం వల్ల నీటి నాణ్యత మెరుగుపడటంతో పాటు ప్రజల ఆరోగ్యానికి కూడా మేలు జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. గ్రామాల్లో తాగునీటి ట్యాంకులను క్రమం తప్పకుండా శుభ్రపరచడం ద్వారా నీటి కాలుష్యాన్ని నివారించవచ్చని, ప్రజలకు పరిశుభ్రమైన తాగునీటిని అందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో , బశీడోనీ పల్లి సర్పంచ్ సంగీత శేఖర్ రెడ్డి, ఉప సర్పంచ్ , అల్వాల్ యాదవ్,వార్డు సభ్యులు కిషోర్,రాములు, వెంకట్ రెడ్డి,శారద, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.గ్రామ ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు చేపట్టిన ఈ కార్యక్రమంపై స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. తాగునీటి ట్యాంకుల పరిశుభ్రతను నిరంతరం కొనసాగించాలని గ్రామస్తులు కోరారు.

# పార్టీ క్రమశిక్షణే ముఖ్యం

-ఇచ్చిన ఆరు గ్యారెంటీ ల 420 హామీలు అమలు చేయాలి
-గులాబీ దండు సైనికులారా కదలిరండి
-బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గంప రాంబాబు

వెంకటాపురం.( నూగురు) ఆగస్టు 31.: తెలంగాణ పత్రిక :



బిభారత్ రాష్ట్ర సమితి అధినేత, గులాబీ బాస్ కె.చంద్రశేఖర్ రావు (కేసీఆర్).(కేటీర్ ) సూచించిన బి ఆర్ ఎస్. సమారాబేరి కార్యక్రమం సెప్టెంబర్ 2నుండి వారం రోజుల పాటు మండలం లో జరిగే కార్యక్రమం లో ప్రతి బి ఆర్ ఎస్. సైనికులు పాల్గొని వెంకటాపురం మండల పార్టీని బలోపేతం చేస్తూ, అందరినీ కలుపుకొని ముందుకు సాగుతామని . బి ఆర్ ఎస్.అధ్యక్షులు గంప రాంబాబు తెలిపారు. ఈ సందర్భంగా గొడవర్తి నర్సింహామూర్తి మాట్లాడుతూ.. 1000రోజుల కాంగ్రెస్ పాలనపై తీవ్రంగా మండిపడ్డారు కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారంటీ లు 420హామీలు ప్రజలకి ఇచ్చి పచ్చి మోసం చేశారాని రైతులకు మహిళలకు వృద్దులకు వికలాంగులకు విద్యార్థులకు నిరుద్యోగుకులకు రైతు కూలీలకు ఇచ్చిన హామీలు వెంటనే పరిష్కారం చేయాలనీ లేని ఏడలా ప్రజల మద్దతుతో బి ఆర్ ఎస్. పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున్న దశల వారీగా ఉద్యమాలు చేస్తామని ఈ సందర్భంగా బి ఆర్ ఎస్. మండల ఆధ్యక్షులు గంప రాంబాబు మాట్లాడుతూ బి ఆర్ ఎస్. సమరబేరీ కార్యక్రమం లో బి ఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు సీనియర్ నాయకులు బి ఆర్ ఎస్. కి సంబంధించిన ప్రజాప్రతినిధులు మరియు మండలం లోని అన్ని వర్గాలకు సంబందించిన ప్రజలు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజవంతం చేయాలనీ పిలుపునిచ్చారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మోసపూరిత హామీలపై సెప్టెంబర్ 1నుంచి 8వరకు రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు

-3వ తారిఖు నాడు చేపట్టే నిరసన కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ,మాజీ మంత్రి కేటీఆర్ హాజరు



మిర్యాలగూడ ప్రతినిధి//ఆగస్టు 31:(తెలంగాణ పత్రిక):-

నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణం రెడ్డి కాలనీలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి మాజీ ఎమ్మెల్యేలు నల్లమోతు భాస్కర్ రావు, కంచర్ల భూపాల్ రెడ్డి, తిప్పన విజయసింహా రెడ్డి తో కలిసి సోమవారం ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన 420 హామీలను ఇచ్చి అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తోందని విమర్శించారు. ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 1వ తేదీ నుంచి 8వ తేదీ వరకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. 3వ తారిఖు నాడు చేపట్టే రైతు సదస్సులలో భాగంగా ఆ కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ,మాజీ మంత్రి కేటీఆర్ హాజరుఅవుతారని తెలిపారు. ప్రజలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలపై ప్రజలకు సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించే నిరసన కార్యక్రమాల్లో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల దృష్టికి తీసుకురావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు నల్లమోతు భాస్కర్ రావు, కంచర్ల భూపాల్ రెడ్డి, తిప్పన విజయసింహా రెడ్డి తో పాటు చింతరెడ్డి శ్రీనివాస రెడ్డి, దుర్గంపూడి నారాయణ రెడ్డి, ఎడవెల్లి శ్రీనివాస రెడ్డి, అన్నబీమోజు నాగార్జున చారి, ధనావత్ చిట్టిబాబు నాయక్, ధనావత్ బాలాజీ నాయక్, కుందూరు వీరకోటి రెడ్డి, కుర్ర సేవ్యా నాయక్, చౌగాని బిక్షం గౌడ్,అమరావతి సైదులు, పాశం నరసింహ రెడ్డి, కొత్త మరేడ్డి, అలాకాని రమణ, సందేషి అంజన్ రాజు, మాలవాత్ రవీందర్ నాయక్, ఎండీ.షోయబ్, ఎల్లుబెల్లి నాగరాజు, వెంకన్న యాదవ్, రాజబోయిన గోపి యాదవ్, వద్య శివ, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చేగుంట రెడ్డిపల్లి భూభారతి రీ సర్వే

చేగుంట ఆగస్టు 31 తెలంగాణ పత్రిక



రెడ్డిపల్లి చేగుంట, భూభారతి రీ సర్వే ప్రజలకు రెవెన్యూ అధికారులు మండల సర్వేయర్ మొగులయ్య సర్వేయర్ ఎస్ రమణ బాలకృష్ణ అన్ని విధాలుగా సహాయం సహకారం అందిస్తాం భూముల రీ సర్వేపై ప్రజలు కూడా సహకరించాలని కొని ఆడారు తొలి విడత పైలెట్ ప్రాజెక్టుగా ఇబ్రహీంపూర్ రెడ్డిపల్లి రాంపూర్ చేగుంట గ్రామాలను ఎంపిక చేసినట్లు వెల్లడించారు రైతులు అందరూ సహకరించాలని కోరారు.

## గుండెపోటుతో దోమకొండ చేనేత సొసైటీ డైరెక్టర్ మృతి

కామారెడ్డి ,ఆగస్టు 31, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రంలోని చేనేత సహకార సంఘం డైరెక్టర్ శ్రీమతి బొమ్మెర జమున కు ఆదివారం రాత్రి గుండెపోటు రావడంతో కామారెడ్డి ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ సోమవారం ఉదయం మృతి చెందింది. దానితో దోమకొండ పద్మశాలి సమాజంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. మృతి చెందిన జమునకు భర్త ముగ్గురు కొడుకులు ముగ్గురు కోడండ్లు మన్నలు మనరాండ్లు ఉన్నారు. మృతి పట్ల చేనేత సొసైటీ డైరెక్టర్లు చైర్మన్ పద్మశాలి సంఘం ప్రతినిధులు నాయకులు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు.

## బీజేపీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి: జిల్లా అధ్యక్షురాలు నిర్మలాదేవి

ఇల్లంతకుంట, ఆగస్టు 31 తెలంగాణ పత్రిక



ఇల్లంతకుంట మండల బీజేపీ మహిళా మోర్చా కార్యవర్గ సమావేశం సోమవారం మండల అధ్యక్షురాలు మారవేణి దివ్య అధ్యక్షతన జరిగింది.దముఖ్య అతిథిగా కరీంనగర్ జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు నిర్మలాదేవి ముఖ్య అతిథిగా హాజరయ్యారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, బీజేపీ సిద్ధాంతాలు, అభివృద్ధి లక్ష్యాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని కార్యకర్తలకు సూచించారు. మహిళలను అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లేందుకు కేంద్ర ప్రభుత్వం అనేక పథకాలు ప్రవేశపెట్టి ందని, వాటిపై మహిళలకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. మహిళల కోసం బీజేపీ ప్రవేశపెట్టిన మహిళా రిజర్వేషన్ బిల్లును కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రపూరితంగా అడ్డుకుంటోందని, ఈ విషయాన్ని ప్రజలకు వివరించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సమావేశంలో మండల అధ్యక్షుడు భూమల్ల అనిల్ కుమార్, ప్రధాన కార్యదర్శులు పినికాశి అనిల్, కరికె నవీన్ కుమార్, మాజీ మండల అధ్యక్షులు దేశెట్టి శ్రీనివాస్, నాగసముద్రాల సంతోష్, నాయకులు కొలనూరు ముత్తక్క, పయ్యావుల బాలయ్య, తుమ్మనపల్లి కమలాకర్ రావు, బెజ్జంకి అశృత, గజ్జల ఎల్లవ్వ, అల్వాల భారతి, వాడే రేణుక, బర్ల బాబాయ్, గజ్జల రాజమల్లు, కూనవేని పరుశు రాములు పాల్గొన్నారు.

## ఇండ్ల మధ్య బెల్ట్ షాపులేంటి? చర్యలు తీసుకోవాలి

-దమ్మపేట గ్రీవెన్స్ డేలో వార్డు సభ్యుల వినతి

-బెల్ట్ షాప్ రహిత గ్రామంగా నల్లకుంట ఆదర్శం

తెలంగాణ పత్రిక, దమ్మపేట, ఆగస్టు 31



దమ్మపేట గ్రామ పంచాయతీ పరిధిలో నివాస ప్రాంతాల మధ్య, పాఠశాలలు, ప్రార్థనా మందిరాలు, ప్రభుత్వ కార్యాలయాల సమీపంలో నిర్వహిస్తున్న అనధికార మద్యం విక్రయ కేంద్రాలపై కఠిన చర్యలు తీసుకోవాలని దమ్మపేట గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు కోరారు. సోమవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమంలో ఎక్సైజ్ శాఖ అధికారులకు వినతిపత్రం అందజేశారు. మహిళలు, బాలికల భద్రతకు ముప్పు వార్డు సభ్యులు మాట్లాడుతూ.. నివాస ప్రాంతాల్లో బెల్ట్ షాపులు నిర్వహించడం వల్ల మహిళలు, బాలికలు, యువతపై తీవ్ర దుష్ప్రభావం పడుతోందన్నారు. మద్యం నిత్యం అందుబాటులో ఉండటంతో కొంతమంది పురుషులు తమ సంపాదనలో అధిక భాగాన్ని మద్యానికే ఖర్చు చేస్తున్నారని, దీంతో కుటుంబాల్లో ఆర్థిక ఇబ్బందులు, గొడవలు పెరుగుతున్నాయని తెలిపారు. మద్యం మత్తులో భార్యా పిల్లలను శారీరకంగా, మానసికంగా వేధిస్తున్న ఘటనలు చోటుచేసుకుంటున్నాయని, తాగి రోడ్లపై తిరుగుతూ అసభ్యంగా ప్రవర్తించే వారి వల్ల మహిళలు, బాలికలు భయాందోళనలకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పాఠశాలల సమీపంలో ఉండకూడదు పాఠశాలల సమీపంలో మద్యం విక్రయాలు జరగడం వల్ల చిన్నారులపై ప్రతికూల ప్రభావం పడే ప్రమాదం ఉందన్నారు. చిన్న వయసులోనే మద్యం అమ్మకాలు, మద్యం సేవించే వారి ప్రవర్తనను చూస్తుండటంతో పిల్లలపై మానసిక ప్రభావం పడుతుందని పేర్కొన్నారు. తాగుబోతులు గొడవలు చేయడం, అసభ్య పదజాలంతో మాట్లాడటం వల్ల విద్యార్థులు, ముఖ్యంగా బాలికలు భయపడుతూ చదువుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతోందన్నారు. ప్రార్థనా మందిరాల వద్దా మద్యం విక్రయాలా? ప్రార్థనా మందిరాల సమీపంలో మద్యం సేవించడం, తాగిన వ్యక్తులు అక్కడే పడుకోవడం వంటి ఘటనలతో ఆధ్యాత్మిక వాతావరణం దెబ్బతింటోందన్నారు. గుడులకు వచ్చే మహిళలు, వృద్ధులు, చిన్నారులు అసౌకర్యానికి గురవుతున్నారని తెలిపారు. ప్రశాంతంగా దైవదర్శనం చేసుకునే పరిస్థితి లేకుండా పోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. 24 గంటలు మద్యం లభించడంపై ఆందోళన మద్యం మత్తులో చిన్నచిన్న విషయాలకే గొడవలు, శారీరక దాడులు వంటి ఘటనలు జరిగే అవకాశం పెరుగుతోందన్నారు. నాణ్యత లేని మద్యం విక్రయిస్తే ప్రజల ఆరోగ్యానికి మరింత ప్రమాదకరమని తెలిపారు. బెల్ట్ షాపుల వద్ద, నివాసాల సమీపంలో మూత్ర విసర్జన చేయడం, ఉమ్మివేయడం, ఖాళీ మద్యం సీసాలను రోడ్లపై పడేయడం వంటి సమస్యలపై ప్రజల నుంచి తరచూ ఫిర్యాదులు వస్తున్నాయని చెప్పారు. రాత్రి వేళల్లో కూడా మద్యం లభిస్తుండటంతో అర్ధరాత్రి సమయంలో బెల్ట్ షాపులు నిర్వహించే వారి ఇళ్ల వద్దకు వచ్చి గేట్లు కొట్టడం, మద్యం కోసం హంగామా చేయడం వల్ల పక్క ఇళ్లలోని ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. నల్లకుంట ప్రజల నిర్ణయం ఆదర్శనీయం బెల్ట్ షాపులను నిషేధించినట్లు ప్రభుత్వం చెబుతున్నప్పటికీ క్షేత్రస్థాయిలో అనధికార మద్యం విక్రయాలు కొనసాగుతున్నాయని వార్డు సభ్యులు పేర్కొన్నారు. మద్యం దుకాణాల పని వేళలు ముగిసిన తర్వాత కూడా బెల్ట్ షాపుల ద్వారా మద్యం అందుబాటులోకి వస్తోందన్నారు. దమ్మపేట గ్రామ పంచాయతీ పరిధిలోని నల్లకుంట గ్రామంలో బెల్ట్ షాపులు నిర్వహించకుండా ప్రజలు ఐక్యంగా తీసుకున్న నిర్ణయం ఆదర్శప్రాయమని వారు పేర్కొన్నారు. నల్లకుంట తరహాలో ఇతర గ్రామాలు కూడా బెల్ట్ షాపులకు వ్యతిరేకంగా నిర్ణయం తీసుకోవాలని కోరారు. నివాస ప్రాంతాలకు దూరంగా అనధికార మద్యం విక్రయాలు జరగకుండా, ప్రజల భద్రతకు భంగం కలగకుండా అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని వార్డు సభ్యులు డిమాండ్ చేశారు. వినతిపత్రం అందజేసిన వారిలో పానుగంటి లక్ష్మణ్ గౌడ్, దారా రాము, రూపా రాంబాబు, బత్తుల సాయి ఉన్నారు.

## ఎఫ్ఎల్ఎన్ ద్వారా ప్రతి విద్యార్థికి ప్రాథమిక విద్యా నైపుణ్యాలు సాధించేలా ప్రణాళికలు రూపొందించాలి

-తరగతి వారీగా విద్యార్థులు సాధించాల్సిన ప్రాథమిక నైపుణ్యాలపై స్పష్టమైన లక్ష్యాలు నిర్దేశించాలి

-రెమిడియేషన్ తరగతులను 10 వారాల పాటు సమర్థవంతంగా నిర్వహించాలి

-కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు నాణ్యమైన అకడమిక్ ఫీల్డ్ విజిట్లు నిర్వహించాలి

-ఎఫ్ఎల్ఎన్ అమలుపై ప్రధానోపాధ్యాయులతో సమీక్షించిన కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి, ప్రతినిధి ఆగష్టు 31 ( తెలంగాణ పత్రిక )





ప్రాథమిక పాఠశాలల్లో ప్రతి విద్యార్థి ప్రాథమిక విద్యా నైపుణ్యాలను సాధించేలా స్పష్టమైన లక్ష్యాలను నిర్దేశించుకొని, పక్కా కార్యాచరణ ప్రణాళికతో ముందుకు వెళ్లాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు.సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో తొలిమెట్టు కార్యక్రమం అమలు, ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ (ఎఫ్ఎల్ఎన్)పై సంబంధిత ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. గత విద్యా సంవత్సరంలో సాధించిన ఎఫ్ఎల్ఎన్ ఫలితాలు, ప్రస్తుత విద్యా సంవత్సరంలో సాధించాల్సిన లెర్నింగ్ ఔట్‌కమ్స్, విద్యార్థుల ప్రాథమిక నైపుణ్యాల అభివృద్ధి, రెమిడియేషన్ కార్యక్రమాల అమలుపై అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ,ప్రాథమిక పాఠశాలల్లో పనిచేస్తున్న ప్రతి ఉపాధ్యాయుడు తనకు నిర్దేశించిన విద్యా లక్ష్యంపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ప్రతి తరగతిలో విద్యార్థులు సాధించాల్సిన ప్రాథమిక నైపుణ్యాలు ఏమిటో స్పష్టంగా నిర్దేశించుకొని, వాటిని సాధించే విధంగా బోధనా ప్రణాళికలు రూపొందించుకోవాలని సూచించారు. పెద్దపల్లి జిల్లాలో ప్రస్తుతం ఎఫ్ఆర్ఎస్72 శాతంగా ఉందని, దీనిని కనీసం 80 శాతానికి పెంచేలా ఉపాధ్యాయులు ప్రత్యేకంగా కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. విద్యార్థుల్లో ఎఫ్ఎల్ఎన్ స్థాయి పెరిగే కొద్దీ ఎఫ్ఆర్ఎస్ కూడా సహజంగానే మరింత మెరుగుపడుతుందని తెలిపారు. గత విద్యా సంవత్సరంలో 4, 5వ తరగతుల విద్యార్థులు ఎఫ్ఎల్ఎన్‌లో మంచి ఫలితాలు సాధించారని, ఈ విద్యా సంవత్సరంలో కూడా అదే ఫలితాలను కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. అదే సమయంలో 2, 3వ తరగతుల విద్యార్థులపై మరింత ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. విద్యార్థుల అభ్యసనలో ప్రారంభ దశలోనే పునాది నైపుణ్యాలను పటిష్టం చేస్తే తదుపరి తరగతుల్లో మెరుగైన ఫలితాలు సాధించవచ్చని తెలిపారు.తెలుగు, ఆంగ్లం, గణితం సబ్జెక్టుల్లో విద్యార్థులు సాధించాల్సిన లెర్నింగ్ ఔట్‌కమ్స్‌పై స్పష్టమైన గోల్స్ ఫిక్స్ చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. విద్యార్థుల ప్రస్తుత అభ్యసన స్థాయిని గుర్తించి, అందుకు అనుగుణంగా పాఠశాల వారీగా విద్యా ప్రణాళికలు రూపొందించుకోవాలని తెలిపారు. ఎఫ్ఎల్ఎన్‌కు అనుబంధంగా తోడుగా ప్రత్యేక రెమిడియేషన్ కార్యక్రమాన్ని కొనసాగించాలని కలెక్టర్ ఆదేశించారు. విద్యార్థుల్లో గుర్తించిన అభ్యసన లోపాలను అధిగమించేందుకు రెమిడియేషన్ తరగతులను 10 వారాల పాటు సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు. తెలుగు, ఆంగ్లం, గణితం సబ్జెక్టులకు సంబంధించి నిర్దేశించిన సిలబస్, లెర్నింగ్ ఔట్‌కమ్స్‌ను క్షుణ్ణంగా అమలు చేయాలని సూచించారు.ప్రతి ప్రధానోపాధ్యాయుడు తమ పాఠశాలకు సంబంధించి ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకోవాలని, ఉపాధ్యాయులతో ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహిస్తూ విద్యా లక్ష్యాల సాధనకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. కాంప్లెక్స్ సమావేశాల ద్వారా జిల్లా రిసోర్స్ పర్సన్స్ ఉపాధ్యాయులకు అవసరమైన అకడమిక్ మార్గదర్శకత్వం, అవగాహన కల్పించాలని సూచించారు. కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు తమ పరిధిలో నిపాఠశాలలను క్రమం తప్పకుండా సందర్శించి, కేవలం తనిఖీలకే పరిమితం కాకుండా నాణ్యమైన అకడమిక్ ఫీల్డ్ విజిట్లు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. ఉపాధ్యాయులకు అవసరమైన బోధనా సహకారం అందించడంతో పాటు విద్యార్థుల అభ్యసన స్థాయిని పరిశీలించాలని తెలిపారు. ప్రధానోపాధ్యాయులు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాధికారులు తమ పరిధిలోని ఉపాధ్యాయులతో ప్రత్యేక సమీక్ష సమావేశాలు నిర్వహించి నిర్దేశించిన విద్యా లక్ష్యాలను సాధించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రతి నెల తమకు కేటాయించిన పాఠశాలలను తప్పని సరిగా పర్యవేక్షించాలని ఆదేశించారు. పాఠశాలల పర్యవేక్షణ వివరాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని తెలిపారు. మండల స్థాయిలో, జిల్లా స్థాయిలో ప్రతి నెలా సమీక్ష సమావేశాలు నిర్వహించి ఎఫ్ఎల్ఎన్, తొలిమెట్టు, రెమిడియేషన్ కార్యక్రమాల అమలును సమీక్షించాలని సూచించారు. జిల్లాలో ఎఫ్ఎల్ఎన్, తొలిమెట్టు, రెమిడియేషన్ కార్యక్రమాల అమలులో మెరుగైన ఫలితాలు సాధించి ప్రథమ స్థానంలో నిలిచేలా అధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు సమన్వయం తో పనిచేయాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా అకడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ డాక్టర్ పి.ఎం. షేక్, జిల్లా రిసోర్స్ పర్సన్స్, మండల విద్యాధికారులు, ప్రధానోపాధ్యాయులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పేరుతో భూసేకరణ...తొమ్మిదేళ్లగా పరిహారం ఇవ్వని ప్రభుత్వాలు



**-చెరువు కట్టక్రింది భూ యజమానులకు ఐ న్యాయం చేయాలి**

**-బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు రేగుల సంతోష్ బాబు**

వేములవాడ, ఆగస్టు,31, తెలంగాణ పత్రిక.

వేములవాడ పట్టణంలో అభివృద్ధి పేరుతో చెరువు కట్టక్రింది ప్రాంతంలో గెజిట్ నంబర్ జి/29/2017 పరిధిలోని సుమారు 20 ఎకరాల 20 గుంటల భూమిని 2017లో భూసేకరణ కింద తీసుకున్నప్పటికీ,ఇప్పటివరకు అక్కడ ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టలేదని అదే సమయంలో భూమి యజమానులకు నష్టపరిహారం కూడా చెల్లించలేదని బీజేపీ ఓబీసీ మోర్చా రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు రేగుల సంతోష్ బాబు ఆరోపించారు.ఈ సమస్యపై సోమవారం రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్,వైటీడీఏ వైస్ చైర్మన్ లకు ప్రజావాణిలో వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో రాజన్న ఆలయ అభివృద్ధి కోసం భూసేకరణ జరిగి దాదాపు తొమ్మిది సంవత్సరాలు గడిచినా ప్రభుత్వం భూముల్లో ఎలాంటి అభివృద్ధి పనులు చేపట్టకపోవడం,భూ యజమానులకు నష్టపరిహారం అందించకపోవడం వల్ల దాదాపు 200 కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని తెలిపారు.ఈ భూముల్లో కొంతమందికి వారసత్వంగా భూములు లభించగా, మరికొందరు తమ పిల్లల వివాహాలు,ఉన్నత విద్య,భవిష్యత్ అవసరాల కోసం భూములను కొనుగోలు చేశారని పేర్కొన్నారు.అయితే భూసేకరణ పేరుతో సంవత్సరాలుగా ఆ భూములపై హక్కులు, వినియోగంపై అనిశ్చితి నెలకొనడంతో పేద,మధ్యత రగతి కుటుంబాలు తీవ్ర ఆందోళనకు గురవుతున్నా యన్నారు. గత ప్రభుత్వ హయాంలో భూముల్లో అభివృద్ధి చేస్తామని హామీలు ఇచ్చినా అవి అమలు కాలేదని సంతోష్ బాబు విమర్శించారు.2023లో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా బాధితులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చిందని,అయితే ఇప్పటివరకు సమస్య పరిష్కారం కాకపోవడం బాధాకరమన్నారు.ప్రభుత్వం వెంటనే స్పందించి భూమి యజమానులకు ప్రస్తుత మార్కెట్ విలువ ప్రకారం నష్టపరిహారం చెల్లించాలన్నారు. గతంలో వేములవాడ బద్ది పోచమ్మ దేవాలయ అభివృద్ధి సందర్భంగా నిర్వాసితులకు ప్యాకేజీ అందించిన విధంగానే చెరువు కట్టక్రింది భూముల యజమానులకు కూడా అదే విధంగా ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించి ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.బాధిత కుటుంబాల సమస్యను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పరిష్కరించి,వారికి తగిన న్యాయం చేయాలని బీజేపీ పక్షాన డిమాండ్ చేస్తున్నట్లు రేగుల సంతోష్ బాబు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ జక్కుల తిరుపతి,పార్టీ నాయకులు మాల్లారం తిరుపతి,కోరేపు వెంకటేష్,ఖమ్మం పృథ్వీరాజ్ లతో పాటు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ఉచిత నేత్ర పరీక్షల శిబిరం

కామారెడ్డి, ఆగస్టు 31,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

తెలంగాణా ప్రభుత్వ ఆదేశాల మేరకు కంటి దానంపై ప్రజల్లో అవగాహన పెంచడం, స్వచ్ఛంద నేత్రదాన ప్రతిజ్ఞలను ప్రోత్సహించడం , కార్నియల్ దానానికి సంబంధించిన అపోహలను, మూఢనమ్మకాలను తొలగించే లక్ష్యంతో 25 ఆగస్టు నుండి 8 సెప్టెంబర్ 2026 వరకు తెలంగాణ వ్యాప్తంగా 41వ జాతీయ నేత్రదాన పక్షోత్సవాలను నిర్వహిస్తున్నారు . ఈ కార్యక్రమం లో భాగంగా సోమవారం కామారెడ్డి జిల్లా వైద్య ఐ ఆరోగ్య శాఖ , కామారెడ్డీ అధ్వర్యం లో జిల్లా కలెక్టరేట్ కార్యాలయం లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. సమాజంలో నేత్ర ఆరోగ్యంపై అవగాహన పెంచడం మరియు దృష్టి సమస్యలతో బాధపడుతున్న వారికి వైద్య సహాయం అందించే లక్ష్యంతో జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ఉచిత నేత్ర పరీక్షల క్యాంప్, అవగాహన సదస్సు నేత్ర దాన ప్రతిజ్ఞ ప్రచారం కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడం జరిగింది. కార్యక్రమ ముఖ్య ఉద్దేశం: ప్రభుత్వ ఉద్యోగులు, సిబ్బంది మరియు కలెక్టరేట్ కు వచ్చే సాధారణ



ప్రజలందరికీ ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి తగిన సలహాలు, సూచనలు అందించడం మరియు నేత్ర దానం యొక్క ప్రాముఖ్యతపై ప్రతిజ్ఞ చేయించడం. కార్యక్రమ వివరాలు ఉచిత కంటి పరీక్షలు నిపుణులైన నేత్ర వైద్య నిపుణుల ద్వారా కలెక్టరేట్ సిబ్బందికి మరియు ప్రజలకు కంప్యూటరీకృత నేత్ర పరీక్షలు నిర్వహించారు. ఇట్టి శిబిరం లో 175 మందికి కంటి పరీక్షలు చేయడం జరిగింది 113 మందికి కంటి అద్దాలు పంపిణి చేయడం జరిగింది. దైనందిన జీవితంలో కంటి చూపును సంరక్షించుకోవడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు, డిజిటల్ స్క్రీన్ల వల్ల కలిగే



కంటి అలసటను నివారించే మార్గాలపై స్పష్టమైన అవగాహన కల్పించారు. నేత్ర దాన ప్రతిజ్ఞ: అంధత్వాన్ని నివారించడంలో నేత్ర దానం యొక్క ప్రాముఖ్యతను వివరించి, జిల్లా అధికారులచేత మరియు ఉద్యోగులు , పలువురిచే నేత్ర దాన ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అడిశనల్ కలెక్టర్ విక్టర్ , జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.వెంకటి , ఆప్థాల్మిక్ ఆఫీసర్లు శ్రీ రవిందర్ , శ్రీ హరి కిషన్ వైద్యులు డా.మారుతి బాబు, డా.సంతోష్ ఆశాలు, ఏ.ఎన్.ఎం.లు మరియు జిల్లా స్థాయి అధికారులు, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది, కలెక్టరేట్ ఉద్యోగులు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని ఈ శిబిరాన్ని విజయవంతం చేశారు.

# బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో విముక్త జాతుల దినోత్సవం

కామారెడ్డి, ఆగస్టు 31, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఐడీఓసీ మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో సోమవారం బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో విముక్త జాతుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీ విక్టర్ హాజరయ్యారు. డిప్యూటీ కలెక్టర్ రవి తేజ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు జ్యోతిబా ఫూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ అధికారి నర్సయ్య , ఏబీసీడీఓ శ్రీ చక్రధర్ , బీసీ సంఘాల నాయకులు, సంచార జాతులు విముక్త జాతుల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంఘ నాయకులు మాట్లాడుతూ, సంచార జాతులు, విముక్త జాతులు



ఎదుర్కొంటున్న సామాజిక, ఆర్థిక, విద్యా మరియు ఉపాధి సమస్యలను వివరించారు. వారి అభివృద్ధికి ప్రభుత్వం మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీ విక్టర్ మాట్లాడుతూ, సంచార మరియు విముక్త జాతుల అభివృద్ధికి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన వారు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. విద్య, ఉపాధి, ఆర్థిక అభివృద్ధి ద్వారా సమాజంలో అన్ని వర్గాలు సమానంగా అభివృద్ధి చెందేలా కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సాపా శివరాము, కొత్తపల్లి మల్లయ్య, రాజయ్య, నీల నాగరాజు, మొండి శ్రీనివాస్, నాగరాజు, మందుల శ్రీనివాస్, జనార్ధన్, లక్మణ్, లింబాద్రి, నరేష్, స్వప్న, అశ్వక్, శాంతయ్య, శ్రీకర్ తదితర బీసీ సంఘాల నాయకులు, సంచార జాతులు , విముక్త జాతుల ప్రతినిధులు పాల్గొన్నారు. బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమం విజయవంతంగా జరిగింది.

# ప్లాస్టిక్ రీసైక్లింగ్ యూనిట్ ఏర్పాటును అడ్డుకోవాలి

**-మార్చాల గ్రామస్తుల డిమాండ్**

తెలంగాణ పత్రిక (కల్వకుర్తి ప్రతినిధి) ఆగస్టు 31.

కల్వకుర్తి మండలం మార్చాల గ్రామంలోని పల్లగుట్ట ప్రాంతంలో ప్లాస్టిక్ రీసైక్లింగ్ యూనిట్ ఏర్పాటును వ్యతిరేకిస్తూ గ్రామస్తులు ఆందోళనకు దిగారు. యూనిట్ ఏర్పాటుతో గ్రామ పర్యావరణానికి, ప్రజల ఆరోగ్యానికి ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.ఈ మేరకు గ్రామస్తులు పెద్ద ఎత్తున సంతకాల సేకరణ చేపట్టారు. అనంతరం సోమవారం జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. పల్లగుట్ట ప్రాంతంలో ప్లాస్టిక్ రీసైక్లింగ్ యూనిట్ ఏర్పాటు ప్రతిపాదనను పరిశీలించి, ప్రజల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోవాలని కోరారు.ప్లాస్టిక్ రీసైక్లింగ్ పరిశ్రమ వల్ల కాలుష్యం పెరిగే అవకాశం ఉందని, సమీపంలోని ప్రజలు, రైతులు, పర్యావరణంపై ప్రతికూల ప్రభావం పడవచ్చని గ్రామస్తులు పేర్కొన్నారు. ప్రజల ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తూ యూనిట్ ఏర్పాటును నిలిపివేయాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, జేఏసీ నాయకులు,గ్రామ



పెద్దలు, యువకులు, పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఆష్ట లో దోమల మందు పిచికారీ




ముధోల్: 31ఆగస్టు(తెలంగాణ పత్రిక)

మండలంలోని ఆష్ట గ్రామంలో దోమల నివారణకు గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో సర్పంచ్ రావుల లావణ్య శ్రీనివాస్ ఆధ్వర్యంలో ప్రత్యేక చర్యలు చేపట్టారు. సోమవారం గ్రామంలోని ప్రధాన వీధులు,నివాస ప్రాంతాల్లో దోమల మందును(ఫాగింగ్) పిచికారీ చేశారు. దోమల వల్ల వ్యాధులు వ్యాపించకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు సర్పంచ్ తెలిపారు. వర్షాకాల దృశ్య సీజనల్ వ్యాధులు ప్రబలకుండా దోమల బెడద తీరుస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

# కోటగిరి మండల మహిళా సమైక్య నూతన కమిటీ ఎన్నిక



కోటగిరి తెలంగాణ పత్రిక ఆగస్టు 31.

కోటగిరి మండల కేంద్రంలోని రైతు వేదిక కార్యాలయంలో మండల మహిళా సమాఖ్య వార్షిక మహాసభను ఏపిఎం భాస్కర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా స్థానిక సర్పంచ్ బర్ల మధుకర్ హాజరై సమావేశంలో పాల్గొన్నారు. అనంతరం మండల మహిళా సమైక్య నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

1)అధ్యక్షురాలుగా సుజాత బకర్ ఫారం,,

2) కార్యదర్శి.. వాగ్మారే భాగ్యశ్రీ ఎత్తోండ,,

3) కోశాధికారిగా గంగాలత ఎత్తోండ వారిని ఎన్నుకున్నారని ఏపిఎం భాస్కర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బర్ల మధుకర్ ఎంపీడీవో విష్ణు ఏపీఎం భాస్కర్ సీసీలు సాయిబాబా నాగరాజు సాయిబాబా నాగలక్ష్మి రమేష్, అకౌంటెంట్ వివిధ గ్రామ సంఘాల అధ్యక్షురాలు కార్యదర్శులుతదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసి యువతి శిరీష మృతికి న్యాయం చేయాలి: కోరం వెంకటేశ్వర్లు (గణేష్)



కొత్తగూడెం ఆగస్టు 31 తెలంగాణ పత్రిక

హైదరాబాద్‌లోని ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో నర్సుగా పనిచేస్తున్న ములకలపల్లి మండలం చాటుగూడెం గ్రామానికి చెందిన ఆదివాసి యువతి ఊకే శిరీష మృతిపై పలు అనుమానాలు ఉన్నాయని, ఈ ఘటనపై పోలీసులు పూర్తిస్థాయిలో, నిష్పక్షపాతంగా విచారణ జరపాలని ఆదివాసి రాష్ట్ర నాయకుడు కోరం వెంకటేశ్వర్లు (గణేష్) డిమాండ్ చేశారు. ఆదివాసి యువతుల భద్రత అందరి బాధ్యతని ఆయన పేర్కొన్నారు. ఇల్లందు కేంద్రంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ నాయకులు, ఆదివాసి సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ (జీఘాజ) ప్రతినిధులతో కలిసి కోరం వెంకటేశ్వర్లు (గణేష్) పాల్గొని మాట్లాడారు. ముఖ్య డిమాండ్లు: శిరీష మృతికి కారణమైన బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి. బాధిత కుటుంబానికి వెంటనే తగిన న్యాయం అందించాలి. ఘటనపై సమగ్ర విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించాలి. శిరీష మృతికి న్యాయం జరిగే వరకు తమ పోరాటం ఆగదని ఈ సందర్భంగా నాయకులు స్పష్టం చేశారు.ఈ సమావేశంలో రాష్ట్ర సెక్రటరీ సనప విష్ణు, మండలాధ్యక్షులు చింత ఉపేందర్, ఊకే చైతన్య, సనప గోవర్ధన్, కిన్నెర కిశోర్, మేసాల రామచంద్రు, కల్తీ రవీందర్, రాష్ట్ర జాయింట్ సెక్రటరీ దానసరి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## స్మార్ట్ రేషన్ కార్డులు ప్రతి కుటుంబానికి అందేలా చర్యలు తీసుకుంటాం

**-కామారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ ఉప్పు ఉమారాణి**



**కామారెడ్డి, ఆగస్టు 31, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**

స్మార్ట్ రేషన్ కార్డులు కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని ప్రతి కుటుంబానికి అందేలా చర్యలు తీసుకుంటున్నామని మున్సిపల్ ఛైర్పర్సన్ ఇప్ప ఉమారాణి అన్నారు. సోమవారం మున్సిపల్ పరిధిలోని 13వ వార్డులో వనమహోత్సవం, స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. మొక్కలు నాటి వనమహోత్సవాన్ని ప్రారంభించారు. అర్హులైన లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఆమె మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని కోరారు. పచ్చదనం పెంపొందించడం, పర్యావరణాన్ని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీఈ హన్మంతరావు, కౌన్సిలర్లు లలిత చిట్టిబాబు, అంజాద్, వాజీద్, బబ్లు, జావీద్, సిద్దిక్, సత్యం, భాస్కర్ గౌడ్, మున్సిపల్ అధికారులు అక్తర్, వార్డు ఆఫీసర్ వినయ్ పాల్గొన్నారు.

## పార్టీ నాయకులకు, కార్యకర్తలకు విజ్ఞప్తి




**తెలంగాణ పత్రిక దమ్మపేట ఆగస్టు 31**

అశ్వారావుపేటలో మన పార్టీ ఆధ్వర్యంలో తలపెట్టిన భారీ నిరసన కార్యక్రమానికి మండలంలోని అన్ని పంచాయతీల నుండి పార్టీ శ్రేణులు, బినాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలిరావాలని కోరుతున్నాము. ఈ నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ప్రతి గ్రామంలో నాయకులు, కార్యకర్తలు వెంటనే అత్యవసర సమావేశం ఏర్పాటు చేసుకోవాలి. మన గ్రామం నుండి గరిష్ట సంఖ్యలో జనాలు హాజరయ్యేలా ప్రణాళిక సిద్ధం చేసుకోవాలి. కార్యక్రమానికి వచ్చే వారందరూ నిర్ణీత సమయానికి చేరుకోవాలి. వీలైనంత వరకు ప్రతి ఒక్కరూ గులాబీ రంగు దుస్తులు ధరించి రావాల్సిందిగా మనవి.

## సింగిల్ విండో చైర్మన్ కార్యదర్శులకు సన్మానం



**కామారెడ్డి, ఆగస్టు 31, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**

కామారెడ్డి జిల్లా దోమకొండ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ గా నియామకమైన అనంతరెడ్డి నీ సొసైటీ కార్యదర్శి పన్యాల బాలిరెడ్డిలను స్థానిక మాజీ జెడ్పిటిసి తీగల తిరుమల గౌడ్ సోమవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సొసైటీ పరిధిలోని గ్రామాల రైతుల సమస్యల పరిష్కారానికి చైర్మన్ డైరెక్టారు కార్యదర్శి కృషి చేయాలని ఆయన కోరారు.

# 10వేల ఇందిరమ్మ ఇండ్ల మంజూరుకి కృషి చేస్తా

**-రాజకీయాల కతీతంగా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు**
**-ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్**

**రాయికల్ మండల ఆగస్టు 31(తెలంగాణ పత్రిక ):**

నిరుపేదలకు సొంతింటి కల నెరవేర్చేందుకు జగిత్యాల నియోజకవర్గానికి 10వేల ఇందిరమ్మ ఇండ్ల మంజూరుకి కృషి చేస్తానని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు.సోమవారం జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణానికి చెందిన ఇందిరమ్మ లబ్ధిదారులు తాటిపాముల మంజూష రాజశేఖర్,మండలంలోని చింతలూరు గ్రామానికి చెందిన కండ్ల పెల్లి భీమరాజు నర్సయ్య, రామజీపేట గ్రామానికి చెందిన సుర మౌనిక విజయ్, కమిరె లక్ష్మి రాజం,ఇటిక్యాల గ్రామానికి చెందిన నేరెళ్ల కిష్టమ్మ లక్ష్మయ్య లకు చెందిన ఇందిరమ్మ గృహప్రవేశాలకు ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభించి కానుకలు అందించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గానికి మొదటి విడత 3500, 2వ విడత 2 వేల ఇందిరమ్మ ఇళ్లు



మంజూరు అయ్యాయన్నారు.గ్రామ గ్రామాన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలతో పండగ వాతావరణం నెలకొందన్నారు. జగిత్యాల పట్టణానికి 4500 డబల్ బెడ్ రూమ్ ఇండ్ల మంజూరు చేసిన కేసీఆర్ కు అదేవిదంగా మౌలిక సదుపాయాలు కల్పన కోసం 36 కోట్లు నిధులు మంజూరు చేసిన సీఎం రేవంత్ రెడ్డి లకు ప్రజల పక్షాన ధన్యవాదాలు తెలుపుతున్న అన్నారు. రేవు దాటాక తెప్ప తగిలేసే రకం కాదు నేను అని జగిత్యాల నియోజకవర్గ ప్రజలకు అభివృద్ధి సంక్షేమ రెండు చేకూర్చే విధంగా కృషి చేస్తానన్నారు. ఒక్కో గ్రామానికి 20 చొప్పున ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కాగా దాదాపు 1 కోటి రూపాయల నిధులు లబ్ధిదారుల ఖాతాలో నేరుగా జమ అయ్యాయన్నారు. గత ప్రభుత్వంలో గ్రామాల్లో ఇండ్ల మంజూరు చేయలేక పోయామని కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో సొంత స్థలం ఉన్న నిరుపేద కుటుంబాలకు 5 లక్షల రూపాయలతో సొంతింటి కల నెరవేరుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఆత్మ చైర్మన్ కాటిపేల్లి గంగారెడ్డి,పిఎసిఎస్ చైర్మన్ మల్లారెడ్డి,సర్పంచులు వనిత రమేష్,మోహన్, అంజన్న,మల్లేశం,బోదాసు చంద్రశేఖర్,నీరటి శ్రీనివాస్,కౌన్సిలర్ పల్లికొండ గంగాధర్,కో ఆప్షన్ సభ్యులు ఇర్ఫాన్,రాయికల్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు వాసం రాజేందర్,నాయకులు కోల శ్రీనివాస్,తంగెళ్ల రమేష్,అచ్యుత్ రావు,గన్నే రాజారెడ్డి,మహేందర్ బాబు,మచ్చ శేఖర్,మురళి,రాజేష్,ముఖీద్,మరిపెల్లి శ్రీనివాస్ గౌడ్,సామల్ల వేణు,జలెందర్,గుజ్జుల మోహన్ రెడ్డి,భూమేష్,పడిగేల నర్సింహా,అంబాల రాము, తదితరులు పాల్గొన్నారు.

# ఆహార నాణ్యత, పరిశుభ్రత ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలి

**-జిల్లా ఆహార భద్రతాధికారి విక్రమ్**

**కామారెడ్డి , ఆగస్టు 31, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**

కామారెడ్డి పట్టణంలోని న్యూ బస్ స్టాండ్ పరిసరాల్లో ఉన్న పలు హోటళ్లు, రెస్టారెంట్లను ఆహార భద్రతాధికారి జి. విక్రమ్ సోమవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా హోటళ్లు, రెస్టారెంట్లలో ఆహార పదార్థాల తయారీ, నిల్వ, వంటశాలల పరిశుభ్రత, వినియోగిస్తున్న పరికరాలను పరిశీలించారు. తనిఖీల్లో కొన్ని హోటళ్లు, రెస్టారెంట్ల వంటశాలలు అపరిశుభ్రంగా ఉన్నట్లు గుర్తించినట్లు ఆహార భద్రతాధికారి తెలిపారు. అదేవిధంగా ఆహార పదార్థాల తయారీలో స్టెయిన్‌లెస్ స్టీల్ కత్తులకు బదులుగా ఇనుప కత్తులను వినియోగిస్తున్నట్లు గుర్తించామని పేర్కొన్నారు. ఆహార పదార్థాల తయారీ, విక్రయాల్లో పరిశుభ్రతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని ఆహార భద్రతాధికారి జి. విక్రమ్ హోటల్, రెస్టారెంట్ యజమానులకు సూచించారు. నిబంధనలు పాటించని సంబంధిత



యజమానులకు మెరుగుదల నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు. నోటీసుల్లో పేర్కొన్న సూచనలను నిర్దేశిత సమయంలోగా అమలు చేసి వంటశాలల్లో పరిశుభ్రమైన వాతావరణాన్ని కల్పించాలని సూచించారు. తనిఖీల సందర్భంగా గుర్తించిన లోపాలను సరిదిద్దకపోతే, ఆహార భద్రతా నిబంధనల ప్రకారం సంబంధిత వారిపై కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు. ప్రజలకు నాణ్యమైన, సురక్షితమైన ఆహారం అందేలా హోటళ్లు, రెస్టారెంట్లలో నిరంతరం తనిఖీలు నిర్వహిస్తామని ఆహార భద్రతాధికారి జి. విక్రమ్



తెలిపారు.

# చౌదరిగూడలో పాముల భయం.. పట్టించుకోని అధికారులు

శంషాబాద్ మండలంపరిధిలోని చౌదరిగూడ గ్రామంలో పాముల భయం ప్రజలను వెంటాడు తోంది.. గ్రామంలోని పిరంగినాల ప్రాంతంలో చెట్లు, పొదలు విపరీతంగా పెరిగిపోవడంతో పాములు జనావాసాల్లోకి వస్తున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే పాములు గ్రామంలోకి రావడం ఇది ఐదవ సారి కావడంతో గ్రామస్తుల్లో భయాందోళన మరింత పెరిగింది.గ్రామంలోని పినంగినాల ప్రాంతంలో చెట్లు, పొదలు దట్టంగా పెరిగిపోయాయి.దీంతో ఈ ప్రాంతం పాములకు ఆవాసంగా మారిందని స్థానికులు చెబుతున్నారు. రాత్రి సమయాల్లో ఇళ్ల పరిసరాల్లోకి పాములు వస్తుండటంతో ప్రజలు భయంతో బయటకు రావడా నికి కూడా జంకుతున్నారు.ముఖ్యంగా చిన్నపిల్లలు, వృద్ధులు ఉన్న కుటుంబాలు ఆందోళన చెందుతు న్నాయి. ఇప్పటికే పాములు గ్రామంలోకి రావడం ఐదవ సారి అని స్థానికులు చెబుతున్నారు.ప్రతిసారి పాములను గుర్తించి తొలగిస్తున్నప్పటికీ సమస్యకు శాశ్వత పరిష్కారం మాత్రం లభించడం లేదని వాపోతున్నారు.

**స్థానికుల డిమాండ్**

పెరిగిపోయిన చెట్లు, పొదలను వెంటనే తొలగిం చాలని. గ్రామంలోని పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచాలని.. పాములు జనావాసాల్లోకి రాకుండా



అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఇప్పటికే ఐదుసార్లు పాములు గ్రామంలోకి వచ్చిన నేపథ్యంలో.. అధికారులు ఇప్పటికైనా స్పందించి తక్షణ చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది ప్రజలకు ఎలాంటి ప్రమాదం జరగకముందే సంబంధిత అధికారులు స్పందించి చెట్లు, పొదలను తొలగించి, గ్రామస్తుల భయాన్ని పోగొట్టాలని స్థానికులు కోరుతున్నారు.

**ప్రమాదకరంగా కరెంట్ ట్రాన్స్‌ఫార్మర్**

మూలమలుపులో ఏర్పాటు చేసిన కరెంట్ ట్రాన్స్‌ఫార్మర్ ప్రమాదకరంగా మారింది. ట్రాన్స్‌ఫా ర్మర్ చుట్టూ పిచ్చి తీగలు, చెట్లు పెరిగిపో వడంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మూలమలుపు కావడం తో వాహనదారులకు ట్రాన్స్‌ఫార్మర్ సరిగ్గా కనిపించక పోవడంతో ప్రమాదం జరిగే అవకాశం ఉందని



స్థానికులు చెబుతున్నారు.మరోవైపు ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ పెరిగిన పిచ్చి తీగల కారణంగా విద్యుత్ ప్రమాదం జరిగే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా విద్యుత్ శాఖ అధికారులు స్పందించి ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ ఉన్న పిచ్చి తీగలను తొలగించి,ప్రమాద నివారణకు తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# అక్రమంగా నిల్వ ఉంచిన 150 బియ్యం సంచులు స్వాధీనం

**నంగునూరు ఆగస్టు 31(తెలంగాణ పత్రిక):**

నమ్మదగిన సమాచారం మేరకు రాజగోపాల్‌పేట పోలీసులు, సిద్దిపేట టాస్క్‌ఫోర్స్ సిబ్బంది సంయుక్తంగా నిర్వహించిన తనిఖీల్లో అక్రమంగా నిల్వ ఉంచిన బియ్యం సంచులను స్వాధీనం చేసుకున్నారు. సోమవారం ఉదయం సుమారు 11 గంటల సమయంలో సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం రాంచంద్రాపూర్ మధిర గ్రామంలో పోలీసులు తనిఖీలు చేపట్టారు. గ్రామానికి చెందిన మోతె సాయి తరుణ్ (24) ఇంటి ఆవరణలోని రేకుల షెడ్‌లో, అలాగే ఇంటి ముందు అక్రమంగా నిల్వ ఉంచిన సుమారు



150 సంచుల బియ్యాన్ని పోలీసులు గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న బియ్యాన్ని తదుపరి చర్యల నిమిత్తం సివిల్ సప్లైస్ శాఖ అధికారులకు అప్పగించినట్లు రాజగోపాల్‌పేట పోలీస్ స్టేషన్ ఎస్ఐ వివేక్ తెలిపారు. బియ్యాన్ని అక్రమంగా నిల్వ ఉంచిన ఘటనపై సివిల్ సప్లైస్ అధికారులు నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోనున్నట్లు పేర్కొన్నారు. అక్రమంగా బియ్యం నిల్వ చేయడం, తరలించడం వంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు.

# ఆదివాసీ యువతిపై హత్య కు పాల్పడిన శానాద్ ఉల్లా ఖాన్ అనే వ్యక్తి ని వెంటనే ఎన్కౌంటర్ చేయాలి

-అమయాకపు ఆదివాసీ యువతి నర్సు ఊకే శిరీష పై అత్యాచారానికి పాల్పడిన నిందితులను కఠినంగా ఉరి శిక్ష విధించాలి.

-మహిళా సిబ్బంది కి రక్షణ లేని ఫైమ్ కేర్ మల్టీ స్పెషాలిటీ ప్రైవేటు ఆసుపత్రి ని తక్షణమే సీజ్ చేయాలి.

-ఆదివాసీ యువతి పై జరిగిన లైంగిక హత్య కాండను ఖండించాలి.

-ఎస్ఎఫ్ఐ మండల ప్రధాన కార్యదర్శి ముదిగొండ ప్రశాంత్ డిమాండ్.







భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక ఆగస్టు 31

ములకలపల్లి మండలంలో ఆదివాసీ యువతి పై అత్యాచారానికి పాల్పడిన శానాద్ ఉల్లా ఖాన్ ను వెంటనే ఎన్కౌంటర్ చేయాలని ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి ముదిగొండ ప్రశాంత్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలోని ఊకే శిరీష పై జరిగిన హత్యా కు వ్యతిరేకంగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ముదిగొండ ప్రశాంత్ మాట్లాడారు మండల పరిధిలోని చౌటిగూడేం గ్రామనికి చెందిన ఆదివాసీ యువతి గ్రామీణ ప్రాంతాల్లో పుట్టి ఉన్నత చదువులు చదువుకొని హైదరాబాద్ పట్టణంలో తుక్కు గూడ లోని చిన్న పాటి ఉద్యోగం చేసుకుంటూ జీవిస్తుంటే కొందరు కసాయి రౌడీ మూకలు ఓర్వలేక నర్సు ఊకే శిరీష పై అఘాయిత్యానికి పాల్పడిన దోషులను కఠినంగా శిక్ష విధించాలని డిమాండ్ చేశారు. చిన్న నాటి నుంచి ఎంతో ప్రేమతో పెంచుకున్న తల్లి కడుపు క్రోస ఆ తల్లి కే తెలుస్తోంది ఇంత కిరాతక నికి పాల్పడిన దోషులను ఉరి శిక్ష విధించాలని డిమాండ్ చేశారు. రోజు రోజుకు దేశంలో రాష్ట్రంలో మహిళలకు రక్షణ లేకుండా పోతుందని ఈ దారుణానికి ఒడిగట్టిన బీహార్ రౌడీ మూకలను వెంటనే కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఊకే శిరీష కు జరిగిన అన్యాయం మరో మహిళ కు జారకుండా ఉండాలంటే నర్సు ఊకే శిరీష పై లైంగిక హత్యా కు పాల్పడిన శానాద్ ఉల్లా ఖాన్ కు సహకరించిన రౌడీ గుండాలను వెంటనే ఎన్కౌంటర్ చేయాలని డిమాండ్ చేశారు. నర్సు ఊకే శిరీష పై అత్యాచారం పై ప్రభుత్వం సమగ్రంగా విచారణ జరిపించి దోషులను తక్షణమే కఠినమైన శిక్ష విధించాలని డిమాండ్ చేశారు. మృతురాలు ఊకే శిరీష కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వం తరుపున వెంటనే అందుకొని భరోసా కల్పించాలని డిమాండ్ చేశారు. మహిళా సిబ్బంది కి రక్షణ లేని ఫైమ్ కేర్ మల్టీ స్పెషాలిటీ ప్రైవేటు ఆసుపత్రి పై తక్షణమే ప్రభుత్వం చర్యలు తీసుకొని ఆసుపత్రి ని వెంటనే సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. ఊకే శిరీష కుటుంబానికి న్యాయం జరిగే వరకూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పోరాడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షులు శనగవరపు సంజయ్, నకిరేకంటి శరత్ కళ్యాణ్,కత్తి దాసు,వంశీ,మనోజ్, శేఖర్,సాంబ, దీపక్, ఎస్కే యాసిన్,సౌమ్య, సంధ్య రాణి, లావణ్య, రమ్య,సానియా, లక్ష్మీ, ప్రసన్న, తదితరులు పాల్గొన్నారు.

## పదవి విరమణ పొందిన పోలీసు అధికారులకు ఎస్పీ అక్షాన్ష్ యాదవ్ ఐపీఎస్ ఘన సన్మానం

తెలంగాణ పత్రిక ఆగస్టు 31 యాదాద్రి భువనగిరి:

పదవి విరమణ పొందిన పోలీసు అధికారులను సోమవారం యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్పీ అక్షాన్ష్ యాదవ్ ఐపీఎస్ ఘనంగా సన్మానించారు. భువనగిరి టౌన్ పోలీస్ స్టేషన్కు చెందిన ఎస్ఐ రామకృష్ణ రెడ్డి, ఏఎస్ఐ వీరేశం పదవీ విరమణ సందర్భంగా వారిని శాలువా తో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ శాఖలో వారు అందించిన సుదీర్ఘ సేవలను, విధి నిర్వహణలో ప్రదర్శించిన అంకితభావం, క్రమశిక్షణ, నిజాయితీ, వృత్తి నిబద్ధత మరియు ప్రజాసేవా దృక్పథాన్ని అభినందించారు. ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణలో వారు అందించిన సేవలు పోలీస్ శాఖకు విలువైనవని, వారి




అనుభవం మరియు సేవా స్ఫూర్తి యువ పోలీసు సిబ్బందికి ఆదర్శంగా నిలుస్తాయని ఎస్పీ పేర్కొన్నారు. సుదీర్ఘకాలం పోలీస్ శాఖకు, ప్రజలకు అంకితభావంతో సేవలందించినందుకు ఎస్ఐ రామ కృష్ణ రెడ్డి, ఏఎస్ఐ వీరేశంలకు జిల్లా పోలీస్ శాఖ తరఫున ఎస్పీ కృతజ్ఞతలు తెలిపారు.విరమణ అనంతరం వారు తమ కుటుంబ సభ్యులతో కలిసి ఆరోగ్య




కరమైన, ప్రశాంతమైన మరియు సంతోషకరమైన జీవితాన్ని గడపాలని ఆకాంక్షిస్తూ ఎస్పీ శుభాకాంక్షలు తెలిపారు.పదవికి విరామం మాత్రమే... సేవా స్ఫూర్తికి కాదు.వారి సేవా వారసత్వం పోలీస్ శాఖలో ఎల్లప్పుడూ స్ఫూర్తిగా నిలుస్తుంది అన్నారు.

## ప్రజల సొంతింటి కల సాకారం చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం







-భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

తెలంగాణ పత్రిక ఆగస్టు 31 యాదాద్రి భువనగిరి :

యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలోని సింగన్నగూడెం వద్ద నిర్మించిన 444 డబుల్ బెడ్రూమ్ ఇళ్లలో సిద్ధం చేసిన 120 ఇళ్లను భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సోమవారం లబ్ధిదారులకు అందించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సామూహిక గృహ ప్రవేశ కార్యక్రమాన్ని ప్రారంభించి, లబ్ధిదారులతో కలిసి పూజా కార్యక్రమంలో పాల్గొని నూతన గృహాల్లోకి ఎమ్మెల్యే గృహప్రవేశం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి పేద కుటుంబానికి సొంతింటి కలను సాకారం చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. గత ప్రభుత్వం డబుల్ బెడ్రూమ్ ఇళ్ల పేరుతో పేద ప్రజలను సంవత్సరాల తరబడి ఎదురుచూపులకు పరిమితం చేసిందని ఎమ్మెల్యే విమర్శించారు. ఇళ్ల నిర్మాణం చేపట్టినా వాటిని పూర్తి చేసి అర్హులైన లబ్ధిదారులకు అందించడంలో గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను ఆచరణ లో అమలు చేయకుండా కేవలం ప్రచారానికే పరిమితం చేసిందని విమర్శించారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పెండింగ్లో ఉన్న ఇళ్లను పూర్తి చేసి అర్హులైన లబ్ధిదారులకు అందిస్తున్నామని తెలిపారు. ఇప్పటికే 3,500 ఇళ్లను మంజూరు చేశాం. 1600 ఇళ్లని పూర్తి చేసాం. కొత్తగా మరో 2,000 ఇళ్లను కేటాయిస్తున్నామన్నారు. ప్రజల సమస్యలు మాకు తెలుసు.. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేరేలా చర్యలు తీసుకుంటామన్నారు. సాగునీరు, తాగునీటి కాలువల పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తాం. రూ. 1,500 కోట్లతో భువనగిరి నియోజకవర్గంలో వివిధ అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని పార్టీ ఏదైనా పర్వాలేదు.. ప్రజలందరూ మాకు సమానమే. రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి, సంక్షేమమే మా లక్ష్యం. గత ప్రభుత్వ హయాంలో కాగితాలకే పరిమితమైన అభివృద్ధికి భిన్నంగా, ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజల కళ్లముందే అభివృద్ధి పనులు జరుగుతున్నాయని ఎమ్మెల్యే అన్నారు. ఆఖరి మెట్టు ఎక్కితేనే విజయం. ప్రారంభించిన ప్రతి అభివృద్ధి పనిని పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడమే మా లక్ష్యం. పేదల సంక్షేమం, నియోజకవర్గ అభివృద్ధి విషయంలో ఎక్కడా రాజీ పడేది లేదు" అని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ తంగళ్లపల్లి శ్రీవాణి-రవికుమార్, అడిషనల్ కలెక్టర్ భాస్కరరావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అవేస్ చిస్తి, హౌసింగ్ పీడీ చంద్రకళ,మున్సిపల్ కమిషనర్ చంద్రప్రకాష్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కూర వెంకటేష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మున్సిపల్ కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, అధికారులు, ఇతర ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు..

## ఉమామహేశ్వర స్వామి ఆలయంలో ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ప్రత్యేక పూజలు

తెలంగాణ పత్రిక ఆగస్టు 31 బీబీనగర్ :

యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండలం మహాదేవపూర్ గ్రామంలోని ఉమామహేశ్వర స్వామి, సంతాన వేణుగోపాల స్వామి ఆలయాలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకుల వేద మంత్రోచ్చారణల మధ్య స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. భక్తిశ్రద్ధలతో స్వామివారిని దర్శించుకుని ఆలయ ప్రాంగణంలో ఆధ్యాత్మిక వాతావరణంలో పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం ఆలయ అర్చకులు ఎమ్మెల్యే బీర్ల అయిల య్యకు స్వామివారి తీర్థప్రసాదాలు అందించి ఆశీర్వది ంచారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని, నియోజకవర్గ ప్రజలపై స్వామివారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. మహాదేవపూర్ గ్రామంలోని ఈ పురాతన ఆలయాల అభివృద్ధి, భక్తులకు మెరుగైన సౌకర్యాల కల్పనకు అవసరమైన సహకారం అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ పూజా కార్యక్రమంలో ఆల య అర్చకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ ఉత్సవ సన్నాక సమావేశం




కామారెడ్డి ,ఆగస్టు 31, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా ఎస్పీ రాజేష్ చేంద్ర ఆధ్వర్యంలో కళాభారతి ఆడిటోరియం సోమవారం జరిగిన గణేష్ ఉత్సవ సన్నాక సమావేశంలో బిచ్కుంద మండలం నుంచి వెళ్లి రాబోయే వినాయక చవితి గణేష్ మండపాల సమస్యలను గణేష్ మండపాల దగ్గర ఎలక్ట్రికల్ సమస్యల గురించి శెట్పల్లి విష్ణు మాట్లాడటం జరిగింది. ఈ కార్యక్రమానికి బిచ్కుంద మండలం నుండి సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ (ఎఱ) రాజు సార్ గారి ఆదేశాల మేరకు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో బొమ్మల లక్ష్మణ్, గోపాల్ రెడ్డి, కొట్టం సుధాకర్, నాగంవార్ నగేష్, కొట్టం అఖిల్, హన్మాండ్లు, బుడల చరణ్ తదితరులు పాల్గొన్నారు.

## పేద ఇంటి ఆడపడుచుకు పుస్తె మట్టలు అందజేసిన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి

కామారెడ్డి, ఆగస్టు 31, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా మాచారెడ్డి మండలం మద్దికుంట గ్రామానికి చెందిన కట్ట సప్న వివాహ వేడుకకు సోమవారం టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్ రెడ్డి హాజరై పుస్తె మట్టెలు అందజేశారు మద్దికుంట శివాలయం ఆలయ ప్రాంగణంలో జరిగిన వివాహ కార్యక్రమంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా గడ్డం చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ పేదల పార్టీ అని, ఆడపడుచులకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. పేద కుటుంబాల ఆడపడుచుల వివాహాలకు తమ వంతు సహకారం అందిస్తూ, వారికి అండగా నిలవడం బాధ్యతగా భావిస్తున్నామని తెలిపారు. కట్ట సప్న వివాహానికి పుస్తె మట్టెలు అందజేసి నూతన వధూవరుల దాంపత్య జీవితం సుఖసంతోషాలతో సాగాలని ఆకాంక్షించారు. పేద కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో, రామారెడ్డి సర్పంచ్ బండి ప్రవీణ్, ఉప సర్పంచ్ నవీన్, డిసిసి జనరల్ సెక్రెటరీ, జూలూరి సుధాకర్, కామారెడ్డి జిల్లా సేవాదళ్ అధ్యక్షులు మున్సిపల్స్, కౌన్సిలర్, గడ్డ మీది మహేష్, మాజీ కౌన్సిలర్లు పంపరి శ్రీనివాస్, కోటి, పండు శ్రీకాంత్, శశి మున్ను,రాహుల్, ఆకాష్,ఉన్నారు.

## దోమకొండసింగిల్ విండో కార్యదర్శి పదవీ విరమణ

కామారెడ్డి, ఆగస్టు 31 ,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యదర్శి పన్యాల బాల్రెడ్డి సోమవారం పదవి విరమణ పొందారు. ఈ సందర్భంగా సింగల్ విండో కార్యాలయ ఆవరణలో సహకార సంఘం చైర్మన్ చంద్రయ్య గారి అనంతరెడ్డి, మాజీ జెడ్పిటిసి తీగల తిరుమల గౌడ్ లు బాల్రెడ్డిని శాలువాలతో ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా చైర్మన్ తిరుమల గౌడ్ మాట్లాడుతూ ఉద్యోగాలు చేయడం పదవీ విరమణ పొందడం ప్రతి ఒక్కరికి తప్పనిసరి అని పదవిలో ఉన్నంత కాలం పదవులకు న్యాయం చేసిన ప్రతి ఒక్కరి సేవలను అందరు గుర్తించుకుంటారని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు రైతులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.ద

## మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్కు 'ఎస్ఐఆర్' నోటీసు

కామారెడ్డి, ఆగస్టు 31 ,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



ఐదుసార్లు కామారెడ్డి అసెంబ్లీ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహించిన కామారెడ్డి మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్కు సోమవారం 'ఎస్ఐఆర్' నోటీసు అందజేశారు. ఆయన స్వగ్రామమైన కామారెడ్డి జిల్లా భిక్కనూరు మండలం బస్వాపూర్ గ్రామంలోని ఆయన నివాసానికి అధికారులు నోటీసు పంపించారు. 2002 సంవత్సరానికి ముందు నుంచి ఇటీవల వరకు ఓటర్ల జాబితాలో ఆయన తండ్రి పేరు 'వెంకయ్య'గా నమోదై ఉంది. అయితే ఆధార్ కార్డులో వెంకయ్య పేరుకు పక్కన వారి ఇంటి మారుపేరు 'గంప' అని ఉండటంతో బీఎల్ఓలు నోటీసు జారీ చేసినట్లు తెలుస్తోంది. దీంతో అధికారులు ఇచ్చిన నోటీసుపై స్థానికంగా ఆశ్చర్యం వ్యక్తమవుతోంది. తండ్రి పేరు పక్కన ఇంటి మారుపేరు ఉంటే నోటీసు ఇస్తారా, ఇదెక్కడి విచిత్రం అంటూ పలువురు చర్చించుకుంటున్నారు.